తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR ,SRIKAKULAM

23-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 323, పేజీలు : 10+4 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 'జై భారత్' పార్టీ 3లో

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు 6లో


# ఎన్నికల ఏర్పాట్లపై ఇసి బృందం చర్చలు

## అధికారుల బదలీలపై సూచనలు చేసిన బృందం

**విజయవాడ,డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:**సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఎన్నికల్ కమిషన్ బృందం రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నది.వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్ సహా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలకు భారత ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధిల్లో పాల్గొననున్న అధికారుల బదలీలపై కీలక సూచనలు చేసింది. సొంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులను ఇతర జిల్లాలకు బదలీ చేయాలని ఆదేశించింది. ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదలీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. పోలీసులు సహా ఎన్నిక విధుల్లో పాల్గొనే అధికారులు అందరికీ ఈ నియమాలు వర్తిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘంస్పష్టం చేసింది. కాగా 2024లో ఆంధ్రప్రదేశ్‌తోపాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగియనుందని ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తావించింది. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఈసీ బృందం డిల్లీ నుంచి విజయవాడకు చేరుకుంది. ఈ నెల 22, 23 తేదీల్లో ఓటర్ల జాబితాలు, ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా, సీఎస్, డీజీపీతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. ఈ బృందంలో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితేశ్ వ్యాస్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ హిర్దేశ్ కుమార్ ఉన్నారు. జిల్లాల వారీగా ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలపై కలెక్టర్లు నుంచి నివేదికలు తీసుకోనున్నారు. మరోవైపు ఎన్నికల విధుల్లో ఉండి నిబంధనలకు విరుద్ధంగా ≫2

# ముప్పులేదు..అజాగ్రత్తవద్దు



శుక్రవారం కొవిడ్ కొత్త వేరియంట్‌పై అధికారులతో సమీక్షిస్తున్న సీఎం జగన్

## కొవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన వద్దన్న సిఎం జగన్

## గ్రామ, వార్డు సచివాలయాల వద్ద అందుబాటులో ర్యాపిడ్ టెస్టింగ్ కిట్లు

## ఆస్పత్రుల్లో 56వేల ఆక్సిజన్ బెడ్లు సిద్ధం, అత్యవసర సమీక్ష జరిపిన సిఎం

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 విషయంలో ఆందోళన చెందనవసరంలేదని వైద్యులు చెబుతున్నా,సహాయక చర్యలు విషయంలో ఎంత మాత్రం వెనుకంజ వేయవద్దని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు ఆదుశించారు.క్షేత్ర స్థాయి నుంచి వ్యాధి నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలన్నారు.అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో కోవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మందులు,ఆక్సిజన్,ప్రత్యేక చికిత్స విభాగాలుండాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు ఇంటింటి ఫీవర్ సర్వేను ముమ్మరం చేయాలన్నారు.మాస్క్‌లు ధరించడం,శానిటైజేషన్ పద్ధతులను అనుసరించాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 ప్రమాదం కాకున్నా,వ్యాధి త్వరగా విస్తరించే లక్షణమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జెఎన్-1 వేగంగా విస్తరించే అవకాశాలున్నాయనే సమాచారంపై స్పందించిన సీఎం జగన్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమీక్షను ఉన్నత స్థాయి అధికార యంత్రాంగంతో నిర్వహించారు. కొత్త వేరియంట్‌కు సంబంధించి వైద్యాధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ పలు విషయాలు వివరిస్తూ నూతన వేరియంట్ గురించి పెద్దగా భయపడాల్సిన పని లేదన్నారు.ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారన్నారు.డెల్టా వెరియంట్ తరహా లక్షణాలుఈ వేరియంట్‌లో లేవని అధికారులు తెల్పిచెప్పారు. అయినప్పటి ఈ వేరియంట్ వేగంగా విస్తరించే లక్షణం కలిగి వుందన్నారు.ఈ లక్షణాలు ఉన్న వారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు.పాజిటివ్ వచ్చిన నమునాలను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నామన్నారు.కొత్త వేరియెంట్‌ను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నామని తెలిపారు.గ్రామ,వార్డు సచివాలయాల వద్దర్యాపిడ్‌టెస్టింగ్‌కిట్స్ అందుబాటులో ≫2

# లోకేష్ అరెస్టుకు అనుమతి కోరిన సిఐడి

**విజయవాడ, డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో ఏపీసిఐడీ మెమో దాఖలు చేసింది.ఆయన విజయనగరం జిల్లాలో జరిగిన బహిరంగ సభలో తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు,రెడ్‌బుక్‌లో నోట్ చేసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత వారిపై చర్యలు తీసుకుంటామని ఏపీ సీఐడీ కీలకంగా ఆరోపించింది. ఆయనను అరెస్ట్ చేసేందుకు అనుమతిని వ్వాలని కోర్టును అభ్యర్థించింది.యువగ ≫2

# తిరుమలలో భారీ 'వైకుంఠ' రద్దీ

## ఏర్పాట్లపై భక్తుల నిరసన.. ధర్నా

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీటవేస్తామని చిన్న పాటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని శుక్రవారం సాధారణ సర్వదర్శనంలో భక్తులకు దేవదేవుని దర్శనం కల్పిస్తామని చెప్పిన ప్రకటనలు నీరుగారిపోయాయి. తిరుమల తిరుపతిదేవస్థానం అధికారుల అవగాహన లోపం ఉన్న ఫళంగా గురువారం రాత్రి నుండి పెరిగిన సామాన్యభక్తుల తాకిడితో వైకుంఠం -2 క్యూ కాంప్లెక్స్‌లోనికి శుక్రవారం ఉదయం నుండి భక్తులను అనుమతించకపోవడంతో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఎంబిసి ప్రాం



తిరుమలకొండపై శుక్రవారం ఆందోళన చేస్తున్న భక్తులు

తాల్లో భక్తులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ప్రశాంతమైన వాతావరణంలో గోవింద నామస్మరణలతో మారుమోగాల్సిన తిరుమలకొండపై శుక్రవారం ఉదయం ≫2

# ఆటోను ఢీకొన్న కారు నలుగురు దుర్మరణం

## మరికొందరి పరిస్థితి విషమం, ప్రకాశం జిల్లాలో దుర్ఘటన

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** అతి వేగంగా వెళ్తున్న ఓ కారు ఆటోని ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై దేవరాజుగట్టు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం జిల్లాలోని కొమరోలులో ఓ గృహాప్రవేశ వేడుకల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. గుంటూరుకు చెందిన ఈ కారు తిరుగుప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న రాయ వెంకటేశ్వరరావు(52), రాయ నాగేశ్వరరావు(48)లు అక్కడికక్కడే మృతి చెందారు. రాయ నాగేశ్వరరావు కారును అతివేగంగా నడుపుతూ నిర్లక్ష్యంగావ్యవహరించడంతో ఈ ప్రమాదం ≫2







శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన సామాజికసాధికార బస్సుయాత్ర సభలో మంత్రి మేరుగ నాగార్జున, నేతలు



హాజరైన జనసందోహం

# దుష్టశక్తి చంద్రబాబు, పారిపోయే పవన్ ప్రజలకు అవసరమా..

## రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సు కోసం సిఎం ఉన్నారు: మంత్రి మేరుగ నాగార్జున

## సామాజిక న్యాయం జగన్ హాయాంలో జరిగింది: ఎంపి

**ఎమ్మిగనూరు, డిసెంబర్22 ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రజలకు వైసిపి ప్రభుత్వంలో అందరికి సమాన్వయంతో పథకాలతో వారి హృదయాలల్లో నిలిచిపోయిందని దుష్ట శక్తి చంద్రబాబు, పారి పోయే పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రనికి అవసరమా అని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మీరుగు నాగార్జున అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ రోడ్డులో నిర్వహించిన యాత్రను స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు బీవై రామయ్య,ఎంపిలు గురుమూర్తి, సంజీవ్‌కూమార్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత 20 రోజుల నుండి రాష్ట్రంలో జరుగుతున్న బస్సు యాత్రకు ప్రజలు భారిగా పాల్గోంటున్నారని సిఎం నేతృత్వంతో సామాజిక విప్లవం కదలిదని పేదవారి స్థితిగతులు పెరగడానికి విద్య వైద్యం కోసం కోట్ల రూపాయులు ఖర్చుపెట్టిన వ్యక్తి ఎవరు అంటే ఒక్క సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరు చోప్పుకోవాలన్నారు. విద్య,వైద్యం ద్వారా వేల కోట్లు అవినితికి పాల్పడిన ప్రభుత్వం ఎవరు అంటే టిడిపి అని చెప్పుకోవాలని ఒకప్పుడు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోనేవారు ఇప్పుడు ఆరోగ్యశ్రీ నుండి ఎంతో మందికి వారి ఇంటి వద్దకు వైద్యంను అందించిన ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ఉండాలిని వారికి రుణాలు అందించారని ఎస్సి,ఎస్టీ బిసిలు బాబు హాయంలో దళితుల మీద దాడులు బిసిలంటే బ్యాక్ క్యాస్ట్‌గా చూసేవారన్నారు. బ్యాక్‌బోన్ చంద్రబాబు వల్ల మెమంతా వెనకబడి ఉన్నామని జగన్ హాయంలో మెమంతా ఎంతో ఎదుగుతున్నామని అన్నారు. అంబెడ్కర్ అశించిన సామాజిక న్యాయం జగన్ హాయంలో జరుగు తుందని కావునా రాష్ట్రంలో బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల ప్రజలు వైసీపి పార్టీకి అండగా నిలవాలని రాబోయే సమరంలో అఖండా మెజార్టీతో వైసీపి జెండా ఎగరాలని తెలిపారు. అదేవిధంగా అంగ న్వాడి సమస్యలపట్ల సిఎం సానుకూలంగా స్పం దిస్తారని తెలిపారు. సామాజిక యాత్ర విజయ వంతానికి సహాకరించిన ప్రజలకు సినియర్ నాయ కులు ఎర్రకోట జగన్‌మెహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాదవ్, గ్రంధాలయ చైర్మన్ సూబాష్‌చంద్రబోస్, లింగాయూత్ కార్పోరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్, మునిసిపల్ చెర్మన్ రఘు, వైస్‌చైర్మన్ డి నజీర్ అహ్మద్ తదితర వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలుగురు దుర్మరణం

జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. దేవరాజగట్టు సమీపంలోని జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి అదే సమయంలో త్రిపు రాంతకం వైపు నుండి మార్కాపురం వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో వంద మీటర్ల వరకు నెట్టుకుంటూ వెళ్లింది. సమీపంలోని ఇనుపహోర్డింగ్ పోల్‌ను తట్టుకుని ఆటో ఆగిపోయింది. అప్పటికే ఆటోలో డ్రైవర్‌తో పాటు మరో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో మార్కాపురం పట్టణంలోని పూల ఘటన ప్రాంతం రక్తసిక్తంగా మారింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న స్థాని కులు 108కి సమాచారం అందించారు. పెద్దా రవీడు ఎస్సై రాజ్‌కుమార్ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మార్కాపురం డీఎస్పీ డి.వీరరా ఘవరెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి దారి తీసిన పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామానికి చెందిన ఎనిగల చిన్న గురవయ్య,



శుక్రవారం ఆటోను ఢీకొన్న కారు ఇదే

సుబ్బయ్య కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ షేక్ బాబు(46), ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురాం తకం మండలంలోని జూపాడు గ్రామానికి చెందిన ఎనిదర అభినయ్(12) మృతి చెందారు. వీరితో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె గ్రామానికి చెందిన ఉప్పలపాటి దానియేలు, దూపాడుకు చెందిన ఎనిబెర రత్నతేజ, కర్నూలు జిల్లా బి.తాండ్రపాడు మండలంకు చెందిన మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కదిరి కాలనీకి చెందిన ఎండ్లూరు మైదిలి, అదే జిల్లాలోని బేతంచర్లకు చెందిన షేక్ ముసీద తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రులందరికి కాళ్ళు, చేతులు విరిగిపోయాయి. శరీర భాగాలన్ని దెబ్బతినడంతో ఉమా దంపతలకు అభినయ్, రత్నతేజలు ఇద్దరు కుమారులు ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగను పురష్కరించుకుని బిడ్డలకు కొత్త దుస్తులు కొనుగోలు చేసి ఇవ్వడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా మరో రెండు రోజుల్లో క్రిస్మస్ వేడుకలు ఉన్నందున వాటి కోసం ఆటోలో మార్కాపురం బయలుదేరారు. ఈ ప్రమాదంలో పెద్దకుమా రుడు అభినయ్ చనిపోగా రత్నతేజ్‌కు రెండు కాళ్ళు విరిగిపోయి తీవ్రంగా గాయపడ్డారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం రత్నతేజ్‌ను ఒంగోలు కు తరలించారు. ఇద్దరు కుమారుల్లో ఒకరు చనిపోయి, మరొకరు తీవ్రం గా గాయపడటంతో తల్లిదండ్రులు గురవయ్య, ఉమాలు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాద స్థలంలో వారి రోధనలు చూపరులను సైతం కలిచివేశాయి. సంతోషాన్ని నింపుతుం దన్న ప్రయాణం విషాధాన్ని నింపుతుందని ఊహించలేకపోయామంటూ రోధించారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో భారీ 'వైకుంఠ' రద్దీ

పెద్దసంఖ్యలో భక్తుల నిరసన నినాదాలతో హోరెత్తింది. ఉదయం కొండపైకి చేరుకున్న గోవిందమాల భక్తులు, కాలినడక భక్తులు, సామాన్యభక్తులను దర్శనానికి అనుమతిం చక పోవడంతో తమకు దర్శనం కల్పించాలని టిటిడికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. వైకుంఠ ఏకాదశి ఘడియలకు కొన్నిగంటల ముందు కొండపై భక్తులు ఆందోళనకు దిగడంతో అటు పోలీసులు ఇటు టిటిడి విజిలెన్స్‌సిబ్బంది తల లుపట్టుకోవాల్సి వచ్చింది. శనివారం నుండి వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తామని, శుక్రవారం టోకెన్లు ఇవ్వబోమని టిటిడి అధికారులు అత్యుత్సాహంతో లక్షలాదిరూపాయలు వెచ్చించి ప్రకటనలు గుప్పించారు. అయితే ఈ ప్రకటనలు భక్తులు ఎవరూ గమనించేపరిస్థితి లేదనేది శుక్ర వారం ఉదయం సంఘటనతో తేటతెల్ల మైంది. వైకుంఠం -2 క్యాకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఉన్న సామాన్యభక్తులకు దర్శనం కల్పించి ,మధ్యాహ్నం తరువాత సాధారణ సర్వదర్శనం భక్తులను అనుమతించబోమని టిటిడి అధి కారులు ముందే చెప్పినా అవి భక్తులకు చేరలేదు. కొండకు చేరుకున్న వేలాదిమంది భక్తులు దర్శనం లేకపోవడంతో ఆగ్రహం వెలిబుచ్చారు. ఓ దశలో ఏటిసి క్యూలైన్, ఎంబిసి ప్రాంతాల్లో రోడ్డుపైనే తమిళనాడు, కర్ణాటక, తెలుగు రాష్ట్రా లకు చెందిన భక్తులు బైఠాయించి నిరసన చేప ట్టడంతో టిటిడి యంత్రాంగం ఉరుకులు పరుగు లు తీయాల్సి వచ్చింది.చివరకు టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించేది లేదని నచ్చచెప్పారు.

**భారీగా చేరుకున్న భక్తులతో కొండపై తంటాలు:** వైకుంఠద్వార దర్శనంలో భాగంగా శనివారం వైకుంఠ ఏకాదశి, ఆదివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాలు కావడంతో శనివారం వేకువజామున 1.35గంటలకు ఆలయంలోని వైకుంఠ ద్వారా లను తెరుస్తారు. ఇందుకు సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసిన 45వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు భక్తులు 20వేలమందితో బాటు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు భక్తులు శుక్రవారం సాయంత్రానికి తిరుమలకు చేరుకోవడంతో విపరీతంగా రద్దీ కనిపించింది. టోకెన్‌లు కలిగిన భక్తులను వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్ లోనికి అనుమతించడంతో కంపార్టుమెంట్లు అన్నీ నిండి పోయాయి.నారాయణగిరి షెడ్లు నిండిపోయి అతిధి గృహాల వరకు వెలుపల క్యూలైన్లలో భక్తులు బారులుతీరారు. సుమారు 60వేలమంది వరకుభక్తులు తిరుమలలో ఉన్నారు.

**కొండపై విఐపిలు తాకిడి:** శనివారం వేకువ జామున వైకుంఠద్వార దర్శనం కోసం రాజ్యాం గపరిధిలోని విఐపిలు కూడా పెద్దసంఖ్యలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు క్యూకట్టారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు,తెలుగురాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తులతో బాటు తమిళనాడు,కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు హైకోర్టు న్యా యమూర్తులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రు లు, డిప్యూటీ స్పీకర్లు, ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సిలు భారీసం ఖ్యలో తిరుమలకు రావడంతోటిటిడి వసతికల్పన విభాగం అధికారులు తలలుపట్టుకొంటున్నారు. విఐపిలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడం, సామాన్యభక్తులు కొండకు రావడంతో గదులు కేటాయించలేక ,ప్రముఖుల నుండి చీవాట్లు తినే పరిస్థితులు ఎదురయ్యాయి. ఓ దశలో కొందరు ప్రజాప్రతినిధులు తమకు నచ్చిన అతిధిగృహాల గదులు కేటాయించాలని పట్టుబట్టడం కొంత ఇబ్బందికలిగించింది.2024 ఆంగ్ల నూతన సం వత్సరానికి ముందు ఈఏడాది వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియలు రావడంతో విఐపిలు కూడా పోటెత్తారు. విఐపిలకు వైకుంఠద్వార దర్శనం చేయిం చడానికి సుమారు ఉదయం 6గంటల వరకు క్యూలైన్లుసాగే పరిస్థితి ఉందనేది తెలు స్తోంది. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు విఐపిలను సంతృప్తిపరిచేలా కార్యాచరణ ఎలా అమలుచేస్తారనేది వేచి చూడాల్సిందే.

# ఎన్నికల ఏర్పాట్లపై ఇసి బృందం చర్చలు

వ్యవహరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశంపైనా చర్చ జరుగుతోంది. ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై ఈ సీ మార్గదర్శకాలు విడుదల చేసింది వాటిని ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులు, సీఎస్‌లకు పంపింది . బదిలీలు, పోస్టింగులకు సంబంధించిన నివేదికను జనవరి 31లోగా తమకు సమర్పించాలని ఈసీ ఆదేశించింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:22/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 439709
2nd Prize Rs.7000/- 64516
3rd Prize Rs.3500/-
07555 12386 20598 22264 42065
47590 54447 62880 81771 84123
4th Prize Rs.200/-
1161 2567 2849 3230 3706 6237 8096
8116 9265 9653
5th Prize Rs.100/-
1717 2527 3392 3425 5776 5910 7311
7638 8317 9313
6th Prize Rs.50/-
0102 1335 2367 3500 5531 7799 9094
0377 1404 2422 3705 5763 7840 9148
0382 1409 2534 3785 5863 7859 9248
0407 1576 2569 3795 5955 7868 9303
0432 1647 2625 3885 6239 8066 9451
0529 1648 2890 3916 6287 8255 9513
0555 1649 2912 4026 6572 8307 9626
0755 1782 2989 4412 6718 8318 9634
0766 1829 3095 4496 7005 8484 9744
0795 1834 3123 4531 7182 8568 9942
0916 1892 3150 4608 7234 8694
0960 1894 3258 4840 7327 8857
0978 2008 3346 4953 7402 8924
1090 2182 3468 4967 7440 8965
1242 2231 3494 5372 7755 8999

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 652345
2nd Prize Rs.7000/- 32533
3rd Prize Rs.3500/-
12439 21432 24366 38276 53849
71017 71844 72509 73792 94712
4th Prize Rs.200/-
0229 0642 0706 3446 4255 4880 5153
5651 7714 7801
5th Prize Rs.100/-
0024 2719 2749 3547 4543 4749 6298
6775 7912 9985
6th Prize Rs.50/-
0023 1998 3478 5178 6635 7773 9056
0214 2118 3541 5543 6704 7780 9133
0410 2184 3549 5551 6707 7792 9226
0432 2190 3670 5570 6720 7859 9373
0445 2274 3810 5847 6866 7925 9424
0519 2622 4052 5981 6906 7985 9500
0598 2768 4156 6018 7084 8001 9739
0630 2933 4159 6040 7185 8098 9787
0919 3004 4262 6041 7208 8152 9883
1086 3074 4359 6167 7312 8277 9948
1108 3204 4381 6202 7314 8344
1420 3247 4661 6208 7413 8455
1698 3292 4679 6395 7428 8629
1708 3371 5028 6436 7680 8799
1898 3410 5053 6445 7700 8996

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:22/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 956130
2nd Prize Rs.7000/- 46172
3rd Prize Rs.3500/-
01022 06909 28085 41008 42175
62642 68022 80458 85385 86816
4th Prize Rs.200/-
2236 4606 4837 4868 5120 7672 8185
9230 9328 9553
5th Prize Rs.100/-
0616 1378 2009 2336 3304 4473 4949
7370 8350 9275
6th Prize Rs.50/-
0057 1685 3121 4659 5892 6992 8487
0197 1846 3299 4671 5893 6998 8696
0425 1955 3303 4716 5937 7325 9096
0453 2107 3399 4796 5969 7348 9099
0454 2156 3665 4812 6194 7439 9303
0597 2180 3727 5101 6266 7450 9308
0630 2324 3762 5316 6277 7457 9785
0747 2340 3781 5341 6317 7479 9851
1098 2387 3826 5355 6371 7536 9913
1100 2557 4002 5546 6407 7624 9986
1133 2565 4402 5592 6527 7761
1277 2596 4443 5596 6572 8058
1417 2598 4524 5649 6672 8105
1515 2676 4580 5682 6857 8325
1678 2824 4628 5781 6864 8460

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257399
2nd Prize Rs.7000/- 60891
3rd Prize Rs.3500/-
09970 26176 40545 57152 57788
63976 77065 83576 87795 96333
4th Prize Rs.200/-
0653 0824 3746 5268 5347 6609 6727
7579 8390 9923
5th Prize Rs.100/-
2868 3700 5003 5711 5875 6903 7041
8004 8338 8908
6th Prize Rs.50/-
0015 1199 3189 4602 6151 7308 8837
0016 1217 3208 4750 6301 7404 8936
0103 1488 3212 4873 6393 7434 9025
0185 1573 3223 4883 6463 7519 9098
0206 1636 3333 5236 6540 7532 9198
0273 1685 3406 5287 6568 7540 9231
0329 1709 3778 5305 6676 7819 9528
0445 1932 3889 5389 6776 8079 9653
0476 1939 3969 5656 6924 8241 9788
0628 1999 4176 5681 6934 8398 9893
0633 2217 4249 5695 6957 8547
0639 2535 4371 5713 6959 8573
0924 2809 4399 5742 7215 8581
0943 3005 4412 5893 7241 8606
1041 3175 4579 5927 7275 8607

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:22/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 144211
2nd Prize Rs.7000/- 10634
3rd Prize Rs.3500/-
23969 26174 47624 52466 56399
59951 64775 70692 75316 76815
4th Prize Rs.200/-
0237 1519 2395 4315 4731 4814 5282
6991 8018 9895
5th Prize Rs.100/-
0382 1398 1628 2261 4912 4977 5087
5591 6821 7526
6th Prize Rs.50/-
0032 1629 3772 5281 6893 8238 9151
0099 2009 3800 5417 7005 8472 9173
0306 2258 3924 5502 7129 8497 9184
0329 2512 4038 5523 7220 8532 9235
0519 2574 4328 5525 7226 8646 9517
0660 2621 4383 5789 7265 8677 9599
0752 2937 4426 5810 7548 8711 9620
0785 2992 4458 5851 7586 8776 9692
0792 3059 4633 5915 7615 8782 9819
0957 3237 4647 5946 7699 8791 9903
1263 3296 4724 6020 7734 8813
1329 3460 4727 6070 7816 8827
1402 3578 4878 6303 7867 8888
1523 3605 4943 6743 7946 9004
1534 3630 4945 6747 8190 9135

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 214402
2nd Prize Rs.7000/- 08977
3rd Prize Rs.3500/-
12144 15668 20916 32688 44727
51475 53595 57573 80250 85838
4th Prize Rs.200/-
0269 0370 0733 3847 4098 5138 7116
7684 8886 9285
5th Prize Rs.100/-
0494 3118 3793 3852 4864 6112 6144
6656 9007 9446
6th Prize Rs.50/-
0006 1099 3057 4706 6073 7233 9071
0007 1173 3284 4707 6148 7374 9090
0008 1317 3317 4747 6290 7710 9211
0307 1372 3433 4834 6316 7736 9270
0378 1702 3443 4974 6348 7791 9381
0665 1721 3571 4989 6407 7837 9421
0678 1875 3737 5089 6503 8108 9444
0715 1928 3740 5112 6546 8110 9526
0746 2064 3962 5208 6703 8379 9739
0765 2412 4024 5280 6924 8523 9874
0816 2419 4366 5523 6934 8762
0907 2443 4374 5548 6953 8892
0940 2482 4425 5564 6970 8904
1023 2695 4530 5573 7058 8914
1076 3018 4621 5643 7076 8925

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:22/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 777122
2nd Prize Rs.7000/- 72273
3rd Prize Rs.3500/-
04427 16828 18308 36955 38966
42511 70733 80346 93033 97117
4th Prize Rs.200/-
0632 1914 2764 2884 3321 4728 7959
8023 9277 9311
5th Prize Rs.100/-
1533 1597 4701 5338 6431 7038 7913
9201 9365 9807
6th Prize Rs.50/-
0038 1451 2573 4463 5843 8062 9590
0040 1494 2955 4773 5967 8155 9644
0092 1590 3056 4951 6057 8537 9659
0115 1756 3346 4960 6100 8725 9682
0131 1758 3421 5028 6416 8782 9699
0234 1804 3568 5043 6492 8850 9711
0241 1962 3582 5059 6984 8945 9772
0243 2050 3757 5139 7059 8989 9788
0270 2121 3770 5297 7082 9007 9825
0700 2135 3796 5442 7139 9139 9913
0916 2150 3844 5525 7304 9271
0966 2165 3895 5533 7376 9344
1018 2364 4130 5604 7617 9385
1034 2457 4227 5664 7967 9390
1176 2571 4278 5768 8018 9400

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 347673
2nd Prize Rs.7000/- 11216
3rd Prize Rs.3500/-
02331 08645 19043 20061 22614
24838 26282 48007 78996 90097
4th Prize Rs.200/-
0015 0326 0689 2462 3289 3532 3564
4521 6983 8171
5th Prize Rs.100/-
0030 1783 2422 2667 3272 3710 7536
7893 8013 8904
6th Prize Rs.50/-
0084 2195 3799 5223 6943 7721 9146
0143 2362 3812 5292 6955 7832 9181
0214 2580 3966 5350 6970 7837 9194
0268 2704 4052 5453 7126 7909 9353
0401 2741 4148 5513 7128 8026 9401
0604 2770 4229 5687 7131 8390 9559
0696 2832 4239 5936 7252 8403 9580
0858 2984 4240 6020 7262 8418 9675
0950 3107 4390 6028 7310 8527 9702
1061 3144 4499 6080 7431 8545 9832
1729 3249 4563 6212 7467 8661
1751 3383 4599 6294 7471 8794
1860 3406 4667 6313 7505 9046
1884 3486 4870 6476 7534 9085
1983 3651 5076 6712 7619 9129

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:22/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 523917
2nd Prize Rs.7000/- 65444
3rd Prize Rs.3500/-
07376 07414 08378 21889 29851
32014 34944 47934 72309 99007
4th Prize Rs.200/-
0724 1207 2822 3205 3921 4662 4812
5274 7049 9378
5th Prize Rs.100/-
0422 3898 4095 4574 6584 6800 8265
8997 9085 9197
6th Prize Rs.50/-
0089 1131 2632 3776 5523 6966 8608
0212 1165 2713 3786 5572 7006 8688
0225 1283 2740 3983 5584 7070 9063
0249 1427 2776 4175 5788 7177 9442
0321 1434 2866 4242 6127 7319 9447
0645 1454 2911 4260 6159 7334 9453
0732 1695 2967 4450 6165 7473 9589
0745 1919 3092 4636 6189 7742 9630
0809 2076 3133 4687 6379 8114 9655
0867 2234 3439 4714 6397 8172 9991
0903 2236 3602 4786 6451 8213
0923 2443 3634 4873 6456 8321
1008 2464 3690 4894 6660 8418
1011 2549 3710 5191 6672 8466
1077 2575 3720 5374 6865 8577

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 846478
2nd Prize Rs.7000/- 62591
3rd Prize Rs.3500/-
07634 17980 26408 37152 39065
41475 79345 80615 95275 97688
4th Prize Rs.200/-
0265 0553 1164 2830 3703 4654 5348
5926 7126 7851
5th Prize Rs.100/-
1577 3007 3408 4203 4468 4811 5870
6366 6722 9513
6th Prize Rs.50/-
0051 2077 3918 5156 6841 8264 9512
0062 2196 3992 5229 6885 8295 9589
0117 2202 3993 5859 7004 8363 9670
0335 2234 4120 5876 7015 8386 9722
0448 2403 4182 5910 7064 8435 9774
0676 2542 4237 6045 7142 8525 9797
1161 2700 4247 6173 7218 8535 9840
1165 3005 4307 6256 7572 9018 9950
1193 3221 4456 6285 7586 9033 9978
1387 3353 4506 6356 7598 9088 9985
1672 3479 4722 6392 7680 9100
1699 3590 4911 6402 7955 9153
1842 3769 4920 6429 8004 9166
1962 3784 4968 6667 8228 9218
2052 3852 5146 6790 8229 9262

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:22/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 315834
2nd Prize Rs.7000/- 37509
3rd Prize Rs.3500/-
15387 26375 48370 59188 61128
61922 72675 83415 94209 94685
4th Prize Rs.200/-
2073 2289 2537 4327 4364 5610 8104
8478 9374 9875
5th Prize Rs.100/-
0081 0573 0972 1045 1183 2024 6565
7039 8915 9435
6th Prize Rs.50/-
0220 1275 2566 4169 6345 8134 9500
0245 1389 2734 4609 6624 8139 9551
0251 1446 2768 4710 6897 8326 9609
0365 1534 3009 4799 7134 8450 9653
0614 1580 3153 5183 7231 8621 9721
0628 1612 3209 5251 7256 8659 9764
0638 1739 3279 5304 7473 8736 9778
0738 1745 3603 5617 7574 8745 9874
0804 1924 3647 5938 7678 8835 9900
0833 2016 3654 6008 7751 8838 9945
0944 2274 3713 6113 7822 8856
1048 2297 3798 6131 7865 9212
1065 2478 4031 6211 8010 9349
1129 2509 4088 6227 8045 9412
1143 2533 4163 6315 8089 9476

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 836992
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14498 14815 25694 36649 47601
58774 69953 71898 82483 93469
4th Prize Rs.200/-
0267 2272 2415 2527 2634 2911 5433
7192 8459 8721
5th Prize Rs.100/-
1291 1364 2048 5678 5755 6800 7907
8451 8646 8827
6th Prize Rs.50/-
0048 1563 3132 4598 5567 7608 9148
0061 1576 3159 4681 5617 7728 9183
0149 1630 3185 4706 5664 7878 9209
0361 1658 3210 4721 5833 7925 9336
0577 2154 3479 4754 5921 7972 9509
0608 2172 3489 4905 6072 8590 9526
0768 2206 3601 4907 6230 8598 9568
0863 2374 3607 4987 6392 8604 9597
0910 2507 3689 5070 6758 8679 9857
1104 2662 3840 5084 6760 8810 9986
1122 2681 3973 5117 6828 8881
1140 2695 4106 5268 6953 8899
1220 2744 4297 5371 7396 8921
1306 2842 4462 5524 7407 9071
1441 2917 4517 5566 7450 9137

# యువగళం పాదయాత్ర ఓ అట్టర్‌ప్లాప్ షో: పేర్ని నాని

**విజయవాడ,డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిలోకేష్ యువగళం పాద యాత్ర ఓ అట్టర్‌ప్లాప్ షో అని రాష్ట్ర మాజీ మంత్రి పేర్నినాని ఏద్దేవా చేసారు. చంద్రబాబు సంపాదించిన పాపపు సొమ్ముతో ఈ యాత్ర చేసారన్నారు.శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ స్వయనా మేనమామ కొడుకు తారకరత్న చనిపోతే, పాదయాత్ర ఆపలేదన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్తే మాత్రం యాత్రను ఆపేసారన్నారు.ప్రజల కోసం పనిచేసే నాయకుడు సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆలోచిస్తాడన్నాడు,యువగళం పాదయాత్ర పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని బూతులు తిట్టారు. రాజకీయ లబ్ది కోసమే మొక్కుబడి యాత్ర చేసారు.సాయంత్రం సూర్యుడు దిగిపోయాక లోకేష్ బయటకు వస్తారు.తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలన్నదే చంద్రబాబు ఆలోచనన్నారు. పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు బేరాలు చేసుకున్నారన్నారు.చం ద్రబాబు అధికారంలో ఉండాలన్నదే పవన్ ఆరాటం,ఒకప్పుడు లోకేష్‌ను దొంగ అన్న పవన్ ఇప్పుడు ఎందుకు ఓటేయమని చెబుతున్నారన్నారు,పవన్ స్టార్ క్యాంపియన్‌గా ఉపయోగించుకోవాలను కుంటున్నారన్నారు.

# లోకేష్ అరెస్టుకు అనుమతి కోరిన సిఐడి

శం ముగింపు సందర్భంగా పలు మీడియా ఛానెళ్ళకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో లోకేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి,తాము అధికారంలోకి వస్తే చంద్రబాబుపై తప్పుడు కేసుల బనాయించడంతో పాటు రిమాండ్ విధించడం తప్పని ఆయన వ్యాఖ్యానించారు. ఏసీబీ న్యాయమూర్తికి దురుద్దేశాలను ఆపాదించే విధంగా లోకేష్ వ్యాఖ్యాలున్నాయంటూ సీఐడీ తన మెమోలో పేర్కొంది. స్కిల్ స్కామ్, ఐఆర్‌ఆర్, ఫైబర్‌నెట్ స్కామ్ తదితర కేసుల్లో అప్పటి సీఎం చంద్రబాబు ఆ హోదాలో నిబంధనలను ఉల్లంఘించి అవినీతికి పాల్పడ్డారని, తమ అభ్యంతరాలు పట్టించుకోలేదని టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారులు న్యాయమూర్తి ఎదుట 164 సీఆర్పీసీ కింద వాంగ్మూలం ఇచ్చారు.ఇలా వాంగ్మూలం ఇవ్వడాన్ని నారాలోకేష్ తప్పుపడుతూ వ్యాఖ్యలు చేసారు.కొందరు సీఐడీ అధికారులు వారిని బెదిరించి వాంగ్మూలం ఇప్పించినట్లు ఆరోపించారు.తాము అధికారంలోకి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లోకేష్ పరిస్థితిని గమనిస్తే అధికారులను బెదిరించి కేసు దర్యాప్తుని పక్కదరి పట్టించాలని లోకేష్ ఉద్దేశంగా సీఐడీ మెమోలో పేర్కొంది.గతంలో లోకేష్ జారీ చేసిన 41ఏ నోటీసుల్లో పేర్కొన్న షరతులకు క్రైం ఇన్ విరుద్ధమని సీఐడీ తన మెమోలో పేర్కోంది.రెడ్‌బుక్ పేరుతో చేస్తున్న ప్రకటనలు సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరింది,ఐఆర్‌ఆర్ కేసులో గతంలోనే సీఐడీ లోకేష్‌కు 41ఏ కింద నోటీసులు ఇచ్చింది.ఇప్పటికే 2 సార్లు లోకేష్ విచారణకు హాజరయ్యారు.ఐఆర్‌ఆర్ కేసులో ఏ14గా లోకేష్ ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై సీఐడీ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.

# ముప్పులేదు..అజాగ్రత్తవద్దు

ఉంచుతున్నామన్నారు.ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కుడా అందుబాటులో ఉన్నా యన్నారు.అవసరమైన మందులు కుడాఆ అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వపరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నామన్నారు.పీఎస్ఏ ప్లాంట్లు నడిపి సత్వర వినియోగాని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,56,741 ఆక్సిజన్ బెడ్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు ఉన్న వ్యక్తులకు,టీకాలు వేసిన వ్యక్తులకు కూడా వ్యాధి సోకే అవకాశం ఉన్నందున గతంలో కోవిడ్ బారిన పడినవారిపై దృష్టి పెట్టామన్నారు..ఇది ఇంతకు ముందు కరోనా మాదిరి ప్రభావం చూపిస్తుందని కానీ. ఎక్కువ మందికి వస్తుందని కాని ఇప్పటి వరకు వైద్యశాస్త్ర పరంగా ఎటువంటి ఆధారాలు లేవు. జ్వరం లేదా చలి దగ్గు, తలనొప్పులు, శ్వాస ఆడకపోవుట, సర్ది లేదా ముక్కు కారటం, గొంతు మంట, అలసట మరియు రుచి లేదా వాసన కోల్పోవడం తిమ్మిరి మరియు అతిసారం లక్షణాలు రావచ్చు. కోవిడ్-19 ఉనికిలో ఉన్నంత కాలం, కొత్త వైవిధ్యాలు ఉద్భవించవచ్చని సిడిసి నొక్కి చెప్పింది. అయితే, ఈ వేరియంట్‌లలో ఎక్కువ భాగం మును పటి వాటితో పోలిస్తే చాలా చిన్న మార్పులను కలిగి వుంటాయి. చాలా వరకు, ఈ కొత్త వేరియంట్‌లు పెద్దగా మన ఆరోగ్యంపైన ప్రభావం చూపవు. మాస్క్‌లు, శానిటైజర్‌లు, కోవిడ్ డ్రగ్‌లు, కోవిడ్‌కు ఉపయోగించిన డయాగ్నొస్టిక్ టెస్టులు ఆర్‌టిపిసిఆర్, రాపిడ్ టెస్టులు దీనికి కూడా పనిచేస్తాయి. మీరు టీకాలు వేసుకున్నట్లయితే లేదా కోవిడ్ 19 ఇన్‌ఫెక్షన్ ముందు మీకు వచ్చి ఉంటే మీకు ఇమ్యూనిటీ ఉంటుంది. కావున మీరిద్దరూ సురక్షితంగా ఉన్నారు. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వైరస్ మీ వరకు వచ్చిన చిన్న సింప్టమ్స్ జలుబు మాదిరిగా వచ్చి పోతుంది. మరో మహమ్మారి వచ్చే అవకాశం లేదు. అధికారులు తెలిపిన సమాచారంతో సీఎం జగన్‌కు తెలిపారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎస్-1 ప్రమాదం లేనిదని ఎక్కడ అలసత్వం లేకుండా శోకితులను ఆదుకోవాలన్నారు.వారి కోవిడ్ కొత్త వేరి యంట్ జేఎస్-1 ప్రమాదం లేదనే కౌన్సిలింగ్ చాలా అవసరమన్నారు.ఈ వేరియంట్ వలన భయ పడాల్సిన పనిలేదని వారికి కచ్చితంగా వివరించాలన్నారు.ఇక వేరియంట్ విస్తరించకుండా ముందస్తు చర్యలపై దృష్టి పెట్టాలన్నారు.అత్యంత బలీయంగా ఉన్న గ్రామ,వార్డు సచివాలయాల వ్యవస్థను,విలేజీ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యల కోసం అప్రమత్తం చేయాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎస్-1 లక్షణాలు,వాటిని నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వైఎస్సార్ విలేజీ క్లినిక్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఆస్పత్రులతో సహా ప్రతి ఆస్పత్రి కోవిడ్ చికిత్స కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వా తిరుమల కృష్ణబాబు,సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్వీఎల్ నరసింహం ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 23-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.7.12, భరణి రా.9.18,
వ.ఉ.7.05-8.39,
దు.ఉ.6.32-7.17
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మొండి బకాయిలకు గాను గట్టి హామీ లభిస్తుంది.

**వృషభం :** ఉన్నతాధి కారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వాహన యోగ సూచన

**మిథునం :** కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిణమిస్తాయి. కొత్త పెట్టుబడులను పెడతారు.

**కర్కాటకం :** పురాతన పుస్తక సేకరణ చేయడంలో అత్యంత మక్కువను కనబరుస్తారు.

**సింహం :** సంతాన విద్యా విషయాల గురించి వారి యొక్క ఉన్నతిని గురించి దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య :** ఆర్థిక విషయ వ్యవహారాల పట్ల మెలకువతో వ్యవహరిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** రాజకీయ నాయకుల తోటి సఖ్యతను పెంచుకునే ప్రయత్నాలను చేస్తారు. నూతన వస్తు కొనుగోలు.

**వృశ్చికం :** వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొనే అవకాశం ఉంది

**ధనుస్సు :** అధిక ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తున్నప్పటికీ చెప్పుకోదగిన ఇబ్బందులు ఏర్పడవు

**మకరం :** గృహంలో వాస్తుపరమైన మార్పులను చేయాలని యోచిస్తారు. నూతన వస్తువుల కొనుగోలు.

**కుంభం :** మీ అంచనాల మేరకు మీరు తీసుకునే నిర్ణయాలు అమలు అవుతున్నట్లుగా భావిస్తారు.

**మీనం :** స్థిరత్వం దిశగా అడుగులను ముందుకు వేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భక్తులకు పరమపవిత్రం 'వైకుంఠ ఏకాదశి'



**తొట్లంబేడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి అనే పేరులోనే వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలు ఉన్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువును, విష్ణువు ఉండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుసమన్వంతరంలో వికుంఠ అనే ఆమె సంతానంగా అవతరించినందున విష్ణువు వైకుంఠుడు అయ్యాడు. అదే కాక జీవులకు నియంత, జీవులకు సాక్షి, భూతముల స్వేచ్ఛావిహారాన్ని అణిచేవాడు. అని అర్థాలున్నాయి. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారు. సూర్యుడు ధనస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్యం ఇది వస్తుంది. ఈరోజున వైకుంఠం వాకిళ్లు తెరచుకుని ఉంటాయని వైష్ణవాలయాల్లో గల ఉత్త ద్వారం వద్ద భక్తులు తెల్లవారు జామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈరోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శన మిస్తాడు. ఈరోజే హాల హాలం, అమృ తం రెండు ఉద్భవించాయి. ఈరోజునే శివుడు హాలాహలం మింగాడు. మహా భారత యుద్ధంలో భగ వద్గీతను కృష్ణుడు అర్జును నికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈరోజున వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు ,ప్రసంగాలు ఉంటాయి. భక్తులు ఉపవాసం, జాగరణ, అటు తర్వాత జపం, ధ్యానం తదితరవాటిని ఉంటాయి. **పండుగ ఆచరించువిధానం:**-ఈరోజు పూర్తిగా ఉపవాసం ఉండాలి. తులసి తీర్థం తప్ప ఏదీ తీసుకోకూడదు. ద్వాదశినాడు అతిథి లేకుండా భుజించకూడదు. ఈనాడు ఉపవసించినవారు పాప విముక్తులవుతారంటారు. ఉపవాసం వల్ల జీర్ణాశయానికి విశ్రాంతి లభించడం ఆరోగ్యప్రదం. ఆధ్యాత్మిక సాధకుల ఆరోగ్య సుస్థిరతకు ఉపవాసమొక దివ్యాస్త్రం. ఔషధం సేవించేటపుడు అనుపానంగా చేయవలసిన పథ్యమే ఉపవాసం. ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండడం అని అర్థం. దైవానికి దగ్గరవ్వాలనేదే ఉపవాసంలోని ఆశయం. పూజ, జపం, ధ్యానం, లేదా ఉపాసన మొదలైన సాధనల ద్వారా మనసును మాధవుడిపై లగ్నం చేయాలి. ఏకాదశి వ్రతం నియమాలు..1.దశమినాడు రాత్రి నిరాహారులై ఉండాలి, 2. ఏకాదశి రోజు మొత్తం ఉపవాసం ఉండాలి, 3.అసత్యమాడరాదు. 4.స్త్రీ సాంగత్యం పనికి రాదు, 5.చెడ్డపనులు, దుష్ట ఆలోచనలు చేయరాదు.6.ఆ రోజంతాఅంతా జాగరణ చేయాలి. 7.అన్నదానం చేయాలి. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగాఉన్నా, మహా విష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచి నాడని, తమ కథవిని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠ ప్రవేశం కల్పించాలని వారు కోరారు. అందుచేతనే ఆరోజును వైకుంఠ ద్వారాన్ని తలపించేవిధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాలు ఉత్తరద్వారం గుండా వెళ్లి దర్శనం చేసుకుంటారు. తిరుమలలో కూడా ఈరోజున వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరచి ఉంచుతారు.

## చిక్‌జాజూర్ పాసింజర్ జనవరి వరకు రద్దు

**- తిరుపతి-కదిరి దేవరపల్లి పాసింజర్ గుంతకల్లు వరకు పాక్షిక రద్దు**

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 22 ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్‌లో జరుగుతున్న ఇంజినీరింగ్ విభాగం పనుల కారణంగా ప్రస్తుతం గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య రద్దు చేసిన ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను జనవరి ఆఖరు వరకు చేసిన ప్రత్యేక రద్దును కొనసాగించడంతో పాటు, తిరుపతి- కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కదిరి దేవరపల్లి-గుంతకల్లు-కదిరిదేవరపల్లిల మధ్య పాక్షికంగా చేసిన రద్దు కూడా ఫిబ్రవరి 01 వరకు కొనసాగుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్‌పరిధిలోని సిద్దాపూర్- కారంగి- కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న యార్డు విస్తరణ, మరో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి- తిరుపతి- కదిరి దేవరపల్లిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి- గుంతకల్లుల మధ్య పాక్షికంగా చేసిన రద్దును ఫిబ్రవరి 01 వరకు పాక్షికంగా చేసిన రద్దును కొనసాగిస్తున్నామన్నారు. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07589 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 నుంచి 31 వరకు, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే న ఎంబర్ 07 590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 02 నుంచి ఫిబ్రవరి 01 వరకు చేసిన రద్దును పొడిగించారు. అలాగే గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను జనవరి 01 నుంచి 31 వరకు రద్దు చేసినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా తెరచుకున్న వైకుంఠద్వారాలు!

**- తెల్లవారుజామున 2గంటల నుండి ప్రముఖులకు వైకుంఠ దర్శనం**



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శనివారం వేకువజామున 1.35గంటలకు తెరచుకున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 1.40గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. ప్రత్యేక పూజలు చేసి తెల్లవారుజామున 2గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు ప్రముఖులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పించారు. ప్రముఖులందరూ ఎంతో భక్తిభావంతో పవిత్రంగా వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వీరందరికీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం మేరకు దర్శనాలు చేయించారు. ముక్తిమార్గమైన వైకుంఠద్వార దర్శనాలను టిటిడి అధికారులు ప్రముఖులందరికీ చేయించిన తరువాత ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందిన భక్తులను అనుమతించారు. శుక్రవారం సాయంత్రం వరకు తిరుమలకు చేరుకున్న రాజ్యాంగపరిధిలోని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని వెంకటకళానిలయం, రామరాజనిలయం, సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యంతోబాటు దర్శన టిక్కెట్లు అక్కడ నుంచే జారీచేయించారు. ఇక్కడ వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, రామకృష్ణ పర్యవేక్షణ చేశారు.

**- నేడు స్వర్ణరథం:**


వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

**- శ్రీవారి సేవలో ప్రముఖులు**







**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కృష్ణ, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా, రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, డిప్యూటీ స్పీకర్ కొల్లువీరభద్రస్వామి కుటుంబంతో కలసి శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం

**విజయవాడ.డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని రాజ్‌భవన్‌లో గౌరవనీయ గవర్నర్ వారిని మర్యాదపూర్వకంగా జ్వాలాపురం శ్రీకాంత్ కలిశారు. ప్రాచీన ఆలయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి తమవంతు సహకారాన్ని అందించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ గారిని ప్రభుత్వ సలహాదారులు దేవదాయ శాఖ జ్వాలాపురం శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను శ్రీకాంత్ గవర్నర్ గారికి వివరించారు.చారిత్రిక ఆలయాలను సంరక్షించడం ద్వారా భావితరాలకు హైందవ ధర్మ సంస్కృతిని అందించే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో కేంద్రం నుంచి అందవలసిన నిధుల సహాయం తో పాటూ, పురావసునత శాఖ అనుమతుల ద్వారా పురాతన అలయాలను మరమ్మత్తులు చేసేందుకు గవర్నర్ తమవంతు సహకారం అందించాలని జ్వాలాపురం శ్రీకాంత్‌విన్నవించారు. ముఖ్యంగా ద్రాక్షారమం, గుడిమల్లం వంటి రాష్ట్రంలోని పలు ఆలయాల పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై పురావస్తు శాఖ అనుమతులు లభించాల్సి ఉందని, ఈ విషయంలో గవర్నర్ వారి ప్రమేయం ఉంటే త్వరగా ఫలితం ఉంటుందని శ్రీకాంత్ కోరారు.

## పాలిటెక్నిక్ కాలేజీల్లో 99 లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో 99 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 18 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇంజనీరింగ్, నాన్ ఇంటజనీరింగ్ రెండు విభాగాల్లో లెక్చరర్ పోస్టులు ఉన్నట్లు పేర్కొంది. అలాగే గతంలోఇచ్చిన నోటిఫికేషన్‌కు సంబంధించి ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ పోస్టులకుజరిగిన రాతపరీక్షలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

## పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు



**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి** ఎస్టీ ఉద్యోగినిని వేధించిన వ్యవహారంలో జాతీయ ఎస్టీ కమిషన్ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు నోటీసులు జారీ చేసింది. 2024 జనవరి 2వ తేదీన ఢిల్లీలోని ఎస్టీ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని ప్రవీణ్ ప్రకాష్‌ను ఆదేశించింది. ఇదీ జరిగింది. శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం అర్లి గ్రామానికి చెందిని పాలకొండ నిర్మల అనే కాంట్రాక్టు ఉద్యోగిని ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు. పాఠశాల సందర్శన సమయంలో తరగతి గదిలో తనను వేధించి, ఉద్యోగ విషయంలో ప్రవీణ్ ప్రకాష్ ఇబ్బందులకు గురిచేశారని ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై జాతీయ ఎస్టీ కమిషన్ స్పందించి ప్రవీణన ప్రకాష్ కు ఈ మేరకు నోటీసులు పంపింది వేధింపుల ఫిర్యాదుపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ ప్రవీణ్ ప్రకాష్‌ను ఆదేశించింది. జిల్లాల పర్యటనలకు ప్రవీణ్ ప్రకాష్ వస్తున్నారంటే అధికారులు హడలిపోయేవారనే ప్రచారాలు సాగేవి. ఇలాంటి సమయంలో మహిళ ఫిర్యాదుతో ఆయనకు నోటీసులు జారీ చేయటం చర్చ నీయాంశమైంది.

## మాస్టర్‌ప్లాన్ అమలుకు మీన మేషాలు: భక్తుల్లో అసంతృప్తి

**- ప్రణాళికల మార్పులతో కాలయాపన**



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ అమలు ప్రణాళికలతోనే సరిపోతుంది. గత ప్రభుత్వ హయాంలో దేవాదాయశాఖ అప్రూవల్ కూడా పొంది అమలు దశలో ఉన్న తరుణంలో ప్రభుత్వం మారింది.భక్తులు సమంర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణకు పంచిపెట్టారు.రెండు భవనాల సేకరణలో ఐదేళ్ళుగా కొనసాగుతున్న సందిగ్ధం ఓ మంచికార్యక్రమాలకే విఘాతంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరునికి భక్తి భావంతో భక్తులు సమర్పించిన రూ.100కోట్లు మాస్టర్‌ప్లాన్ అంటూ తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయంతో పప్పు బెల్లాల్లా దేవాదాయశాఖ భూసేకరణకు పంచిపెట్టారు.నష్టపరిహారాలు చెల్లించి నాలుగేళ్ళు గడిచింది. ఇంకా అధికారులు మీన మేషాలు లెక్కించుకుంటున్నారు.ఓ భవనానికి సంబంధించి నష్టపరిహారం చెల్లింపుకు చెక్ సిద్ధం చేసినా ఎందుకో దేవాదాయశాఖ అధికారులు బాధితునికి అందజేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తరుమకొస్తున్నాయి. ఇక మూడు నెలల పాటు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టలేరు. అడుగుడుగునా ఆలస్యం చోటు చేసుకుంటుంది.2016లో మాస్టర్‌ప్లాన్ అమలుకు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు. వంద కోట్లు నిధులు ఇస్తామంటూ ప్రకటించారు.కానీ కాణీఇవ్వలేదు. పైగా దేవాదాయశాఖయే భరించాలంటూ ఆదేశించారు.దాంతో దేవాదాయశాఖ రూ.120కోట్లు మొదటి విడతగా విడుదల చేసింది. ఇందులో 198 ఇళ్ళకు రూ.సుమారు 80కోట్లు నష్టపరిహారం చెల్లించి తొలగించి రెండున్నర సంవత్సరం గడిచింది. మాస్టర్‌ప్లాన్‌ను ప్రకటించిన ముఖ్యమంత్రి హయాంలో ఇక్కడ పవర్ ఫుల్ నాయకుడు పట్టించుకోలేదు. మాటలు, ప్రకటనలతో కాలం గడిపారు. ఈ పథకానికి సంబంధించిన బాధితుల్లో 6 గురు కమర్షియల్ కట్టడాలు కల్గిన వారు కోర్టును ఆశ్రయించారు.నలుగురి సమస్యలు పరిష్కరించారు.ఇక రెండు భవనాలకు సంబంధించిన వివాదంతో ఆగింది. 2019లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి యువనాయకుడు బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యుడుగా గెలిచారు. ఆయన ఆశయాలు, ప్రణాళికలు ఉన్నతమైనవి. అయితే ఆయన ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా దేవాదాయశాఖ అధికారులు పరుగులు తీయటం లేదు. ఆయన గెలిచినప్పటి నుంచి దేవస్థానం సారథ్యంలో అభివృద్ధికి సంబంధించి ఎన్ని సార్లు ప్రకటిస్తున్నా అధికారులు గడప దాటనివ్వటం లేదు. మాస్టర్ ప్లాన్ అమలుకు ఆయన చొరవ అంతా ఇంతా కాదు. కాళ్ళకు చక్రాలు కట్టుకున్నట్లు కోర్టుకు వెళ్ళిన వారి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి, దేవాదాయశాఖ కమిషనర్‌ల కార్యాలయాలకు చేతిలో ఫైళ్ళు పట్టుకొని తిరిగారు. కోర్టు నాశ్రయించిన వారిని ఒప్పించి, దేవాదాయశాఖ అధికారులను మెప్పించి నష్టపరిహారాలు ఇప్పించారు. కోర్టు కేసులను విత్ డ్రా చేయించారు. ఇందుకు ఆయన పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. అడ్డంకులను తొలగించి రెండేళ్ళు గడుస్తున్నా మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన అంశం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది, రెండేళ్ళ క్రితం దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి ఇక్కడ దర్శనం చేసుకున్నపుడు రూ.200కోట్లు నిధులు కేటాయించినట్లు వివరించారు.కానీ దేవాదాయశాఖ ప్రకటనలు ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. శాసనసభ్యుడు ఎంత పరుగులు తీయాలన్నా, ఆయన పరుగులకు దేవాదాయశాఖ అందుకోలేకపోతున్నది. అభివృద్ధికి ఆయన యోచిస్తుంటే "నిబంధనల ఉచ్చు'లో అధికారులు మీన మేషాలు లెక్కించుకుంటున్నారు. దేవస్థానం అభివృద్ధి పరుగులు నత్తనడకను మరిపిస్తున్నాయి. శాసనసభ్యుడు చరిత్రలో చిరస్థాయిగా అభివృద్ధి ఉండాలని భావిస్తుంటే అధికారులు ఆవగింజంతా ముందుకు సాగించటం లేదు.ఇదే పరిస్థితి దేవాంగుల మండపానికి కూడా చోటు చేసుకుంది. అయితే ఇక్కడ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి అమలుకు ఓ భవనం శాపంగా మారింది. అయితే ఆ భవనం యజమాని తనకు నష్టపరిహారం చాలదంటూ మొండికేశారు. ఆతనితో ఎందుకో అధికారులు చర్చించటం లలేదు. ప్రాకారం నిర్మించనిదే మాస్టర్ ప్లాన్ సాధ్యం కాదు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాలుగేళ్ళ క్రితం మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి రూపకల్పన చేసినపుడు 198 ఇళ్ళను సేకరించాల్సి ఉంటుందని అంచనా వేసారు. మొదట సన్నిధి వీధి వరకే అనుకున్నారు.కానీ ప్రతి సారి భూసేకరణ సాధ్యం కాదు కాబట్టి దీర్ఘకాలిక ప్రయోజనాలకు దృష్టిలో ఉంచుకున్న అప్పటి ఇఒ బ్రమరాంబ దిగువ సన్నిధి వీధిలో కూడా భూసేకరణకు పూనుకున్నారు. 3.54 ఎకరాల భూములను ఆలయం చుట్టూ సేకరించారు.వారికి నష్టపరిహారాలు చెల్లించారు. ఖాళీ చేయించారు. బాధితులకు సొమ్ములతో పాటు దేవస్థానం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సుల్లో దుకాణాలను కేటాయించారు.మాస్టర్ ప్లాన్ అమలు జరగాలంటే ముందుగా ప్రాకారం నిర్మించాలి.ప్రకారం నిర్మించాలంటే ఓ న్యాయవాదికి సంబంధించిన భవనం సేకరించాల్సి ఉంటుంది.కానీ ఆతను నష్టపరిహారం చాలందంటూ పేచీ పెట్టారు. భక్తుల సొమ్ములు భూసేకరణకు చెల్లించి అధికారులు చోద్యం చూస్తున్న సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే ఆలయ రూపురేఖలు మారిపోతాయి. భక్తులు సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి చేతులు ముడుచుకొని కూర్చున్నారు.అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అరచేతిలో స్వర్గం చూపినట్లు ఇప్పటి వరకు కన్సల్టెంట్స్ ప్రణాళికలే ఇవ్వలేదు.శివరాత్రి తరువాత వేగం పంజుకుంటుందని ప్రకటిస్తున్నారు.మరి ఏంజరుగుతుందో ముక్కంటీశునికే ఎరుక.


## సిఎం జగన్‌కు '40 యేళ్ల ప్రజాజీవితం" అనే స్వీయరచన పుస్తకాన్ని అందించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు



విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజల దగ్గరకు వెళ్ళి వారితో మమేకమై పనిచేయడం ద్వారా పలు సామాజిక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం దక్కుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం మంచి నేటి తరాలకు మార్గదర్శనం, స్ఫూర్తిదాయకమవుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు తన ప్రజాజీవితంలో శాసనసభ్యుడిగా, మం త్రిగా చట్టసభల్లో వివిధ అంశాలపై చేసిన ప్రసంగాలతో "ు40 ఏళ్ళ ప్రజాజీవితం" పేరుతో రూపొందించిన పుస్తకం ప్రతిని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మంత్రి ప్రసాదరావును అభినందించారు.కచ్చితంగా ఈ పుస్తకం యువతరానికి ఒక గైడ్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు.పలు అంశాలపై చట్టసభలో మాట్లాడట సహజమని,అయితే సభలో ప్రస్తావించే అంశాలపై అవగాహన కలిగి ఉండటం,అందుకు సంబంధించి అధ్యయనం చేయడం చాలా గొప్పవిషయమన్నారు.ధర్మాన మంచి వక్త,రచయిత కావడం ప్రశంసనీయమన్నారు.ఈ పుస్తకం కచ్చితంగా ప్రతి ప్రజా ప్రతినిధికి అందచేయాలన్నారు.సుదీర్ఘ రాజకీయానుభవాలను, పోరాటాల పూర్వంశాలపై ప్రతి వారు స్పందించి రచనలు చేస్తే అవి భావితరాలకు ఆదర్శనీయమవుతాయన్నారు.ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.

## సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ 'జై భారత్' పార్టీ ఆవిర్భావం

**రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికే పార్టీ**



**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ.మానవహక్కుల సాధ, ఏపీ ప్రత్యేక హోదా లక్ష్యంగా ఒక రాజకీయ పార్టీని ఆయన స్థాపించారు.విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లక్ష్మీనారాయణ నూతన పార్టీ ఏర్పాటును ప్రకటించారు.సమస్య పరిష్కారం కావాలంటే పరిపాలన అవసరమని రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ అంబేద్కర్ అన్నారన్నారు.ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు.2019లో విశాఖలో లోక్‌సభకు పోటీ చేసామన్నారు.మూడు లక్షలమంది తనకు అండగా నిలిచారన్నారు.ఆ తరువాత తాను రాష్ట్రమంతటా పర్యటించానన్నారు. అన్ని వర్గాల ఆకాంక్షలను తెలుసుకున్నానన్నారు.వారి ఆకాంక్షలకు అనుగుణంగా జైభారత్ నేషనల్ పార్టీ ఏర్పాటు అయిందన్నారు.ఇది పెట్టిన పార్టీ కాదు,పుట్టిందన్నారు.రాజకీయాలంటే ప్రజలను మోసగించడమనే పరిస్థితుల్లో సుపరిపాలన అని నిరూపించడానికి ఈ పార్టీ వచ్చిందన్నారు. శ్రమతో అద్భుతాలను సృష్టించాలనే ఆలోచన పార్టీలకు లేనందున రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక హదా కోసం తమ పార్టీ కృషి చేస్తోందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదాని తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో మన ప్రత్యేక హోదాను తెచ్చుకునే అవకాశం వచ్చినా ఎవ్వరు ఆ దిశలో ఎవ్వరు స్పందించలేదన్నారు.ఒకప్పుడు డాలరుతో మన రుపాయి ఉందన్నారు.ఇప్పుడు రుపాయిపై డాలర్ పెత్తనం చేస్తుందన్నారు.ఒకరు ఒకే నగరం అభివృద్ధి పేరిట డబ్బును దుర్వినియోగం చేసింది.రాష్ట్రంలో మానవ హక్కులు సరిగ్గా లేవన్నారు.ఉంటే తాము పార్టీ పెట్టామన్నారు.మన రాష్ట్రంలో నిరుద్యోగ కల్పన కోసం ప్రయత్నిస్తామన్నారు.గ్రామాల్లో ఆహర ఆధారిత పరిశ్రమలు పెడతామనా న్నరు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి తమ పార్టీ చర్యలు చేసుకుంటామన్నారు.పాలసీల సరిగ్గా లేనందునే తాము నూతన విధానంతో యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.వారసత్వ పార్టీలను వ్యతిరేకిస్తామన్నారు.కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు సురక్ష కల్పిస్తామన్నారు .ప్రజలకు భద్రత లేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు.ప్రజలు సురక్షితంగా ఉండటానిక తాము అండగా కల్పిస్తామన్నారు.ప్రజల్లో రేపటిపై ఆశ కల్పిస్తామన్నారు,మన పొరుగున ఉన్న భూటాన్ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. అర్థబలం,అంగబలం లేనందున తాము నైతిక బలంతో ముందుకు వెళ్తామన్నారు.తాము ఎవ్వరికి గత పాలకులు అప్పులు చేసారన్నారు.తాము అప్పు తప్పుచేయమన్నారు. అప్పులు తీరుస్తామన్నారు. రాష్ట్రానికి బంగారు భవిష్యతును కల్పిస్తామన్నారు. చీకటి ఉండే దీపం వెలిగించమని అమ్మ చెప్పిందన్నారు.చీకటిలో ఉన్న రాష్ట్రంలో తమ పార్టీ చిరుదీపం వెలుగిస్తోందన్నారు.ప్రజలందరు తమ వెంట పోయినా, పెత్తందారులు మారుతున్నా, ప్రజలు బానిసలుగా ఉంటున్నారన్నారు. ఈ పరిస్దితిని తాము తప్పిస్తామన్నారు.ప్రజలందరికి తాము మంచి చేయాలనుకుంటున్నామన్నారు. ఉపాధితో సహ ఏపిని అన్నిరంగాల్లో దేశంలో ముందంజన ఉంచుతామన్నారు.రాష్ట్రంలో వీళ్ళు తిన్నారు.వాళ్ళు తిన్నారనే ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగానికి కేవలం ప్రత్యేక హోదా లేకపోవడమేనన్నారు.తమ పార్టీ కచ్చితంగా ప్రత్యేక హోదాను సాధిస్తామన్నారు.మానవత్వాన్ని రక్షిస్తామన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు అన్నిరంగాల అభివృదికి అండగా నిలుస్తామన్నారు. గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే మన యువత పొరుగు రాష్ట్రాలకు వెళ్ళక్కరలేదన్నారు.విశాఖ పట్టణంలో జాబ్‌మేళా పెడితే 70శాతం మంది ఇంజనీర్లు వచ్చారన్నారు.అంటే రాష్ట్రంలో ఉపాధి లేకుండా పోయిందన్నారు.

## అక్కసుతోనే లోకేష్‌పై ప్రభుత్వం తప్పుడు కేసులు: బుద్ధా వెంకన్న

**అమరావతి, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్రతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టి ఆయన్ని జైలుకు పంపాలనే ఆలోచనలో సిఎం జగన్ ఉన్నారని ఉత్తరాంధ్ర ప్రాంత టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. రాజులసొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల సొమ్ము ఆయన సొంత మీడియా పాలవుతోందని , పేదలకు అందించే ఆర్థిక సాయానికి ఉత్తుత్తి బటన్లు నొక్కుతున్న సిఎం ఆయన సొంత పత్రికకు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు.. శుక్రవారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.. సిఎం తన పుట్టిన రోజుని ఆయన సొంత మీడియాకు పండుగరోజులా మార్చారన్నారు.

## ఎసిబి వలకు చిక్కిన అవినీతి చేప

**- రైతు పొలంలో బోర్ కనెక్షన్ కోసం లంచం డిమాండ్**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పంటలు పండించే రైతన్న తన పంట పొలంలో వ్యవసాయ నీటి బోరు విద్యుత్ కనెక్షన్ కోసం కాళ్ళు అరిగేలా తిరగ్గా విద్యుత్ శాఖాధికారులు లంచం అడగటంతో ఆ రైతు ఏసిబి అధికారులను ఆశ్రయించి అవినీతి చేపను పట్టించిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసిబి అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య తెలిపిన వివరాలు ప్రకారం.. దుళ్ళ గ్రామానికి చెందిన ముల్లపూడి శ్రీనివాసరావు తన మామయ్య ముత్యాల గోపాలకృష్ణకు గ్రామంలో వ్యవసాయ భూమి ఉందని నీటిపారుదల సౌకర్యం లేకపోవడంతో తన మామ పంట పొలంలో బోర్ వేయడానికి విద్యుత్ అధికారులను ఆశ్రయించారని, వీటికి సంబంధించిన ఎస్టిమేషన్ వేయడానికి దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి సబ్ ఇంజనీర్ ప్రసాద్ రూ.70వేల రూపాయలు లంచం అడగడం జరిగిందని తెలిపారు. నెలలు గడుస్తున్నా ఎస్టిమేషన్ స్లిప్ ఇవ్వకపోవడంతో ఈ విషయాన్ని రాజమండ్రి ఏసీబీ అధికారులకు రైతు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారని చెప్పారు. అడిషనల్ ఎస్పీ సౌజన్య పథకం ప్రకారం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఏసీబీ అధికారులు సబ్ స్టేషన్ వద్ద మాటు వేసి ముందుగా రూపొందించిన పథకం ప్రకారం ముళ్ళపూడి శ్రీనివాసరావు రూ.70వేల రూపాయలు నగదు సబ్ స్టేషన్‌లో ఉన్న సబ్ ఇంజనీర్ ప్రసాద్‌కు అందజేశారు. వెంటనే ఆయన తన డైరీలో ఆ నగదు పెట్టుకోవడం జరిగిందని ఊహించని రీతిలో మెరుపు దాడి చేసిన అడిషనల్ ఎస్పీ సౌజన్య రెడ్ హ్యాండెడ్‌గా లంచం తీసుకున్న ప్రసాద్‌ను డబ్బుతో సహా పట్టి వేశామని తెలిపారు. ఈ సంఘటన మండపేటలో సంచలనం రేకెత్తించింది.

వార్త

ఉపయోగపడని శాంతి కంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

-గోర్కీ

# అప్రమత్తతే పరమౌషధం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. నేటికీ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లకే వ్యయం చేస్తున్నారు. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదు అవుతుంటే అంతకురెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోట్లుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఇలా నకిలీ మందులు వాడడం వల్ల ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నాసిరకం మందులు వాడటంతో గతంలో ముంబయిలో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనను పాలకులు పట్టించుకున్నట్టు కన్పించదు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానితో రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్ట ప్రణాళిక ముందుచూపులేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి.మొన్న మూడేళ్ల క్రితం కరోనా వ్యాధి విజృంభణ సమయంలో మనదేశంలో వైద్యవ్యవస్థ డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి దేవుడెరుగు. కనీస మౌలికవసతులు లేక ప్రాణవాయువు అందక, ఎందరో అసువులు బాశారు. ఆ సమయంలో కూడా నకిలీ మందుల విజృంభణ అదుపు లేకుండా పెరిగిపోయింది. ముఖ్యంగా భారత్‌లో ఐదులక్షల మందికిపైగా ప్రాణాలను పొట్టనపెట్టుకున్నది. డెల్టావైరస్ విరుచుకు పడినప్పుడు పడకలు, ఆక్సిజన్ సిలిండర్ల కొరతతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మూడేళ్లల్లో కూడా నకిలీ మందులు వీరవిహారం చేశాయి.ఇప్పుడు మళ్లీమరో కొత్తరూపం జెఎన్-1 రకం వైరస్ వెలుగుచూడడంతో కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ఇది అంత ప్రమాదకరం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడుతున్నా రానురాను వ్యాధి విస్తరిస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది.ఈ వైరస్ విషయంలో ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోకపోయినా పరిస్థితులు చేయి దాటిపోయే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. మరొకపక్క డెంగ్యూ,మలేరియా,జ్వరాలు మానవాళిపై పంజా విసురు తున్నాయి. డెంగ్యూ ద్వారానే యేటా ప్రపంచ వ్యాప్తంగా నలభైకోట్లమంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేలమంది అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. ఈ యేడాది కూడా దాదాపు లక్ష కేసులకు పైగా నమోదయ్యాయి. వంద మందికిపైగా మరణించినట్లు చెప్తున్నా అది. కార లెక్కలకు అందని ప్రాణాలెన్నో ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్టుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరని చెప్పొచ్చు. ఇక దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చే వారు తక్కువ సంఖ్యలో లేరు. అర్హతలేని వైద్యుడు చేసే ఇలాంటి చికిత్సలతో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి. అంతేకాదు ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా వ్యాధులు సోకకుండా డాక్టర్ల సలహాను పాటించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. సోకిన తర్వాత చికిత్సకు పరుగులిడేకంటే అసలు ఆ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు పాటించాలి.

# ప్రజలు బాధితులేకాదు భాగస్వాములు కూడా!

**అధికా రుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు.ఇలాడబ్బు,మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు,రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు.**

మరణించిన తర్వాత అందరూ కీర్తిశేషులుకాలేరు.కీర్తించదగిన వారే కీర్తిశేషులు. ఆ కీర్తిని సంపాదించుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయడమే కాదు సర్వం త్యాగం చేసిన వారెందరో ఉన్నారు. అలాంటివారు తనువు చాలించి దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అలాంటివారినిమరచిపోలేం. కొందరు రాజకీయ నేతలైతే వారందించిన సేవలతో ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రజా సేవలోనే కాదు వారి వేషభాషల్లోనూ నడవడికలోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతోహుందాగా ఉండేందుకు తాపత్రయపడేవారు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, క్రమశిక్షణతో నడుచుకునేందుకు నిరంతరం ప్రయత్నించేవారు. బంధు, మిత్రప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారు కాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతల్లో ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం,జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైంది. రాజకీయాలకు ఒకఅర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఆడబ్బు సంపాదించేందుకు ఈవ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలుంటే అక్కడే వాలిపోతున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లో అడుగులిడరాదని చాణక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పు డు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలు ఉన్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటిప్రభువులు వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్య్రం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్య్రం వచ్చిన మొదటిరోజుల్లో రాజకీయాల్లో విలువ పాటించేవారు.పదవివస్తే అదొక బాధ్యతగా భావించే వారు. ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా జాతీయస్థాయిలో ప్రతిష్టాకరమైన పదవులను అలంకరించినా చివరకు తమకంటూ ఏమీ మిగిల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు. అలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయస్థాయిలో సర్దార్‌వల్లభ్ భాయ్‌పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి ఎందరో మహానుభావులు. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఎందరో ఉన్నా టంగుటూరి ప్రకాశం పంతులు, సంజీవయ్య లాంటి తదితరులు ముందువరసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి అవినీతి,ఆరోపణలకు అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు.అలాగే సంజీవయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన తర్వాత కొందరు సీనియర్ నేతలు ఢిల్లీ నుండి సంజీవయ్య ఇంటికి వచ్చివెళ్లి ఒక చిన్న పూరిగుడిసెలో ఉన్నఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు

## ఒక్క మాట

దామెర్ల సాయిబాబ


తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా? ఈ కట్టెల పొయ్యి పోయి బొగ్గు పొయ్యి అయినా వస్తుందా' అని ఆ తల్లి అన్నమాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారు.అంతటిస్థాయి కాకపోయినా వావిలాలగోపాల కృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించవచ్చు. ఇప్పటికీ కూడా ఎందరో నేతలు కటికదరిద్రాన్ని అనుభవిస్తున్నారు. శాసనసభ్యులుగా రెండు,మూడుసార్లు ప్రాతినిధ్యం వహించినా కేవలం పెన్షన్‌తప్ప మరే ఆదాయం లేని వారు కూడా లేకపోలేదు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. ఎన్నికలు ఒక వ్యాపారంగా రూపాంతరం చెందాయి. డబ్బు, అంగబలం లేనివారు ఆ వైపు చూసే పరిస్థితే లేకుండాపోయింది.ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా రాజకీయమే ఒక విషవలయంగా మారిపోయింది. రానురాను ఇది పెరిగిపోతున్నది. అసలు వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలు దోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందోనని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమ,నిబంధనలు చట్టంలో పొందుపరిచారు.1951 ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏపోస్టులో కానీ ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలు నేటికీ అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ ముందుగా వాలిపోయేది కొందరు రాజకీయ నాయకులే.ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగాకాకపోయినా మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు.లాభాలు అధికంగా ఉన్నవాటినే దక్కించుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా ఇది రానురాను పెరిగిపోతున్నది.పెట్రోలు పంపులు, గ్యాస్ డీలర్‌షిప్‌లు, కాంట్రాక్టులు,రియల్ ఎస్టేట్ వ్యాపారం, చివరకు మద్యం లాంటి వ్యాపారాల్లో కూడా భాగస్వాములైపోతున్నారు. ఇక కన్‌స్ట్రక్షన్ కంపెనీలను చూడండి ఏ నాయకుడిదో ప్రజలందరికి తెలుసు. ప్రభుత్వం కేటాయించే గోదాములు తీసుకోండి అదేకాదు ఏ బడావ్యాపారాన్ని అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దల పాత్ర కన్పించకపోదు.వాటిలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేరు. విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా చెప్తారు.వాటిలో అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకోగలుగుతారా? ఈధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా?ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న వ్యాపారసంస్థలు సైతం వీటితో పోటీపడలేకపోతున్నాయి. రాజకీయ నేతల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.పోని అధికారంలో ఉన్నవారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుంటే ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం అయితే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సివస్తుంది. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఇడిలు, ఇన్‌కమ్‌టాక్స్‌దాడులంటూ వేధింపులు మొదలవుతాయి. ఈ పరిస్థితుల్లో కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బు చెల్లించి మరీ ఆదేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలన్నవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా ఆరులక్షల డెబ్బైఆరు వేల మంది మన భారతీయులు దేశపౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్టు ఇటీవల పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. రెండు దేశాల్లో ఏకకాలంలో కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాలను వదులుకుంటున్నారు. అధికారుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు.ఇలాడబ్బు,మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు,రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

> యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

> మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.



బ్లైజ్ పాస్కల్

# ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణలో** రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కానుంది.ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరమేడారం.అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచి నీటి వసతులు, ఇంకా చాలా పనులు పూర్తి కావాల్సి ఉంది. కావునా అధికారులు వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

### రైతు భరోసా

**రైతు భరోసా** (రైతుబంధు) పథకం పేరుతో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తుంది. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఐదు ఎకరాల వరకు మాత్రమే ఇవ్వాలి లేదా ఎకరాలతో సంబంధం లేకుండా ప్రతి రైతుకి ఒక నిర్ణీత మొత్తాన్ని అందించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ పదవి అనుభవిస్తున్న వారికి, ట్యాక్స్ చెల్లించే వారికి రైతు భరోసా అందించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేయరాదు.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

### ప్రజల్లో మార్పు రావాలి

**కాలం** వేగంగా విస్తరిస్తోంది. కాలంతోపాటు సమాజమూ మారుతోంది.అలాగే అన్ని రంగాల్లో మార్పులు, చేర్పులు వస్తాయి.ఇంగ్లీషు మీడియం చదువులు, కులాంతర, మతాంతర వివాహాలు,దేశీయ,విదేశీ వివాహాలు, ఇతర దేశాలకు వలసవెళ్లడం,మనుషులు మిగతావారి గురించిపట్టించుకోకపోవడం ఇలాంటివి సహజం. అయితే జీవితం యాంత్రికం అవ్వకుండా చూసుకోవాలి. ప్రజల్లో మార్పు రావాలి.అందరు కలిసి చేసుకునే పండుగల్లో పాల్గొనడం ద్వారా ప్రజల్లో ప్రేమాభిమానాలు పెరుగుతాయి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### గల్లీ నుండి ఢిల్లీ వరకు

**పంచాయతీ** నుండి పార్లమెంటు వరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులను, వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడపిటిసి, జిల్లాపరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,పార్లమెంటుసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో పాటుగా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను వినతి పత్రాల ద్వారా స్వీకరించడానికి వారు చెప్పే సమస్యలను వినడానికి ప్రతిరోజు, ప్రతివారం, ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రభుత్వ అధికార గృహంలేదా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సమయపాలన కేటాయించాలి.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వాటి పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి, ప్రజల మధ్య సహాయకారిగా సేవా దృక్పథంతో కృషి చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### వైద్యుడిని సంప్రదించండి

**కొద్దిపాటి** జ్వరం, జలుబుకే చాలా మంది మందుల దుకాణాల్లో యాంటీ బయాటిక్స్ కొని వాడేస్తుంటారు. కొందరైతే ఇంటర్‌నెట్‌లో తెలుసుకొని మందులు వినియోగిస్తుంటారు. ఇలా వాడటం అనేక రుగ్మతలకు దారి తీస్తుంది. వైద్యుల సూచనలు లేకుండా యాంటీ బయాటిక్స్ వాడితే ప్రాణాల మీదకే ప్రమాదంవచ్చిపడుతుంది. వైద్యుడ్నికలిసి వైద్యుడు రాసినవే వాడాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

### నిరాటంకంగా కొనసాగించాలి


**విద్యావ్యవస్థలో** విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరుతుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

# కలకలం సృష్టిస్తున్న కరోనా వైరస్!

బుగ్గన మధుసూదనరెడ్డి

సరిగ్గా మూడేళ్లక్రితం మొదలైన కరోనా ఇప్పటికి ఏదో ఒక రూపంలో మానవాళిని కాటు వేస్తూనే ఉన్నది అనే మాట అక్షర సత్యం. అందుకు నిదర్శనమే ఈ మధ్య దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1 రూపంలో మరో సరికొత్త వైరస్ గండం ప్రజలు కాస్తంత ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఇప్పటికే కేరళలో ఈ కొత్త వేరియంట్ జెఎన్.1 బారినపడి నలుగురు బలి ఆయ్యారు. అంతే కాదు దేశవ్యాప్తంగా 341 కొత్త కొవిడ్ ఇన్ఫెక్షన్ కేసులు నమోదు కావడం అందులో ఒక్క కేరళ నుంచి 292 కేసులు రావడాన్ని బట్టి దేశంలోని ప్రజలందరికి మరోసారి అప్రమత్తత అత్యవసరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ కొత్త వేరియంట్ మరీ ప్రాణాంతకమైనదేమీ కాదని ఆరోగ్య నిపుణులు సెలవు ఇవ్వడం దేశంలోని ప్రజలకు ఎంతైనా కాస్తంత ఊరట కలిగించే విషయమే అనడంలో ఏమాత్రం అవాస్తవం లేదు. అదేవిధంగా ఈ కరోనా వైరస్ అనేది ఏ రూపంలో ఉన్న అది మన ఆరోగ్యం, ప్రాణరక్షణకు సంబంధించినది కాబట్టి మన జాగ్రత్తలో మనం ఉండటం ఎంతైనా అత్యంత అవశ్యకం. అందులో భాగంగా ఎప్పటి మాదిరే మాస్కుధారణ, చేతుల పరిశుభ్రత, సామాజిక దూరం పాటించడం లాంటి కనీస జాగ్రత్తలు పాటిస్తే అది మన ఇంటికి, ఒంటికి మంచిది. ఎందుకంటే గత మూడేళ్లలో ఈ కరోనా వైరస్ అనే మహమ్మారి మూలాన దేశంలో 4.5 కోట్ల మంది కరోనాబారిన పడటమే కాదు, ఏకంగా ఈ మాయదారి మహమ్మారి ధాటికి 5.33 లక్షల మంది అసువులు బాయడం ఎంతైన మనందరికి కూడా కడు బాధాకరమైన, విషాదకరమైన విషయమే.అంతేకాదు కేరళ రాష్ట్రంలోని పరిస్థితులు, ఈ కొత్త జెఎన్.1 వేరియంట్ కేసుల భయంతో కర్ణాటక సర్కార్ 60



యేళ్ల పైబడిన వారికి, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి మాస్కు ధరించడం తప్పనిసరి అని హుకుం జారీ చేయడాన్ని బట్టి ఆ రాష్ట్రం ఈ కొత్త వేరియంట్ విషయంలో ఎంతటి ముందు జాగ్రత్తలు అవలంబిస్తున్నదో అత్యంత స్పష్టంగా మనకు అవగతమవుతున్నది. ఏదిఏమైన దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకతాటిపైకి వచ్చి, కరోనాపై నిరంతర నిఘాపెట్టి ఎప్పటికప్పుడు అన్ని రాష్ట్రాల ప్రజలకు సమాచారం చేరవేస్తూ, పొంచిఉన్న ముప్పుపై యుద్ధ ప్రాతిపదికన తక్షణమే అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాల్సిన గురుతర బాధ్యత ఆయా రాష్ట్ర పాలకులపై, ఆరోగ్యశాఖవారిపై, అందుకు సంబంధించిన సిబ్బందిపై ఎంతైనాఉంది. ముఖ్యంగా కరోనా టెస్టులు చేయడాన్ని మరోసారి ఉధృతం చేస్తేనే కరోనా వ్యాప్తిని అంత త్వరగా పసిగట్టి తదనుగుణంగా దానికి అడ్డుకట్టవేసే చర్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత త్వరితగతిన చేపట్టడానికి అవకాశం ఉంటుంది. ఏమైనా అసలే వ్యాధి నిరోధకశక్తి తగ్గే చలికాలం.దానికితోడు శబరిమల యాత్ర, క్రిస్మస్, న్యూఇయర్,సంక్రాంతి సెలవులతో ప్రయాణాల సీజన్,పైగా వచ్చేది సార్వత్రిక ఎన్నికల సీజన్,ర్యాలీలు, బహిరంగ సభల హంగామా కాబట్టి ఇవన్నీ కూడా కరోనా వ్యాప్తికి ఇబ్బడిముబ్బడిగా దోహదపడే, పెంచి పోషించే అంశాలే కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అన్ని రాష్ట్రాల ప్రజలు అప్రమత్తత అనే ఆరోగ్య మంత్రాన్ని మరోసారి తు.చ తప్పకుండా పాటించి తమతోపాటు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని, ప్రాణాలను మరోపది కాలాల పాటు కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యం. బాధ్యత ప్రతి ఒక్క ప్రజానీకంపై ఎంతైనాఉంది. ఈ కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1ఎలాంటి పరిస్థితుల్లో ప్రజలపాలిట ఓ మరణగండంగా, ఓ పెనుశాపంగా మారకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎంతైనా ఈ కొత్త వేరియంట్ జెఎన్.1 పుణ్యమా అని ఈ దేశంలోని ప్రజలందరూ మరోమారు బహుపరాక్. పారా హుషార్‌గా ఉండక తప్పని పరిస్థితి. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ●

# భారత్‌లో మసకబారుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మన నూతన పార్లమెంటుకు ఐదుఅంచెల పటిష్టమైన భద్రతా వలయానికి బీటలు పడ్డాయి. ఆ రక్షణ వలయాలను ఛేదించుకొని ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పార్లమెంటులోనూ, మరో ఇద్దరు పార్లమెంటు వెలుపల ప్రవేశించడం విస్మయాన్ని కలిగించింది. ఆ ఆగంతకుల ఉద్దేశం ఏమైనప్పటికీ మన పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు, సభాపతికి రక్షణ కల్పించడంలో భద్రతా వైఫల్యం అనేది మరోసారి కొట్టొచ్చినట్లు కనపడింది. ఈ సభలోకి అధికారికంగా బిజెపి ఎంపి నుండి పాసులు సంపాదించి సజావుగా ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుండి సభలోకి దూకి, ఒక బెంచీ నుంచి మరో బెంచీపైకి లంఘించి గెంతుతూ పసుపు రంగు క్యాన్లతో పొగబెట్టి, అధికార ప్రతిపక్ష, ఎంపిలను గడగడలాడించి వీరంగం వేయడాన్ని మీడియాలో చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది.ఆ సమయంలో పార్లమెంటు లోపల మార్షల్స్, ఇతర రక్షణ సిబ్బంది ఏమైనరో తెలియదు. పార్లమెంటు సభ్యులలో అధికభాగం 60 యేళ్లు పైబడిన వృద్ధులే. చివరకు వారే ఆపసోపాలు పడి ఎలాగోలాగా ఆ దుండగులను పట్టుకున్నారు. ఇంతపెద్ద దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ కానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాకానీ, పార్లమెంటు వెలుపల టీవీ ఛానల్‌లో యధాలాపంగా మాట్లాడారు తప్పితే. సభా వేదికపై నోరు విప్పలేకపోవడం ఏమిటి?అన్నది ఇక్కడో పెద్ద ప్రశ్న. పైగా ఈ సంఘటన పెద్ద విషయం కాదన్నట్టుగా బిజెపి నేతలు ప్రకటనలు చేయడం మరీ విచిత్రం. రంగు క్యాన్లకు బదులుగా ఆ దుండగులు ప్రాణాంతక విషవాయువులను వెదజల్లి ఉంటే మారణ ఆయుధాలు తెచ్చి ఉంటే, మొత్తం పార్లమెంటు సభ్యుల, మంత్రుల ప్రాణాలకు ఎంత ముప్పు దాపురించేది? ఇంత సీరియస్ విషయంలో కూడా బాధ్యత గల దేశ ప్రధాని, హోంమంత్రి సభలో నిజానిజాలను ప్రకటించి, చర్చనుచేపట్టి ఉంటే బాగుండేది.ప్రతిపక్షాల ఆందోళనపై ప్రధానమంత్రి మోడీ చాలా ఆలస్యంగా సంప్రదిస్తూ ఈ సంఘటన తీవ్రమైన ఉల్లంఘనే అని అంగీకరిస్తూనే,ఈ విషయంలో ప్రతిపక్షాల ఆందోళన అనవసర రాద్ధాంతం అని ఈసడించడం విపక్షాలపై విమర్శలతో ఎదురుదాడికి దిగటం చిత్రంగా ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం సభలో ప్రకటన చేయాల్సిందిగా విపక్షాలు పట్టుపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నది. దాంతో విపక్షాలు సభలో ఆందోళనకు దిగుతున్నాయి. దీనివల్ల పార్లమెంటులో నిత్యం గలాభా జరిగి,సభా కార్యక్రమాలకు ప్రతిష్ఠంభన ఏర్పడుతుంది.వాయిదాల మీద వాయిదాలతో విలువైన సభా సమయం వృధా అయింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం రివాజైపోయింది. ఇప్పటివరకు ఉభయసభల్లో ఈ అంశంపై సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్య 141 చేరుకొని రికార్డును సృష్టించడం ఆందోళన కలిగిస్తుంది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశం ఎదుర్కొంటున్న అత్యంత కీలక విషయాల్లో ముఖ్యమైనవి రైతు సమస్యలు, కాశ్మీర్ సమస్య, మణిపూర్ సమస్య రాజ్యాంగ చట్ట సంస్కరణలు. ఏదైనా సరే పార్లమెంటులో చర్చలు జరపకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ తనకున్న సంపూర్ణ మెజార్టీతో నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్య విలువలను హత్య చేస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా విపక్షాలు క్రమశిక్షణరాహిత్యంతో వ్యవహరిస్తున్నాయని కేంద్రమంత్రులు ప్రతివిమర్శ చేస్తున్నారు. అసలు ఈ దుండగులకు పాసులు ఇచ్చిన బిజెపి ఎంపిని ఇంతవరకు పోలీసులు విచారించలేదు. ఆ బిజెపి ఎంపి స్థానంలో కాంగ్రెస్ ఎంపి గానీ, మరో విపక్ష పార్టీ ఎంపి కానీ పాసులు ఇచ్చి ఉంటే కనుక ఈపాటికి పార్లమెంటులో భూకంపం వచ్చి, దుమ్ము రేగేది. ప్రధానీ హోంమంత్రి వీరావేశంతో, తమదైన హావా, విన్యాసాలతో చెలరేగిపోయేవారు. వీరంతా దేశద్రోహులు. ప్రజాస్వామ్య హంతకులు. అర్బన్ నక్సలైట్లు, పాకిస్థాన్ ఆల్‌ఖైదా, లేదా ఖలిస్థాన్ తీవ్రవాద ఏజెంట్లు అంటూ గంటల తరబడి ఉపన్యాసాలు దంచేవారు. వారి పార్టీ శ్రేణులు, ఇతర ఉపశాఖల వంది మాగాధులు నిరసన ర్యాలీలు, రాస్తా రోకోలు చేసి బీభత్సం సృష్టించేవారు. వారి మీడియా సంస్థలు 24 గంటలు పీకలు తెగిన మెకల్లా టీవీ చర్చల్లో అరచి, గీపెట్టి ఉండేవారు. దేశభక్తి గురించి శ్రోతల చెవులు చిల్లులు పడేట్లు మొత్తుకొని, నానాయాగి చేసేవారు. ఇక వారి సంస్థాగత సోషల్ మీడియా గ్రూపులవారి, కారుకూతలకు అడ్డూ అదుపు ఉండేదికాదు. దేశం అంతా రచ్చరచ్చ జరిగి ఉండేది. ఏదిఏమైనా పార్లమెంట్‌లో అగంతుకులు జరిపిన దాడిని నివారించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పార్లమెంటులో ఎంపిలు మాట్లాడే స్వేచ్ఛను పూర్తిగా కోల్పోయారు. ఈ విధమైన విషమ పరిస్థితులు దాపురించడం ప్రజాస్వామ్యానికి, దేశ ప్రతిష్టకు ఎంతమాత్రం క్షేమకరం కాదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



## తమిళనాట భారీ వర్షాలకు 31 మంది మృతి

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** తమిళనాడులో ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలకు 31 మంది మృతి చెందినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో చెప్పారు. ఇప్పటికే కేంద్రం 900 కోట్లు వరదసాయం రెండు విడతలుగా విడుదల చేసిందన్నారు. ప్రాంతీయ వాతావరణశాఖకు మరింతగా అధునాతన వాతావరణ అధ్యయన సామగ్రిని ఏర్పాటు చేసామని, మూడు దఫాల్లో కూడా ఇవే వీటిలో ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీనుంచే అవి పనిచేస్తున్నాయన్నారు. టెన్‌కాసి, కన్యాకుమారి, తిరునల్వేలి, టూటుకోరిన్ జిల్లాల్లో మరింతగా భారీ వర్షపాతం నమోదవుతుందన్న హెచ్చరికలు ఇప్పటికే అందుతున్నాయని, 12నుంచి 17వరకూ ఈ జిల్లాల్లోనే అత్యధిక వర్షపాతం నమోదయిందని మంత్రి తెలిపారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రంలో సంభవిస్తుంటే ముఖ్య మంత్రి స్టాలిన్ మాత్రం ఇండియా కూటమి సమావేశాల్లో తల మునకలవుతున్నారని ఎద్దేవా చేసారు.


## మంచుదుప్పట్లో ఉత్తరభారతం

**చండీఘర్, డిసెంబరు 22:** దేశంలోనిమూడు ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పూర్తిగాపడి పోయాయి. పంజాబ్‌లోని లూధియానా నగరంలో అయితే కనీస ఉష్ణోగ్రతలు 3.4 డిగ్రీ సెల్సియస్‌వద్ద నమోదయ్యాయి. పంజాబ్, హర్యానాల్లో కూడా భారీ ఎత్తున ఉష్ణోగ్రతలుపడిపోయాయి. పంజాబ్‌లో మంచు వాతావరణం అమృతసర్‌లో కూడా ఎకునకవగా ఉంది. ఆ మహానగరంలో 4.8 డిగ్రీలు, పాటియాలాలో ఐదు డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. భటిండాలో కూడా ఆరుడిగ్రీలసెల్సియస్



నమోదయింది. ఫరీద్‌కోట్, గురుదాస్‌పూర్, ఫిరోజ్‌పూర్‌లలో కూడా భారీ ఎత్తున మంచు కురిసింది. కనీస ఉష్ణోగ్రతలు 5.4 డి4గ్రీలు, 5.5 డిగ్రీలు, 5.9 డిగ్రీలుగా నమోదయ్యాయి. హర్యానాలో హిసార్ నగరం మంచుదుప్పట్లోనే కొనసాగుతోంది. 3.8 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రత నమోదయింది. కర్నాల్‌లోఓ 5.1 డిగ్రీలు, అంబాలా, నర్నౌల్, రోహ్‌తక్ నగరాల్లో భారీ మంచుకురుస్తోంది. ఎదురెదురుగా వస్తున్న వాహనాల రాకపోకలకు సైతం ఇబ్బందులు తలెత్తాయి. అంబాలాలో 5.9 డిగ్రీలు, రోహ్‌తక్ 4.8 డిగ్రీలు చొప్పున నమోదయ్యాయి. రెండురాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా కొనసాగుతున్న చండీఘర్‌లో కూడా 6.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## 'సస్పెన్షన్' కోసం విపక్ష ఎంపీలే విజ్ఞప్తి చేశారు :కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** కొంతమంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత.. వారి సహచర సభ్యులు కోరుతూ తమని అభ్యర్థించారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సభా కార్యకలాపాలు సజావుగా సాగకుండా విపక్ష పార్టీలు అడ్డుకున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఎంపీలను సస్పెండ్ చేయడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. కానీ, పలువురు ఎంపీల సస్పెన్షన్ తర్వాత తమపైనా చర్యలు తీసుకోవాలని మరికొందరు విపక్ష సభ్యులు అభ్యర్థించారని పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన మూడు బిల్లులపై ఏమైనా అభ్యంతరాలుంటే న్యాయస్థానం ఆశ్రయించే స్వేచ్ఛవిపక్ష పార్టీలకు ఉందన్నారు.ఎంపీలను సస్పెండ్ చేయాలని మేము కోరుకోలేదు. కానీ కొంతమంది ఎంపీలు సస్పెండ్ చేసిన తర్వాత వారి సహచర సభ్యులు తమను కూడా సస్పెండ్ చేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ ఈ స్థాయికి దిగజారింది అని ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన సభలోకి ప్లకార్డులను తీసుకొచ్చేవారిపై చర్యలుంటాయని ఎంపీలకు ముందే చెప్పామన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై ప్రహ్లాద్ జోషి విరుచుకుపడ్డారు.రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు అపహాస్యం చేస్తుంటే అటువంటి చర్యలను తన ఫోన్లో బందిస్తూ ఎంజాయ్ చేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బాధ్యత ఉండదని ప్రతిపక్షంగా ఉన్నప్పుడు అదే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పార్లమెంటు భద్రతా వైఫల్యంపై దర్యాప్తు కొనసాగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. దర్యాప్తులో భాగంగా బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా వాంగ్మూలాన్నీ రికార్డు చేశామన్నారు.

## ఉత్తర అమెరికా ఆలయాల్లో 'రామమందిరం' వేడుకలు



**వాషింగ్టన్, డిసెంబరు 22:** అమెరికా మొత్తంగా ఉన్న దేవాలయాల్లో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సప్తాహ వేడుకగా నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తర అమెరికాలో ఈ వేడుకలు జరుగనున్నాయి. అయోధ్యలోని కొత్తగా నిర్మించిన రామమందిరం వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభం అవుతున్నందున అదే రోజును పురస్కరించుకుని వారంరోజులపాటు ఈ వేడుకలు నిర్వహించాలని ఉత్తర అమెరికా దేవాలయాల నిర్వాహకులు ప్రకటించారు. అమెరికా, కెనడాల్లో ఈ భక్తిభావనలు మరింత మెండుగా ఉన్నాయి. అయోధ్యలో రామమందిరంలో రాముని ప్రతిష్ఠాపనను అత్యంత సన్నిహితంగా చూడాలన్న ఆసక్తి వారిలోపెరిగింది. అమెరికాలోని హిందూ దేవాలయాల సాధికారత మండలి అక్కడ సుమారు 1100 దేవాలయాలను పర్యవేక్షిస్తోంది. ఈ వేడుకలను అమెరికాలో ఉన్న పెద్దదేవాలయాలన్నింటిలోను నిర్వహించేందుకు నిర్ణయించింది. వేలాదిగా భక్తులు ఈ వేడుకలు చూసేందుకు వస్తున్నట్లు తేజేష్ షా తెలిపారు. వేడుకల ముగింపులోనే తాము ప్రతిజ్ఞను తీసుకుంటామన్నారు.జనవరి 21వ తేదీ రాత్రి 11 గంటలకు ఈస్టర్న్ టైమ్ అని ఆన్‌లైన్‌లోనే మేమంతా భగవాన్ శ్రీరామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. ప్రారంభానికి ముందు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక దేవాలయాల మందిర కమిటీలు రిజిస్టరు చేసుకున్నాయని చెప్పారు. జనవరి 15న రామనామ సంకీర్తన ప్రవచనాన్ని ఉత్తర అమెరికా మొత్తం అర్చకులు నిర్వహిస్తారు. జనవరి 21–22 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో ప్రసారం చేయాలని అనేక వందల దేవాలయాలు ముందుకు వచ్చాయన్నారు. వాల్మీకి రామాయణంలోని 108 మంత్రాలను అర్చకులు ప్రవచిస్తారని ఆమె చెప్పారు. ఆ తర్వాతభజన కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ కళాకారుడు వినోద్ కృష్ణన్ ఈ భజనలను ఆలపిస్తారని అన్నారు. ఆరోజు అన్ని దేవాలయాల్లోను గంటలు మోగుతాయని, ప్రసాదాలు పంపిణీచేస్తారని అన్నారు. వేడుకల్లో పాల్గొన్న ప్రతి దేవాలయానికి సర్టిఫికేట్‌తో పాటు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టునుంచి ప్రసాదం అందుతుందన్నారు. అంతేకాకుండా పోస్టర్లతో ప్రదర్శనను కూడా నిర్వహిస్తున్నామని, ప్రపంచ వ్యాప్తంగా రామాయణ అన్న నినాదంతో ప్రాణ ప్రతిష్ఠ ప్రారంభోత్సవ వేడుకలు ప్రసారం అవుతాయన్నారు.

## కొండల్లో నక్కి..నక్కి సైనికులపై కాల్పులు

### పూంఛ్‌సెక్టార్ ఉగ్రదాడిపై ఆర్మీ అధికారులు వెల్లడి

**జమ్ము,డిసెంబరు 22:** మాటువేసి కొండల్లో నక్కి ఆర్మీసిబ్బంది వాహనాలే లక్ష్యంగాచేసుకని దాడికి



పాల్పడిన ముష్కరులకోసం భారీ ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు. హెలికాప్టర్లు కూడా గగనతలం మీదినుంచి గాలింపు జరుపుతునానయి. జనరల్ కమాండిగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సందీప్‌జైన్ తెలిపారు. ఉగ్రదాడిలో ఐదుగురు ఆర్మీసిబ్బంది చనిపోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయిన సంగతి తెలిసిందే. వైట్‌నైట్ కార్ప్స్, భారత సైన్యం అమరవీరులకు ఘననివాళి అర్పించింది. ముష్కరులు కొండలపైనుంచి కాల్పులు జరిపారని, అంతకు ముందు ఈప్రాంతంలో రెక్కీ నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. పూంఛ్ జిల్లాలోని ధేరాకి గాలి, బుఫ్లియాజ్‌లమధ్య ఉన్న ధత్యార్‌మోర్ వద్ద గురువారంమధ్యాహ్నాం 3.45 గంటలప్రాంతంలో ఈదాడిజరిగిందని జీఓసి తెలిపారు. ఈ మార్గంలో ఒకప్రమాదకరమైన మూల మలుపు ఉంది. దీనితో ఈప్రాంతాన్నే టార్గెట్‌గా ఉగ్రవాదులు ఎంచుకున్నారు. అంతకుముందే కొండలపై నక్కి ఉన్నారు. ఆ మలుపువద్ద సైనిక వాహనాలు స్లో కాగానే కొండలపైనుంచి ముష్కరులు కాల్పులకు తెగబడ్డారు. భద్రతా బలగాలు అప్రమత్తం అయి ఎదురుకాల్పులు జరపడంతో అప్పటికే ఉగ్రమూకలు అక్కడినుంచి పారిపోయాయి. హెలికాప్టర్ల సాయంతో గాలింపుతోపాటు జాగిలాలనుకూడా రంగంలోకి దించారు. అలాగేడ్రోన్లుకూడామరోపక్క అటవీప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. అదనపు భద్రతా సిబ్బందినిసైతం మోహరించి ముష్కరలను పట్టుకుంటామన్నారు. లష్కరే తాయిబా అనుబంధ సంస్థ పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. ఈప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్న ఆర్మీ సమగ్ర గాలింపు చర్యలుచేపడుతున్నాయి. భారీ ఎత్తున ఆయుధ సామగ్రితో ఈప్రాంతంల నక్కిన ఉగ్రవాదులు నలుగురికి మించి ఉడకపోవచ్చని చెపుతున్నారు. దాడి తర్వాత ఇద్దరు సైనికుల మృతదేహాలను తగులబెట్టాలని చూసారని, వారినుంచి ఆయుధాలను లాక్కున్నా రని చెప్పారు. సంఘటన ప్రాంతంలో స్టీల్ కోర్ బుల్లెట్లు లభించాయని, ఎలాంటి ఆయుధాలు వాడారన్నది కూడా అన్వేషిస్తున్నట్లు జీఓసి తెలిపారు. గడచిన రెండునెలల్లో ఇది రెండో సంఘటన అని ఇటీవలికాలంవరకూఈ ప్రాంతం ప్రశాంతంగా ఉందని, గడచిన రెండేళ్లలో 35 మంది సైనికులు ఇక్కడ చనిపోయారని ఎందుకు లా జరుగుతోందని, ఉగ్రవాదులు ప్రాబల్యం మళ్లీ ఎందుకు పెరిగిందని రక్షణరంగ నిపుణుడు కల్నల్ ఎస్ఎస్ పఠానియా అన్నారు. సెక్యూరిటీ నిపుణులు రిటైర్డ్ కెప్టెన్ అనిల్‌గౌర్ మాట్లాడుతూ పాకిస్థాన్ మళ్లీ ఉగ్రవాదాన్ని పునఃప్రారంభిస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదం అణిచివేతలో కొంత లోపం ఉన్నట్లుగా తెలుస్తోందని, నిఘా వ్యవస్థను ముందు పటిష్టంచేయాలని ఆయన సూచించారు. కొన్ని చోట్ల గుహలు కూడా ఉన్నాయని,అ లాంటిప్రాంతాల్లో ముందు ముష్కరులను ఏరివేయాలని కోరారు. జమ్ములో అనేక సంఘాలు ఈ దాడిని వ్యతిరేకిస్తు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. జమ్ము రాష్ట్రహోదా పోరాట సంస్థతోపాటు అనేక సంఘాలు పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన నినాదాలు చేసారు.

## చైనా ప్రజాస్వామ్య దేశం కాదు.. ఆ దేశంతో భారత్‌ను పోల్చొద్దు : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక వృద్ధి సహా వివిధ అంశాల్లో భారత్‌ను చైనాతో పోల్చుతూ చేస్తున్న విమర్శలపై ప్రధాని నరేంద్ర మోడీ గట్టిగా బదులిచ్చారు. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో భారత్‌ను పోల్చాలి గానీ పొరుగుదేశం చైనాతో కాదని ప్రధాని మోడీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగానే చైనా ప్రజాస్వామ్య దేశం కాదని అక్కడ నియంతృత్వ పాలన కొనసాగుతోందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇక ఆర్థిక వృద్ధికి సంబంధించి కూడా చైనాతో పదే పదే భారత్‌ను పోల్చడాన్ని ప్రధాని మోడీ తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా ఓ ఇంగ్లీష్ పేపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ ఈ ప్రస్తావన తెచ్చారు. ఈ ఇంటర్వ్యూలో



నే దేశానికి సంబంధించిన పలు కీలక విషయాలను ప్రస్తావించారు. భారత్‌కు పొరుగున్న ఉన్న చైనాలో ప్రజాస్వామ్యం లేదని, ఆ దేశంలో నియంతృత్వం కొనసాగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ఇక మనదేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న కొన్ని ఆందోళనలను కూడా ప్రధాని నరేంద్ర మోడీ కొట్టిపారేశారు. ఆర్థిక వృద్ధికి సంబంధించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారత్‌ను చైనాతో కాకుండా వేరే ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత బాగుంటుందని సూచించారు. మరోవైపు దేశంలో అవినీతి, నిరుద్యోగం వంటి అతి ముఖ్యమైన సవాళ్లు ఉంటే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఉండేది కాదని వెల్లడించారు.

## భర్త ఉండగా భార్య వితంతుగా ప్రవర్తిస్తే అంతకంటే క్రూరత్వం ఉందా?:ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** భర్త బతికుండగానే భార్య వితంతువు వేషధారణను కొనసాగించడం అత్యంత దారుణమని అది తీవ్రమైన క్రూరత్వం కిందకు వస్తుందని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. జీవిత భాగస్వామి వివాహ బంధాన్ని దూరం చేస్తే వివాహం మనుగడ సాగించదని, అలా చేయడం కూడా క్రూరత్వమేనని ఓ విడాకుల కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి గురై గాయాలతో ఉన్న భర్త పట్ల కనీసం జాలి,దయ చూపాల్సింది పోయి మరింత మానసిక క్షోభకు గురిచేసేలా భార్య ప్రవర్తించడం అత్యంత బాధాకరమని తెలిపింది. తాను ప్రమాదానికి గురై ఇంట్లో ఉన్నప్పుడు భార్య నుదుటిబొట్టు, చేతికి గాజులు తీసేసి, తెల్ల చీర ధరించిందని ఇది తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ న్యాయస్థానం విడాకులు మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ భార్య వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. తాను జీవించి ఉండగా భార్య వితంతువుగా నటించడం ఏ భర్తకైనా భరించరాని అనుభవం. అదీ తాను ప్రమాదంలో తీవ్రంగా గాయపడినప్పుడు అలా జరిగితే ఇంకా మానసిక క్షోభను కలిగిస్తుంది. గాయపడి ఇబ్బందులు పడుతున్నప్పుడు భార్య నుంచి ఏ భర్తకైనా కాస్త శ్రద్ధ, దయ, జాలి ఆశిస్తాడు. ఇందుకు విరుద్ధంగా పిటిషనర్ భార్య ప్రవర్తించడం తీవ్రమైన క్రూరత్వమే అని జస్టిస్ సురేష్‌కుమార్, జస్టిస్ నీనా బన్సల్ కృష్ణల ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు భర్తకు అనుకూలంగా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేయడాన్ని సమర్థించింది. భర్తపట్ల ఆమె క్రూరంగా ప్రవర్తించిందని న్యాయస్థానం అభిప్రాయపడింది. వైవాహిక బంధం విశ్వాసం, నమ్మకం, అవగాహన, ప్రేమ, ఆప్యాతలను పూర్తిగా కోల్పోయింది. విశ్వాసం కోల్పోయిన సంబంధం క్రూరత్వం, సరిదిద్దలేని విభేదాలు, సుదీర్ఘమైన వ్యాజ్యాలతో నిండిపోయిందది. ఈ సంబంధాన్ని కొనసాగించాలని పట్టుబట్టడం మరింత క్రూరత్వాన్ని కొనసాగించడమే అవుతుంది అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా అక్టోబర్ 2011లో వారికి ఒక కుమార్తె జన్మించింది. బిడ్డను ప్రసవించడానికి కొన్ని రోజుల ముందు పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి భార్య తన పట్ల ఉదాసీనంగా ఉందని, ఆమె వివాహ బాధ్యతలను నిర్వర్తించడంలో ఆసక్తి లేదని ఆ వ్యక్తి ఫ్యామిలీ కోర్టులో విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశాడు. ఇంటి పనులు చేయడానికి నిరాకరించడంతో తన తండ్రికి వంట చేయడం సహా సాధారణ పనులను తాను చూసుకోవలసి వచ్చిందని తెలిపాడు. అదే సమయంలో తాను ప్రమాదవశాత్తు గాయపడిన పరిస్థితుల్లోనూ కనీసం దయ, ప్రేమ చూపలేదని ఆరోపించారు.


## మానవ అక్రమరవాణాకేసులో సౌదీ దేశస్తుడి అరెస్టు



**తిరువనంతపురం, డిసెంబరు 22:** దేశం దాటించి మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాలో కీలకంగా భావించిన 11వ నిందితుడు సౌదీ దేశవస్తుడు జకీర్ అనే వ్యక్తిని అరెస్టు చేసారు. ఈ కేసు విచారణచేస్తున్న ఎన్ఐఎ అధికారులు కేరళలో జకీర్‌ను అరెస్టుచేసారు. ఈ కేసులో అరెస్టు అయిన 11వ విదేశీయుడుగా జకీర్ నిలిచాడు. బంగ్లాదేశ్ మీదుగా భారత్‌నుంచి మానవ అక్రమరవాణాకు పాల్పడుతున్నట్లుఎన్ఐఎ అభియోగాలునమోదుచేసింది. దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో బెంగలూరులో ఉంటున్న జకీర్ నివాసంలో కూడాఎన్ఐఎ ఆకస్మిక తనిఖీలునిర్వహించింది. అప్పటినుంచి జకీర్ పరారీలో ఉన్నాడు. అయితేకేరళలోని కోచిలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని బేనాపోల్ ప్రాంతంనుంచి అక్రమంగా దేశంలోకి వచ్చాడని, బెంగలూరు నగరంలోని బెలందూర్ ప్రాంతానికి వచ్చాడని, అక్కడ చెత్త సేకరణ, వేరుచేసే యూనిట్‌ను ఏర్పాటుచేసి ఇతర విదేశీయులను కూడా చేర్చుకున్నాడని, వీరంతా కూడా అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వారేనన్నారు. ఈ ఏడాది నవంబరులో ఎన్ఐఎ మానవ అక్రమరవాణాకేసును నమోదుచేసింది. అస్సాం, త్రిపుర ప్రాంతాల్లో ఉన్న ఈ ముఠాలోని సభ్యులద్వారా వీరు విదేశాలకు మానవ అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో దాడులునిర్వహించారు. అధికారులు కూడా వీరికి బోగస్ ఆధార్‌కార్డులు మంజూరుచేస్తున్నారని అన్నారు. అంతకుముందు ఎన్ఐఎ ఈ కేసులో పదిమంది విదేశీయులను అరెస్టులు చేసింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఐపిసి లోని వివిధ సెక్షన్లకింద వీరిపై కేసులునమోదుచేసింది.

## ప్రధాని అభ్యర్థిగా ఖర్గేనే..నితీశ్‌కు రాహుల్ ఫోన్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఇండియా కూటమి ప్రధానంగా అభ్యర్థిగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎంపిక చేసే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టత నిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ కూడా మద్దతునిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌కు ఫోన్ చేశారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లు ఖర్గే పేరును ప్రధాని అభ్యర్థిగా ప్రకటించారు. దేశానికి తొలి దళిత వ్యక్తిగా పీఎంగా ప్రకటించిన ఘనత కూడా దక్కుతుందని అభిప్రాయ పడ్డారు.ఈ ఘటనను ఎమ్‌డీఎమ్ నేత వైకోతో సహా పలు ఇండియా కూటమి నేతలు మద్దతు పలికారు. ఫోన్ కాల్ సందర్భంగా ఇండియా కూటమి బలాబలాలపై రాహుల్, నితీశ్ చర్చించుకున్నారు. ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరు ప్రస్తావన తనకు తెలియదని నితీశ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే క్రమంలో బీహార్ కేబినెట్‌లో కాంగ్రెస్ సభ్యుల



సంఖ్యను పెంచుతానని నితీశ్ హామీ ఇచ్చారు. కాగా 2024 లోక్‌సభ ఎన్నిలకు తమ అభ్యర్థులను నిర్ణయిస్తామని కాంగ్రెస్ తెలిపింది.ఢిల్లీలో ఇటీవల కాంగ్రెస్‌సీడబ్ల్యూసీ మీటింగ్ నిర్వహించింది. 2024 సార్వత్రిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు నిచ్చింది.



## ఛత్తీస్‌గఢ్ కేబినెట్‌లో 9 మంది సీనియర్ల ప్రమాణ స్వీకారం

### మొత్తం 12కి పెరిగిన రాష్ట్ర మంత్రివర్గం

**రాయ్‌పూర్, డిసెంబరు 22:** ఛత్తీస్‌గఢ్‌లోని విష్ణుదేవ్‌సాయి ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో తొమ్మిది మంది కేబినెట్‌మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. దీనితో మొత్తం మంత్రివర్గం 12కు పెరిగింది.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తొమ్మిది మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణాలు చేయించారు. వీరిలో ఒక మహిళా ఎమ్మెల్యే కూడా ఉంది. రాజ్ భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో మంత్రులందరూ ప్రమాణం చేసారు. ఇద్దరు డిప్యూటి ముఖ్యమంత్రులు అరుణ్‌సావో, విజయ్ శర్మలు కూడా అంతకుముందే ప్రమాణాలు చేసారు. విష్ణుదేవ్‌సాయి మొదటగా ప్రమాణం చేయడంతో ఇపుడు కేబినెట్ మొత్తం 12కు పెరిగింది. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బ్రిజ్ మోహన్ అగర్వాల్, సీనియర్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు రామ్‌విచార్ నేతమ్, కేదార్ కశ్యప్, దయాల్‌దాస్ భాగెల్, ఐఎఎస్‌గా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన ఒపి చౌదరి, టానయంక్‌రామ్ వర్మ, లక్ష్మీరాజ్‌వాధే వంటివారున్నారు. వీరంతా మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచినవారే. రెండోసారి ఎమ్మెల్యేలుగా గడెలిచిన శ్యామ్ బిహారీజైస్వాల్, లఖన్ లాల్ దేవాంగన్‌లు కూడా మంత్రులుగా ఎంపికయ్యారు. సీఎం సాయితోపాటు ఆయన ముందు పనిచేసిన భూపేష్ భాగెల్,అ సెంబ్లీ స్పీకర్ రామణ్‌సింగ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం కేబినెట్‌లో ఇపుడు ఆరుగురు ఒబిసి కేగిరీకి చెందినవారు కాగా ముగ్గురు ఎస్టీ , ఒకరు ఎస్సీ కేటగిరీకి చెందినవారున్నారు. మరో ఇద్దరు జనరల్ కోటాలో ఎంపికయ్యారు. కేబినెట్‌లో రాజ్‌వాడే ఒక్కరే మహిళా మంత్రి కాగా వీరికి పోర్టుఫోలియోలు కూడా సత్వరమే కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఛత్తీస్‌ఘర్ కేబినెట్‌కు 13 మంది మంత్రులు ఉండవచ్చు. రాష్ట్ర అసెంబ్లీలో 90 స్థానాలున్నాయి. బిజెపి 54 స్థానాలు, కాంగ్రెస్ 35 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో 68 స్థానాలు వస్తే ఈసారి 35కి పడిపోయింది.

## మాజీ ఎమ్మెల్యే సహా తొమ్మిదిమందిపై లైంగిక దాడి కేసు నమోదు

**జోధ్‌పూర్, డిసెంబరు 22:** ఒక మాజీ ఎమ్మెల్యే సహా తొమినమది మంది తనపై లైంగిక దాడి చేసారని ఒకమహిళ ఫిర్యాదులు చేసింది.వీరిలో బార్మర్ మాజీ ఎమ్మెల్యే మేవారామ్‌జైన్, ఆర్‌పిఎస్ అధికారి ఆనంద్‌సింగ్ రాజ్‌పురోహిత్‌లు తనపై అత్యాచారం చేయడంతోపాటు తన కుమార్తెపైనా లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించింది. ఈ సంఘటనలు రెండేళ్లక్రితం జరిగాయి. ఇందుకు సంబంధించి జోధ్‌పూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తన వివరాలు ఇస్తూ నిందితులు తనకు స్నేహితురాలయిన ఒక పిన్న వయస్కురాలిని రేప్‌చేయడంతోపాటు మరికొంత మంది యువతులను తీసుకురావాలని తమను వేధించారని ఆరోపించింది. బాధితురాలు మరో ఇద్దరుపోలీస్ అధికారులపేర్లను కూడా చెప్పింది. బార్మర్ ఎస్‌హెచ్ఒ గంగారామ్ ఖావా, ఎస్ఐ దౌద్‌ఖాన్, ప్రధాన్ గిరద్దారిసింగ్‌సోధాలు కూడా వీరిలో ఉన్నారని అన్నారు. ఎస్‌హెచ్ఒ షకిల్ అహ్మద్ ఫిర్యాదు రిజిస్టరుచేసిన మాట వాస్తవమేనని జైన్‌తోపాటు మరో ఎనిమిది మందిపై సామూహిక అత్యాచారం భయభ్రాంతులకు గురిచేయడం వంటి సెక్షన్లతో కేసులునమోదు చేసారు. 2021 నుంచి తనపై వారు ఈ అకృత్యానికి పాల్పడు తున్నారని, రామ్‌స్వరూప్ అనే వ్యక్తి తనను జైన్‌కు పరిచయం చేసారని ఆయన కూడా ఐదే ళ్లనుంచి తనపై అత్యాచారం చేస్తూనే ఉన్నాడని వివరించింది. తన తండ్రి అనారోగ్యం కారణంగా తాను రామ్‌స్వరూప్‌కు చేరవగా వచ్చానని ఐదేళ్లక్రితం పరిచయం అయిన రామ్‌స్వరూప్ తనకు సాయం చేస్తానని హామీ ఇచ్చాడని తెలిపింది. ఇదే సాకుగా తీసుకుని తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమె చెప్పింది. ఆ తర్వాత ఆమెను అప్పటి బార్మర్ ఎమ్మెల్యే జైన్‌కు పరిచయం చేసాడని ఇద్దరూ కలిసి తనపై అత్యాచారంచేసారని తెలిపింది. అప్పటినుంచీ తనపై లైంగిక దాడులు కొనసాగిస్తున్నారని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. అంతేకాకుండా యుక్త వయసుకు వచ్చిన తన కుమార్తెతోపాటు, తన స్నేహితులను కూడా రేప్ చేసారని ఆరోపించింది. పోలీస్ అధికారులు, ఇతర నిందితులు ఎవ్వరికైనా సంతకం చెపితే జైలుకుపోతావని చెపుతూ ఖాళీ కాగితాలపై తమతో సంతకాలు చేసుకున్నారన్నారు.

రామ్‌స్వరూప్‌కూడా గత ఏడాది నవంబరులో ఐదుగురిపై ఫిర్యాదులు చేసారు. లైంగిక దోపిడీ చేస్తానని తనను బెదిరి స్తూ 50 లక్షలు డిమాండ్ చేసారని తెలిపారు. పోలీసులు ఈకేసులో ఐదుగురిని అరెస్టు చేసారు. జైన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లోకూడా కేసులు నమోదు అయ్యాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధి లో కేసులున్నట్లు తేలింది. ఈ కేసులో ఐదు కోట్లు అక్రమంగా చేతులు మారాయన్న ఆరోపణలు పెరిగాయి.

## పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న దర్యాప్తు

### మైసూరు బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా స్టేట్‌మెంట్ నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసు దర్యాప్తులో భాగంగా బిజెపి లోక్‌సభ సభ్యుడు ప్రతాప్‌సింహా వాంగ్మూలాన్ని రికార్డు చేశామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13న పార్లమెంట్‌లో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై దర్యాప్తు కొనసాగుతున్నదని అన్నారు. నివేదిక సమర్పించిన తర్వాత చట్టం తన పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 13న లోక్‌సభలో సందర్శకుల గ్యాలరీ నుంచి సభ్యుల టేబుళ్లపైకి దూకిన ఇద్దరు ఆందోళనకారులు పసుపుపచ్చని గ్యాస్‌తో ఉన్న డబ్బాల మూత తెరిచిన విషయం విదితమే. అయితే వీరు



పార్లమెంట్‌లో ప్రవేశించడానికి పాసులను బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా కార్యాలయం సిఫారసు మేరకు జారీ చేసిన సంగతి కూడా తెలిసిందే. కాగా, ప్రతాప్‌సింహా కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు నుంచి రెండోసారి లోక్‌సభ సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు.

## ఇమ్రాన్‌కు బెయిలు..అయినా జైలులోనే..



**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్‌మంజూరు అయినా మరిన్ని కేసులు నమోదయి ఉండటంతో ఆయన జైలులోనే ఉండాల్సివస్తోంది. ఇమ్రాన్ తోపాటు మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిని సైఫర్‌కేసులో అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. పిటిఐ నాయకులు పూచీకత్తు బాండ్లను పాకిస్థాన్ రూపాయలు పదిలక్షలుచొప్పున చూపించాలని ఆదేశించింది. ముగ్గురుసభ్యుల ధర్మాసనం జస్టిస్ సర్దార్ తారిక్ మషూద్, జస్టిస్ అథర్ మినల్లా, సయ్యద్‌మన్సూర్ ఆలీషాలు సంయుక్తంగా ఈ ఉత్తర్వులను జారీచేసారు. అంతకుముందు ఆగస్టులో మాజీ ప్రధానికి మూడేళ్ల జైలుశిక్ష లక్షరూపాయల జరిమానాను విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్‌జడ్జి హుమాయూన్ దిలావర్ తీర్పుచెప్పారు. ప్రభుత్వ అధిపతిగా వచ్చిన బహుమతులను 4,90 లక్షల డార్లకు అమ్ముకున్నారన్న అభియోగాలపై విచారణజరిపిన కోర్టు జైలుశిక్ష విధించింది. సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్‌మంజూరు చేసిన తర్వాత ఈబెయిల్‌ను శిక్షగా భావించ కూడదని అన్నారు. వచ్చేఎన్నికల్లో పోటీచేసే లక్ష్యంతో ఉన్న ఇమ్రాన్‌కు వివిధ కేసులు ప్రతిబంధకంగా మారు తున్నాయి. అనేక కేసులు ఎదుర్కొంటున్నందున బెయిల్ వచ్చినా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది. పాకిస్థాన్‌లో రాజకీయాలు రోజురోజుకూ మారిపోతున్నాయి. మాజీ ప్రధానమంత్రి నవాజ్‌షరీఫ్‌ను మళ్లీ పాక్‌లోకి వచ్చేందుకు అనుమతించారు. ఆయనపై నమోదయిన అవినీతి ముడుపుల కేసులన్నీ హటాత్తుగా కొట్టివేయ బడ్డాయి. ఖాన్స్ తీర్పును ఉన్నతస్థాయి న్యాయ స్థానాలు కొట్టివేస్తే ఆయన వచ్చే ఎన్నికల్లో నవా జ్‌షరీఫ్‌పై పోటీకి సిద్ధపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్
### శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాపఅప్పారావు.



ఆగిరిపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థులకు అమ్మబడి విద్యాదీవెన వసతి దీవెన వంటి అనేక ప్రోత్సాహాలు అందిస్తూ విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నూజివీడు శాసనసభ్యులు మెకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు టాబులు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని అన్నారు. నియోజవర్గంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ అవసరమని ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేని అన్నారు. అమెరికాలో మన నూజివీడు ప్రాంతవాసులు నూజివీడు క్లబ్ అని ఏర్పాటు చేశారని ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం అక్కడ తెలియజేసే విధంగా పేపర్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. త్వరలో నూజివీడులో క్రికెట్ స్టేడియంకు ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందరూ ఆటలాడుతూ సంఘటితభావంతో కలిసిమెలిసి ఉండాలని కోరారు. మండలంలో 500 మందికి టాబ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ పి శంకర్రావు మండల వైసీపీ ప్రెసిడెంట్ పల్లగాని నరసింహారావు, ఎంపీపీ అనూష జడ్పిటిసి వీరబాబు జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సకేశ్వర రావు పరువురు నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ క్రింద 25 లక్షలు చరిత్రాత్మకం



అత్తిలి – డిసెంబర్ 22( ప్రభాత వార్త ):వైస్సార్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 25 లక్షలు చెల్లించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్డులు జారీ చేయటం చరిత్రాత్మకమని అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు అన్నారు. అన్నారు.అత్తిలి మండలం స్మిన్నేర పురం గ్రామంలో కొత్త ఆరోగ్యశ్రీ పథకం కార్డులను అయన అందచేశారు. ముక్యమంత్రి జగన్ విద్య , వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి ఎఎంసి చైర్మన్ భరణిప్రసాద్ , సర్పంచ్ అడ్డాల భానులలిత మహాలక్ష్మి , ఎంపిటిసి కూరాకుల లక్ష్మి తమ్మబత్తుల సత్యనారాయణ , రంభ సూరిబాబు , ఎంపిడిఓ ఎండి . అమీలు జమా , వైద్యాధికారి చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు. .

## త్యాగనిరతి తో ఇతరులకు హాని కలిగించకపోవటమే నిజమైన క్రిస్మస్ :డిపిఆర్ఓ నాగేశ్వరావు



భీమవరం డిసెంబర్ 22 ప్రభాతవార్త :త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని జిల్లా పౌర సంబంధాల అధికారి టి. నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా సమాచార శాఖ కార్యాలయం నందు సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.పి.ఆర్.ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ చాలా ప్రత్యేకమైనదని ఏ మతమైనా విశ్వశాంతినే భోధిస్తుందన్నారు. త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ సందేశంమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ వివిధ పనుల ఒత్తిళ్లతో కూడుకుని జీవిస్తున్నారని, అందరినీ కలుపుకొని ఒక సమాజంగా ఏర్పరచడంలో ఇటువంటి పర్వదినాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. దేవుని పట్ల విశ్వాసం ఉంచడం చాలా అవసరమని ఇదే మనలను నిత్యం నడిపిస్తుందని తెలిపారు. జీసస్ క్రైస్ట్ ప్రవచించిన ప్రేమ, దయ, సేవా గుణాలతో సమాజం శాంతి సౌఖ్యాలతో వెల్లివిరియాలని డిపిఆర్ఓ ఆకాంక్షించారు.ఈ వేడుకలలో ఎఇఇఇ యన్.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కెటియంకె సత్యనారాయణ రాజు, పబ్లిసిటీ అసిస్టెంటు చించిలి శ్రీనివాస నెహ్రూ, టైపిస్ట్ కె.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పి.యన్ రవితేజ, సిబ్బంది దేవరకొండ సోమరాజు, రెడ్డి వైశాలి, పి.వీర భద్రం,జె రాజేష్ బాబు, పి.వై రత్నాకర్, టి.రవితేజ పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలపై బిజెపి కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి ఆపాలి



పెనుమంట్ర, డిసెంబర్–22, ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేక చట్టాలను ఆమోదించుకునేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలను పార్లమెంటు నుండి బయటకు గెంటి వేయడాన్ని నిరసిస్తూ పెనుగొండలో సిపిఎం ధర్నా నిర్వహించింది. శుక్రవారం గోంగూర తూము సెంటర్లో జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ మాట్లాడుతూ నల్ల చట్టాలను అడ్డుకుని, ప్రశ్నించిన ఎం.పీ లను ప్రధానంగా ఇండియా గ్రూపులో ఉన్న వారిని ఏకపక్షంగా బయటకు గెంటివేయడాన్ని నిరంకుశ చర్యని విమర్శించారు. కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష ఎంపీలను వేధించడం అన్యాయం అన్నారు. రానున్న కాలంలో ప్రజా గ్రహాన్ని ఎన్డీఏ ప్రభుత్వం చవి చూస్తుందని అన్నారు. ప్రజలు అంతా గ్రహిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, నాగిశెట్టి గంగారావు, మాదాసు నాగేశ్వరరావు, ఆవుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు చెల్లించలేదని విద్యార్థినీ విసిరి కొట్టిన ప్రిన్సిపాల్ భార్య



నూజివీడు, డిసెంబరు23 ప్రభాతవార్త: ఫీజు చెల్లించలేదని 6 వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని విసిరి కొట్టిన దుస్సంఘటన జరిగింది.విద్యార్థిపై ప్రిన్సిపల్ భార్య ఈ ఘాతుకానికి పాల్పడింది. స్కూల్ ఫీజు కట్టలేదని విద్యార్థి చాతి పై కాలితో ఎగిరి తన్నిన ప్రిన్సిపల్ భార్య పై పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి ఎగిరిపడి గోడకు కొట్టుకునీ పక్కనే ఉన్న విద్యార్థులపై పడటంతో కన్ను, తలకు గాయాలైనాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో అదే గ్రామానికి చెందిన దగ్గుమెల్లి హనుమంతరావు కుమారుడు త్రినాథ్ ఆరో తరగతి చదువుతున్నాడని, గత రెండు సంవత్సరాల నుంచి అదే పాఠశాలలో చదువుతుండగా పాత బకాయిలు కూడా చెల్లించినట్లు విద్యార్థి తండ్రి హనుమంతరావు తెలిపారు. ఈ ఏడాది ఫీజు కొంత బకాయి ఉందని, తమ సహోదరుల పిల్లలు మరో నలుగురు చదువుతున్నారని అన్నారు. సుమారు ఏడాదికి. రూ. 50 వేల మేర ఫీజులు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం ప్రిన్సిపాల్ ఆలపాటి శేఖర్ భార్య తమ కుమారుని కొట్టారని తీవ్ర గాయాలు కావడంతో నూజివీడు ఆసుపత్రిలో చేర్పించామన్నారు. తాము ఫీజులు కట్టినప్పటికీ ఇంకా బకాయి ఉందంటూ ఎప్పటికప్పుడు ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని తండ్రి హనుమంతరావు ఆవేద వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని, నూజివీడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


## ఏపీలో ఎన్నికల కసరత్తు ప్రారంభించిన కేంద్ర ఎన్నికల సంఘం



భీమవరం డిసెంబర్ 22 ప్రభాతవార్త : ఎన్నికల కసరత్తును కేంద్ర ఎన్నికల విజయవాడలో ప్రారంభించింది. రెండు ఏడుగురు అధికారుల బృందం రాష్ట్రానికి నోవాటెల్ హెూటల్లో జిల్లా కలెక్టర్లు, నిర్వహించింది. జిల్లాల వారీగా ఓటర్ల అంశాలపై నివేదికల ఆధారంగా సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత, ఇతర అంధ్రప్రదేశ్ అసెంబ్లీ సంఘం శుక్రవారం రోజుల పర్యటనలో భాగంగా వచ్చింది. విజయవాడలోని ఎస్పీలతో సమీక్ష సమావేశం జాబితా తయారీ తదితర సమీక్షించారు. వచ్చే అంశాలపై చర్చించారు.

## 6 నెలల జైలు శిక్ష

అత్తిలి – డిసెంబర్ 22( ప్రభాత వార్త ):ఇరగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ముద్దాయి పాల విఘ్నేశ్వరరావు కి తణుకు ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పివి రంజిత్ కుమార్ 6 నెలలు జైలు శిక్ష విధించారు. పాల జయలక్ష్మిఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై కె. చంద్రశేఖర్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేశారు. . తణుకు రూరల్ సిఐ సిహెచ్. ఆంజనేయులు ఆధ్వర్యంలో,ఇరగవరం ఎస్ఐ డి. ఆదినారాయణ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ హనుమంతరావు ముద్దాయికి శిక్ష పడడానికి సహకరించారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# అదివో.... శ్రీ హరివాసము

- నేడు ముక్కోటి వేడుక
- ఉత్తర ద్వార దర్శనానికి రద్దీ
- శ్రీవారి క్షేత్రంలో గిరిప్రదక్షిణలి
- చిన్న తిరుపతిలోనూ భక్తుల సందడి



ద్వారకా తిరుమల,ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు గిరి ప్రదక్షణ అంగరంగ వైభవముగా చిత్రవిచిత్ర వేషాలతో నిర్వహించారు.తొలత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రచార రథంని ఆలయ తొలి మెట్టు వద్ద ప్రధాన కూడలి ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఫౌండర్ ట్రస్ట్ నివృతరావు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు టెంకాయలు కొట్టి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. గజలక్ష్మి, అశ్వము, గోమాతలు, కేరళ నృత్యాలు,మేళ తాళాలు, చిత్రవిచిత్ర వేషాలతో గోవింద స్వాములు గోవింద నామాలతో గిరిప్రదక్షిణ అత్యంత వైభవముగా నిర్వహించారు. మార్గము మధ్యలో ఉచిత మంచినీరు పండ్లు దేవస్థానం వారు ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం సిబ్బంది పర్యవేక్షించారు. వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారు.





# అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు

### - వైద్యానికి పాతిక లక్షలు సాయం - దేశ చరిత్రలోనే ఇది నూతన అధ్యాయం



నరసాపురం రూరల్... ప్రభాతవార్త : పేదల ఆరోగ్యానికి భరోసాగా ఆరోగ్యశ్రీ నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు శుక్రవారం మండలంలోని. లక్ష్మణే శ్వరం సచివాలయం1,వద్ద ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఆరోగ్యశ్రీ కార్డుదారులతో ఆరోగ్యశ్రీ కార్డు వలన పొందే లాభాల గురించి ఆయన వివరించారు. ఇంతకుముందు ఉన్న రూ: 5, లక్షలు ప్రయోజనాన్ని రూ:25, లక్షలకు పెంచడం జరిగినదని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కార్డుదారులు గ్రహించాలని ఆయన చెప్పారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి 300 జబ్బులకు వైద్యం కల్పించే వారిని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీని మరింత మెరుగుపరిచి 3500 జబ్బులను చేర్చి అర్హులైన వారికి ఉచిత వైద్యమును అందిస్తున్నారని ఆయన అన్నారు. 25, లక్షల వరకు పెంచడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్యము అందించే హాస్పిటల్స్ వివరాలను ఏఎన్ఎంల ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. కార్డు పొందిన ప్రతి ఒక్కరూ కార్డు ప్రయోజనాలను అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు లక్ష్మణశ్వరం గ్రామం సచివాలయం 1, పరిధిలో1081 మంది హౌస్ హెూల్డ్స్ ఉండగా 890 మందికి ఆరోగ్యశ్రీ కొత్త కార్డులను అందిస్తున్నామన్నారు 98 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా రూ: 50.15 లక్షలు విలువగల వైద్యమును పొంది ఉన్నారని రూ:4.60 లక్షలు వైయస్సార్ ఆరోగ్య ఆసరా కింద అందించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, మొగల్తూరు జడ్పిటిసి తిరుమని బాబ్జి, గ్రామ సర్పంచ్ తిరుమని వెంకటరాజు, ఎంపీటీసీ కోలపర్తి రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు దొంగ మురళి బాల రాంబాబు మారుతి సువర్ణ రాజు బాల%శీ% నాగేశ్వరరావు, గోగులమండా సుగుణరావు,కడలి పద్మరాజు, డా: ఎం మాధురి,వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ వర్కర్ల సమ్మెకు మద్దతు ప్రకటించిన టీడీపీ



జంగారెడ్డిగూడెం ప్రబాత వార్త, : అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద 11వ రోజు కూడా సమ్మెను కొనసాగించారు. సాయంత్రం రోడ్డుపై బయటాయించి రాస్తారోకో చేశారు. సుమారు అరగంటకు పైగా రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. ఈ రాస్తారోకో కార్యక్రమానికి మద్దుతుగా హాజరయిన తెలుగుదేశం పార్టీ నేతలు వారితో కలిసి నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు వారి జీతాలు పెంచాలని గ్రాట్యుటీ అమలు చేయాలని చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకుండా వారిపై అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం అత్యంత దారుణం అని అన్నారు. వారి ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తుంది వారికి అండగా నిలబడుతుంది అని భరోసా ఇచ్చారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోకుండా మాట తప్పి మడమ తిప్పిన వ్యక్తి జగన్ అని అన్నారు. మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ 11రోజులుగా ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్టు ఉండటం చాలా బాధాకరం అని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నుంచి కె జగదీశ్వరి మాట్లాడుతూ మేము అడిగే న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరం అని మా సెంటర్స్ తాళాలు పగలగొట్టి సచివాలయ సిబ్బందితో నడిపించడం అన్యాయం అని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు ఎంపీటీసీ సాయిల రాంబాబు, రాగాని శ్రీను, కిరణ్, అన్నపురెడ్డి గంగాధర్, పులపాకుల ప్రసాద్, అంగన్వాడీ నేతలు జి విమల, పి శాంతి శ్రీ, సత్యవేణి, ఎన్ దేవి, లక్ష్మిదేవి, విజయకుమారి, కె సీత, శిరోమని మరియు సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహిళా న్యాయవాదుల నిరాహార దీక్ష



అత్తిలి – డిసెంబర్ 22( ప్రభాత వార్త ):భూ యజమానులకు నష్టం కలిగించే యాక్ట్ 27 రద్దు చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ నిరాహార దీక్షలో మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం చీకటి చట్టం చేసి భూ యజమానులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ చట్టం రద్దయ్యే వరకు న్యాయవాదులు ఐక్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతంగా చేస్తారని తెలిపారు.నిరాహార దీక్షలో ఐడి ఎల్ కిరణ్మయి, డి పద్మావతి, ఎస్కే మోతి, బి సుగుణ, ఎస్ నందిని, కే బేబీ, కే రాణి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె వివి సత్యనారాయణమూర్తి, కామన మునిస్వామి, నందురి రామ్మోహన్ రావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి




వేలేరుపాడు, డిసెంబర్22ప్రభాత వార్త : అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని శుక్రవారం ర్యాలీ చేపట్టి ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో గత 11 రోజులుగా వారు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విధానాన్ని అవలంబిస్తూ అంగన్వాడీల సమస్యలను పట్టించుకునే ఆలోచన కూడా చేయకపోవడం సరైన విధానం కాదన్నారు. 11 రోజులు సమ్మె చేసిన వారి డిమాండ్లను పరిష్కరించే ఆలోచన చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు అద్దం పడుతుందన్నారు. నెరవేర్చలేని హామీలను ఎందుకు ఆనాడు ఇచ్చారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంగన్వాడీల కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని నాలుగున్నర ఏళ్ల గడిచిన అది అమలు చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. లేకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఏఐటియుసి మండల కార్యదర్శి కారం దారయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మడివి దుర్గారావు సిపిఎం సిపిఐ మండల కార్యదర్శులు ధర్మల రమేష్ బాడిశ రాము ఎండి మునీర్ కమ్మచిచ్చు రమాదేవి సువేటి లతా కుంజ వెంకటలక్ష్మి వేట్ల సత్యవతి కౌలూరి నాగమణి పిట్టా రమాదేవి ఎస్ సుమిత్ర కే నయేమి మడకం నాగమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పశుపోషణలో యాజమాన్య పద్ధతులు పాటించండి

### - మండల పశు వైద్యాధికారి శివ నాగేంద్రబాబు



చీపురుగూడెం(చాట్రాయి), డిసెంబర్ 22, ప్రభాతవార్త : పశుపోషణలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే లాభాలను అర్జించవచ్చని మండల పశు వైద్యాధికారి బి శివ నాగేంద్రబాబు చెప్పారు. చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల పోషణపై రైతులు దృష్టి సారించాలని చెప్పారు. పశువులకు కూడా పోషక విలువలు ఉండే ఆహారాన్ని అందించేందుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మేలు రకమైన పశు జాతి పాల దిగుబడి ఎక్కువగా ఉంటుందని దీనివల్ల రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు. పశువులకు కూడా ఎప్పటికప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నట్టల నివారణకు మందుల ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు.

## ఘనంగా రామానుజన్134 జయంతి

చాట్రాయి, డిసెంబర్ 22, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల నందు గణాంక పితామహుడు శ్రీనివాస రామానుజన్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని పోలవరం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల పాఠశాల నందు శ్రీనివాస రామానుజన్ 134వ జయంతిని ఘనంగా జరిపారు ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు శ్రీ సి.హెచ్ .హీరేన్ ముఖర్జీ మరియు బి చెన్నారెడ్డి గారు శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల అర్పించారు ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన ప్రయోగాలను వివరించారు. ఆ మహనీయుడు చేసిన కృషి ఫలితంగా ప్రపంచంలోనే గణితంలో భారతదేశం మేటి దేశంగా పేరు పొందిందని అన్నారు. ఆయన కేవలం గణితం లోనే కాకుండా వైద్యశాస్త్రంలో కూడా ప్రయోగాలు చేశారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా గణితాన్ని వదలక పట్టుదలతో అనేక సిద్ధాంతాలను రూపొందించారు అన్నారు. ఆయన 125వ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం గణితానికి ప్రోత్సాహం ఇచ్చినట్లు అయిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణిత క్విజ్ నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ గణితో త్సవాలలో పాఠశాల ఉపాధ్యాయులు కేశవరెడ్డి, విజయ్ కుమార్ , చంటి , కృష్ణారావు, పి.రత్తయ్య పాల్గొన్నారు. మర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో కూడా రామానుజన్ జయంతిని నిర్వహించారు. అదేవిధంగా తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి రామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ లు వచ్చిన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

## సైకిల్ పై శబరిమల యాత్ర



ఆగిరిపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త : స్వామియే శరణం అయ్యప్ప అంటూ ముగ్గురు అయ్యప్ప భక్తులు సైకిల్ పై శబరిమల యాత్ర కోసం బయలుదేరి వెళ్లారు. స్థానిక గణేష్ దుర్గాదేవి ఆలయంలో దేవా శివకుమార్ కుప్పాల దుర్గాప్రసాద్ రానిమీకుల నాగరాజులు ఉదయం ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. దేవా శివకుమార్ ఇది మూడోసారి సైకిలు ప్రయాణం అని తమకు శబరిమల చేరు కో వాటా నికిసుమారు 13 రోజులు పడుతుందని రోజుకు 100 కిలోమీటర్లు ప్రయాణం సాగుతుందనిఆయన తెలిపారు.

## భద్రాచలం లో కూచిపూడి నృత్య ప్రదర్శన

ఆగిరిపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త : భద్రాచలం శ్రీ రాముల వారి సన్నిధి నందుఏలూరు కి చెందిన శ్రీపాద శ్రీ వల్లభ కూచిపూడి నాట్య నిలయం వారు నాట్య గురువు మేదరమెట్ల శిరీష ఆధ్వర్యంలో బాలికలు కూచిపూడి నృత్య ప్రదర్శన గురువారం రాత్రినిర్వహించారు. దేవదేవ భజే, రామాయణ శబ్దం, నారాయనేయం జయ జనార్ధన ఇన్ పాటలకు నిత్య ప్రదర్శన కనుల పండుగ నిర్వహించారు. మెదర మెట్ల శిరీష, ఆర్యాహి ధృతి శ్రీ గాయత్రి అంజలి భువనశ్రీ లను పలువురు అభినందించారు.

## పి ఎం పి సంఘ నాయకునికి సత్కారం



అత్తిలి - డిసెంబర్ 22( ప్రభాత వార్త ): అత్తిలి పి ఎం . పి ల సంఘ అధ్యక్షుడు అనుపోజు వాసును పి ఎం .పి డే సందర్భంగా సత్కరించారు. పి ఎం .పి సంఘ కార్యదర్శి పి. కృష్ణ , ఐలూరి సిద్దేశ్వర శర్మ తదితరులు వాసు సేవలను కొనియాడారు.తణుకు భాను ఆసుపత్రి వైద్యుడు ఎస్ . భాను రవితేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## సుబ్బారాయుడు లడ్డు 50 వేలు పలికింది



అత్తిలి - డిసెంబర్ 22( ప్రభాత వార్త ): అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికీ ప్రసాదంగా సమర్పించిన లడ్డును షష్టి కమిటీ వారు వేలం వేయగా యడ్లపల్లి సుబ్బారావు స్వామి 50 వేల రూపాయలకు పాడుకున్నాడు . షష్టి పందిరిలో నిర్వహించిన వేలం కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. లడ్డు దాతలు దిరిశాల ప్రభాకరరావు , గాంధీ పాల్గొన్నారు.

## తెదేపా శ్రేణులు హర్షం



కామవరపుకోట, డిసెంబర్ 22, ప్రభాతవార్త.:యువగళం ముగింపు సభ మరియు ఎన్నికల శంఖారావం సభ విజయవంతం పై మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బాతుర్లోని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ స్వగృహం వద్ద చేసి ఒకరు ఆనందాన్ని వ్యక్తపరుచుకున్నారు. ఈ సందర్భంగా ఘంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ యువ గళం పాదయాత్రకు వైసిపి నాయకులు మొదట నుండి ఎన్ని ఆటంకాలు కల్పించిన నారా లోకేష్ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారన్నారు. 226 రోజులు పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన చేసుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి విజయం తధ్యమన్నారు. రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఈ శంఖారావ సభకు తెలుగు తమ్ముళ్లు హాజరవటం కొత్త ఉత్తేజాన్ని నింపింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, సొంగ రోషన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : కొన్ని వేల సంవత్సరాలు చరిత్ర కలిగిన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పిలుపునిచ్చారు. తపన ఫౌండేషన్ సహకారంతో హైందవి సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు దొండపాడు లోని శ్రీ నం దత్తానాధ క్షేత్రము వద్ద 300 మంది విద్యార్థులతో సామూహిక గీతా పారాయణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. తణుకు పట్టణానికి చెందిన త్యాగరాజు విద్యార్థులతో గీతా పారాయణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తపన చౌదరి మాట్లాడుతూ భగవద్గీతలోని 700 శ్లోకాలు నుండి యువతరానికి ఉపయోగపడే 100 ముఖ్యమైన శ్లోకాలతో ప్రత్యేకంగా ఇంగ్లీష్, తెలుగులో పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు ఇవ్వటం జరిగిందని, విద్యార్థులకు చదువు చాలా ముఖ్యమైందని, గురువులపైన గౌరవభావం, దేవుని పట్ల భక్తి భావం ఉంటే తప్పకుండా జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. విద్యార్థులు గీతా పారాయణం చేయటంతో పాటు శ్లోకాల అర్థం తెలుసుకొని జీవితంలో అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపరాజు వెంకటరామయ్య, హైందవి అశోక్, గారపాటి రేణుక, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## వేదంతపురంలో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 21: రాష్ట్రమంతా అవినీతి మాయమైంది అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ పేర్కొన్నారు. మండలంలో వేదాంతపురం గ్రామంలో బాబు షూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రమంతా అవినీతిమయమైందని, అందుచేతే శాసనసభ్యులను మార్పు చేయడం జరుగుతుందని, కానీ అసలు మార్చవలసింది జగన్మోహన్ రెడ్డిని అని ప్రజలు నిర్ణయించుకున్నారని నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పన వెంకటేశ్వరరావు, బూత్ కమిటీ కన్వీనర్ నేదునూరు సుబ్బారాయుడు, షేక్ సుభాని, తెలుగు యువత తడికల నాని తదితరులు పాల్గొన్నారు.

## ఇటువంటి చట్టాలు మనుగడ సాగించవు



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏ.పి.ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రజా వ్యతిరేక చట్టం అని, ఇటువంటి చట్టాలు మనుగడ సాగించవని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాధరావు అన్నారు. ఎ.పి.లాండ్ టైటిల్ యాక్ట్ కు వ్యతిరేకంగా జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని గురునాధరావు సందర్శించి సంగీభావం ప్రకటించారు. ఈ రోజు దీక్షలో న్యాయవాదులు మాంద్రు. మోహనరావు, బాషా శ్యాంబాబు, రాయి వసంతారావు, బొడ్డు వాసు, ఓగిరాల సర్వేశ్వరరావు, పాల్గొన్నారు. ఈ రోజు దీక్షలకు పి.డి.ఎస్.యూ. విద్యార్థి సంఘ నాయకులు, పట్టణ ఫాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, తెలుగు దేశం నాయకులు రావూరి కృష్ణ, బొబ్బర రాజపాల్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, మద్దాల ప్రసాద్, హీరాహాకీం, ఏలూరి ఫణి కుమార్ తదితురులు పాల్గొన్నారు

## హోప్ మినిస్ట్రీస్ సేవలు అమోఘం



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త : హోప్ మినిస్ట్రీస్ ఫౌండర్ జాషువా గెడ్డం ఏసుక్రీస్తు సేవతో పాటు ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని జడ్పిటిసి సభ్యులు పొల్నాటి బాబ్జీ అన్నారు. శుక్రవారం టౌన్ హాల్ నందు హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రాజేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి బోర్లు వేసి ప్రజల దాహార్తి తీర్చిన ఘనత జాషువా కే దక్కుతుందన్నారు.ఆయన చేసే ప్రతీ మంచి కార్యక్రమంతో పాటు జర్నలిస్టుల కోసం ప్రతీ సంవత్సరం క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. సిఐ రాజేష్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు సమస్త మానవుల కోసం ఈ లోకంలో దైవ నరునిగా జన్మించి మానవాళి పాపాలను తీసి వేయడానికి ఈ లోకానికి వచ్చారని తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

చాట్రాయి, డిసెంబర్22, ప్రభాతవార్త : చాట్రాయిలో ఆర్ సిఎం చర్చి సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల చాట్రాయికి వచ్చిన నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్యకు చాట్రాయి మాజీ సర్పంచ్ కోట జోషి, తన మద్దతు దారులు అందరూ కలిసి ఎన్నో ఏళ్లుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకునేందుకు స్థలం ఉన్నప్పటికీ దాతల సహకారం లేకపోవడంతో నిర్మాణం చేసుకోలేకపోతున్నామని ఆర్థిక సహాయం చేయాలని వేడుకున్నారు. ఎంతోమంది నాయకులను నిర్మాణం కోసం వేడుకున్నామని ఒక్కరు కూడా కనికరించలేదని చెప్పారు. దీనిపై స్పందించిన రామకోటయ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవాలని దానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కమ్యూనిటీ హాల్ వద్ద బోరు వేసి చేతిపంపు ఏర్పాటు చేయాలని కోరగా ఆ పని కూడా పూర్తి చేసుకోవాలని చెప్పారు. దీనిలో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి పనులు ప్రారంభం గావించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నేతలు, కుటుంబ సభ్యులు, ఆర్.సి.యం చర్చి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి - ఐటీడీఏ పిఓ సూర్య తేజ



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతోపాటు అంతకంటే మెరుగ్గా క్రీడలో కూడా రాణించాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి ఎం సూర్య తేజ సూచించారు. శుక్రవారం మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న జోనల్ స్థాయి ఆటల పోటీల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఎవరైతే బాగా ఆడతారో వారు తెలివితేటల్లో, మానసికంగా చురుగ్గా ఉంటారన్నారు. విద్యార్థి దశలో క్రీడా స్ఫూర్తిని రగిలించాలని ఇందుకు వ్యాయామ ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. క్రీడల్లో రాణించడానికి విద్యార్థులకు కావలసిన అన్ని అవసరాలను తీర్చడానికి కె ఆర్ పురం, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏలు ఎప్పుడు ముందుంటాయని అన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థులందరినీ గురుకులం ఉపాధ్యాయులంతా తమ సొంత పిల్లల్లా భావించి భావి పౌరులకు తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులందరూ జోనల్ మీటుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ క్రీడల విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయులకు, స్థానిక ప్రిన్సిపాల్ డా.బి పెద్దిరాజుకు అభినందనలు తెలిపారు.

## 24వ తేదీన ఆడుదాం..ఆంధ్ర 3కె రన్ : కలెక్టర్

### -ఉత్సాహవంతులైన వారందరూ పాల్గొనాలి



ప్రభాతవార్త-ఏలూరు : ఆడుదాం..ఆంధ్ర టోర్నమెంట్ లో భాగంగా ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 6.30 గంటలకు ఏలూరులో ఆడుదాం-ఆంధ్ర 3కె రన్ నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఉదయ 6.30 గంటలకు వట్లూరు సర్ సిఆర్ రెడ్డి మహిళా కళాశాల సమీపంలోని హెచ్డిఎఫ్సి బ్యాంకు నుండి ఇండోర్ స్టేడియం వరకు 3కె రన్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉత్సాహవంతులు, జిల్లా అధికారులు,సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడుదాం..ఆంధ్ర 3కె రన్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు వేణుగోపాల స్వామి వారి ఆలయం లో ఉత్తర దర్శనం



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త:: జంగారెడ్డిగూడెం పట్టణంలో వేంచేసివున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానమునందు రేపు అనగా 23.12.2023 తేది స్థిరావారం ఉదయం గం.500 ల నుండి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటుచేయడమైనది. జంగారెడ్డిగూడెం పట్టణంలో వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయంలో రేపు ఉదయం గం.6.00 లనుండి 24.12.2023 తేది ఆదివారం ఉదయం గం.6.00 లవరకు అఖండ నామసంకీర్తన ఏకాహం భజన నిర్వహింపబడును. ఉదయం గం.11.00 లనుండి శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాల స్వామి వారు మరియు శ్రీ సీతారాముల వారు గ్రామోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహింపబడునని ఈ కార్యక్రమములో యావన్మంది భక్తులు పాల్గొనవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కొండలరావు తెలిపారు.

## వందనపు సాయి బాల పద్మ కు గణ సన్మానం



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వందనపు సాయి బాల పద్మను మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ మహిళా విభాగం అధ్యక్షురాలు పదవి వరించింది. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వర్తక వాణిజ్యవేతలు సాయి బాల పద్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిరణ వర్తక సంఘ అధ్యక్షులు ఉప్పల రవికుమార్, కార్యదర్శి కొల్లేపుర శ్రీ ఆనంద్, కోశాధికారి మాతురాజా లతోపాటు వివిధ వర్తక సంఘాలు ప్రతినిధులు ఏలూరి ఫణి కుమార్ కర్పూరం జనార్ధన్, దూబగుంట్ల బాపిరాజు, సొలస శ్రీనివాస్, కొనకల సురేష్ తదితరులు పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వందనపు సాయి బాలపద్మ మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు. సాయి బాల పద్మ సేవలు గుర్తించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎక్కడో ఒకచోట పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టాలని ఆశించారు. పలువురు స్థాయిలో పూలదండలతో ఆమెను ఘనంగాసత్కరించారు. 2014 నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే పద్మ కొన సాగరని, ఆమె భర్త వందనపు వెంకటేశ్వర ప్రోత్సాహంతో ఈ స్థితికి రావడం గర్వకారణంగా ఉందని వ్యాపారస్తులు ప్రశంసించారు, తనకు ఈ పదవి ఇవ్వడంపై సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని కి, ఎంపీ కోటగిరి శ్రీధర్ ఎమ్మెల్యే ఏలిజాకు, స్థానిక నాయకత్వానికి వందనపు సాయి బాల పద్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాపా ఆధ్వర్యంలో క్రిస్మస్ సరుకులు పంపిణీ



నూజివీడు, డిసెంబరు23 ప్రభాతవార్త: నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్, నియోజకవర్గ టిడిపి నాయకులు, రావిచెర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం క్రిస్మస్ సరుకులు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణుల అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఇంటికి 9 రకాల పచారి సరుకులను క్రిస్మస్ కానుకగా 500 కు పైగా అందించడం జరిగినది కాపా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ కాలం లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు క్రిస్మస్ సోదరులందరికీ ఈ సరుకులు పంపిణీ చేసే వారిని ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల క్రైస్తవ సోదరులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అందుకే తాము క్రైస్తవ సోదరులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మరీదు శివనగామణి సర్పంచ్ ముల్లంగి రాజారావు , మాజీ ఎంపీటీసీ లావు ప్రసాద్ , మరీదు చిన్నకేశవరావు, వెనిగళ్ల సాంబశివరావు , ఉపసర్పంచ్ ముల్లంగి మోషే , వార్డు సభ్యులు లావు మురళి మోహన్ , కంబంపాటి సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాట్రాయి సెంటర్లో అంగనవాడీలు మానవహారం

చాట్రాయి,డిసెంబర్ 22, ప్రభాతవార్త : అంగనవాడి వర్కర్లు, వెల్పర్లు గత 11 రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మె రోజుకో రకంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమ జీతాలను నెలకు 24 వేలకు పెంచాలని, మినీ సెంటర్లో ఉన్న కూడా ప్రధాన సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం నుండి ఎర్ర రంగు చీరలతో యూనిఫామ్ గా శిబిరానికి చేరుకుని నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చమని వేడుకుంటుంటే పెడచెవిన పెట్టటంపై అంగనవాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రలో తమ సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని తోడునీడగా ఉంటానని హామీ ఇచ్చారని వాటిని పరిష్కరించాలని కోరితే తమ కార్యాలయాల తాళాలు బద్దలు కొట్టి నిర్వహించాలనుకోవడం అమానుషమన్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చాట్రాయి సెంటర్ కు అంగనవాడి వర్కర్లు హెల్పర్లు తరలివచ్చి మానవహారం చేసి కొద్దిసేపు ట్రాఫిక్ నిర్బంధం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని వేడుకున్నారు.

## వెంకట్రాయపురం లో జాతీయ గణిత దినోత్సవం

అత్తిలి - డిసెంబర్ 22( ప్రభాత వార్త ):వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాల లో 'జాతీయ గణిత దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాల కృష్ణ ప్రసాద్ జాతీయ గణిత దినోత్సవ' ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. 20 వ శతాబ్దంలో ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులు శ్రీ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ , బ్రహ్మశ్రీ లక్కోజు సంజీవరాయ శర్మ ల జీవిత విశేషాలు, వారు గణితంలో కనబరిచిన ప్రతిభను వివరించారు. ఆర్యభట్టు, భాస్కరాచార్యుల తరువాత భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి రామానుజన్ అని, కేంబ్రిడ్జి యూనివర్శిటీ వారిచే గౌరవించబడ్డారని వివరించారు. మరొక తెలుగు గణితమేధావి లక్కోజు సంజీవరాయి శర్మ పుట్టుకతో అంధుడు అయనప్పటికీ గణితంలో విశేష ప్రతిభ కనబరిచారని, ప్రపంచంలో 6000 గణిత అవధానములు చేసిన ఏకైక వ్యక్తి అని, హ్యూమన్ కంప్యూటర్ గా పేరుపొందిన శకుంతలాదేవి మెచ్చుకున్న గణిత మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయని అమ్మాజీ, విద్యార్థులు , పి సి చైర్మన్ దుర్గాదేవి, జ్యోతి, లలిత, ప్రశాంతి, యల్లమిల్లి రమేష్, తాతపూడి వరప్రసాదరావు,బాబూరావు, త్రిమూర్తులు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర హామీ నిలబెట్టుకోవాలి




అత్తిలి - డిసెంబర్ 22( ప్రభాత వార్త ): ముఖ్యమంత్రి జగన్ నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా తెలంగాణా కన్నా ఆంధ్రా లో అంగన్వాడీలకు వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తాను అన్న హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలు డిమాండ్ చేసారు. అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీల సమ్మె కు సామజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షుడు పేరూరి మురళీ కుమార్ , రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి అంబేత్కర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు కర్రి ధర్మేంద్ర కౌలు రైతు సంఘ నాయకుడు కేతా గోపాలన్ పాల్గొన్నారు.

## అర్ధ అష్టోత్తర బంగారు పుష్పాలు బహుకరణ



అత్తిలి - డిసెంబర్ 22( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో గల మదన గోపాల స్వామి వారికీ దూసనపూడి గ్రామానికి చెందిన సవర కృష్ణమూర్తి దంపతులు 54 బంగారు పుష్పాలను బహుకరించారు. ఆలయ అర్చకుడు పెద్దింటి సత్యనారాయణాచార్యులు సంప్రోక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీధర్ దాత దంపతులను సత్కరించారు. కార్యక్రమములో ఆకుల బుల్లి నాగేశ్వరరావు సర్పంచ్ కసిరెడ్డి బాలాజీ , దేవస్థానం చైర్మన్ తోట వెంకటేశ్వరరావు , మాజీ చైర్మన్ ధనుమూరి తాతాజీ , ఆకుల పండుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



కామవరపుకోట, డిసెంబర్ 22, ప్రభాతవార్త.: జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలోని రావికంపాడు హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెచ్ఎం భీమరాజు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శ్రీనివాస రామానుజన్ భారతదేశంలో జన్మించడం మన దేశానికే గర్వకారణం అన్నారు. గణేశ శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకే కాదు ప్రజా ప్రతినిధులకు కూడా భద్రత కరువైంది





పెనుమంట్ర, డిసెంబర్-22, ప్రభాతవార్త: నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలకే కాదు ప్రజా ప్రతినిధులు కూడా భద్రత కరువైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆచంట సంత మార్కెట్లో బిజెపి నిరంకుశ పాలన వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ దేశ పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని దుయ్యబట్టారు. బిజెపి ఎంపి ఇచ్చిన సిఫార్సు లేఖ ఆధారంగా డిసెంబరు 13న లోక్‌సభ గ్యాలరీలోకి అగంతకులు సందర్శకులుగా ప్రవేశించారని తెలిపారు. పొగబాంబు వదిలి అలజడి రేపారని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై, పార్లమెంటులో భద్రతా వైఫల్యాలపై కేంద్ర హోంశాఖ మంత్రి ప్రకటన చేయాలని ఎంపిలు డిమాండ్ చేయడమే నేరంగా పరిగణించిన మోడీ సర్కార్ ఉభయ సభల నుండి ఎంపిలను బలవంతంగా గెంటివేసిందని తెలిపారు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. కేంద్రంలో బీ.జే.పి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై దేశ ప్రజలంతా ఐక్యంగా త్రిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వద్దిపర్తి అంజిబాబు, ఎస్ వి ఎన్ శర్మ, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, మోహన్ రావు, నాయకులు నెక్కంటి కృష్ణమూర్తి, తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, చదలవాడ చంటిబాబు, గంటి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ అన్ని కాలాల్లో గొప్ప గణిత శాస్త్రవేత్త



పెనుమంట్ర, డిసెంబర్-22, ప్రభాతవార్త: శ్రీనివాస రామానుజన్ అన్ని కాలాల్లో గొప్ప గణిత శాస్త్రవేత్త అని మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాల కరాస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానంద స్కూల్ నందు గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అన్ని కాలాలలోనూ గొప్ప గణిత శాస్త్రవేత్త అని, గణిత శాస్త్ర రంగానికి ఆయన చేసిన కృషికి ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. అతను రూపొందించిన సిద్ధాంతాలు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులచే అధ్యయనం చేయబడ్డాయన్నారు. అతని జీవిత కాలం యొక్క అతి కొద్ది సంవత్సరాలలో, అతను గణితశాస్త్రంలో కొన్ని అసాధారణమైన ఆవిష్కరణలు చేసారని తెలియజేసారు. అలాగే డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదమూడు సంవత్సరాల వయస్సులో, రామానుజన్ తన దృష్టిని రేఖాగణిత మరియు అంక గణిత శ్రేణుల మొత్తంపై కేంద్రీకరించాడు మరియు 1902లో వర్గ సమీకరణాలను పరిష్కరించడానికి ఒక పద్ధతిని సృష్టించాడు. ఆయిలర్ యొక్క స్థిరాంకాన్ని కూడా అన్వేషించాడని తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థులకు గణిత శాస్త్రం నందు క్విజ్, వ్యాసరచన పోటీలతో పాటు గణితం నందు అనేక రకాలైన చిక్కు ప్రశ్నలతో ఆటలు ఆడించారు. స్కూల్ నందు విద్యార్థులకు గణితశాస్త్రం నందు పోటీలు నిర్వహించిన గణిత ఉపాధ్యాయులు వి. ఎల్. లక్ష్మీ సుందరి, యస్వంత్ లను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిచ్. తులసీ, రాజేశ్వరి, ప్రభాకర్, సత్యహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ కూరగాయలనే వాడాలి...

### జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమారి పిలుపు...



ఉండి. డిసెంబర్22. ప్రభాత వార్త : ప్రజలందరూ పకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయుల్ని వినియోగించుకుని అందరు ఆరోగ్యం కాపాడుకోవాలని పకృతి వ్యవసాయ జిల్లా అధ్యక్షులు స్టేట్ డైరెక్టర్ అరుణ్ కుమారి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎన్ఆర్పి అగ్రహారం గ్రామంలో డివిజన్ సమావేశం అంగర శ్రీను అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అరుణకుమారి హాజరై మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎన్నో మేలు లు జరుగుతాయి అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆరోగ్యానికి మంచిదని సూచించారు. ప్రకృతి కూరగాయల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఆరోగ్యానికి ప్రకృతి కూరగాయలు ఎంతో మేలు చేస్తాయని వివరించారు. అరుణ కుమారి తన అనుభవాలను డివిజన్ సభ్యులతో పంచుకున్నారు. ఐసిడిఎస్ ఏ. పి. ఎం . శేష వేణి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ గురించి వివరించారు. సామూహిక జీవామృతం ఎలా తయారు చేయాలి అనే అంశంపై సభ్యులకు కోలంకృషంగా వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మహేష్, ఎం.,ష్టీ .రెడ్డి రమణమ్మ, మండల ఇన్చార్జులు మొగ్గ దుర్గ, ఐ సి ఆర్ పిఎస్ కళ్యాణి ,సుగుణ, విజయలక్ష్మి, గణేష్, సత్యనారాయణ, కనకారావు, రమాదేవి, సూర్య కుమారి, శివ పార్వతి, అంగర శ్రీను ,శ్రావణ దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతగల సంతృప్తికరమైన పరిష్కారం అందించాలి..

### జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి. మండలంలో పలు



ముదినేపల్లి : డిశంబరు, 22( ప్రభాతవార్త). జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన, నాణ్యమైన పరిష్కారం అర్జీదారులకు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏలూరు జిల్లా ముదినేపల్లి లోని వి కన్వెన్షన్ కల్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించార. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారి సమస్యలను సంతృప్తికరంగాను, నాణ్యతగాను ఉండేలాగా ఎండార్స్ మెంట్ ఇవ్వాలని దీనికి సంబంధించిన ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు.మండలంలో కొన్ని గ్రామాల్లో సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వీటిలో ముఖ్యంగా శానిటేషన్, రైతుభరోసా, ఫిషరీష్, ఉపాధిహామీ పథకం, సివిల్ సప్లైయిస్, పోలీస్, సర్వే, చెరువులు, తదితర సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని అర్జీలను క్షుణంగా పరిశీలించి అర్జీదారునికి సంతృప్తికరమైన ఎండార్స్ మెంట్ ఇవ్వడం ద్వారా సమస్య పరిష్కారం జరుగుతుందని రీఓపెన్ రాకుండా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు సమస్య పరిష్కారంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జెసి అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు రెవిన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు, సర్వే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తడిసిన ధాన్యం కొనుగోలు, తదితరులకు సంబంధించి 66అర్జీలు వచ్చాయని జెసి తెలిపారు.

**అందిన అర్జీలలో కొన్ని....**

ముదినేపల్లికి చెందిన లలితారాణి ఇంటి స్థలం ఇప్పించమని అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం వాడవల్లి గ్రామానికి కి చెందిన రామారావు తమ గ్రామంలో ఉన్న చెరువు వెనుక రోడ్డుకు కరెంటు స్థంభం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన దుర్గాబాబు తమ తల్లి ప్రమాదవశాత్తు కాలు విరిగిపోయిన కారణంగా వికలాంగుల పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు.

## వినూత్న రీతిలో గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు...



ఉండి. డిసెంబర్22. ప్రభాత వార్త: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంగన్వాడీలు విమర్శించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం 11వ రోజుకు చేరుకున్నాయి . అంగన్వాడీలు తమ చంటి పిల్లలను సైతం దీక్షా శిబిరాన్ని కి తీసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. వినూత్న రీతిలో అంగన్వాడీలందరూ గడ్డి తింటూ రాష్ట్ర ప్రభుత్వం తమ నోటితో గడ్డి తినిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద 216 జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎం. చైతన్య, సిహెచ్. కుసుమ, గడి కుసుమ, మేరీ, స్వర్ణకుమారి, ఝాన్సీ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమే డిమాండ్లు పరిష్కరించటంలో నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు 26000 వేతనం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చి మాట తప్పడని ఎద్దేవ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అంగన్వాడీలు సత్తా ఏమిటో జగన్మోహన్ రెడ్డికి చూపిస్తామని అంగన్వాడీలు హెచ్చరించారు. రోజుల తరబడి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం సలించకపోవడం దారుణం అన్నారు. జగన్మోహన్ రెడ్డి అన్నం తినే నోటికి గడ్డి తినిపిస్తున్నాడని విమర్శించారు. చాలీచాలని జీతంతో అంగనవాడి కుటుంబాలు ఏ విధంగా జీవించాలో చెప్పాలని ప్రశ్నించారు. ఏరు దాటకముందు ఏరుమల్లె ఏరి దాటితే బోడి మల్లయ్య అనే సందంగా పాదయాత్రలో హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత కళ్ళు నెత్తికెక్కా య ని విమర్శించారు. అధికార మదంతో అంగనవాడి కేంద్రాలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వానికి తన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## జనావాసాల మధ్య గ్యాస్ కంపెనీ గోడౌన్ ను తొలగించాలి.....

### సిపిఐ జిల్లా కార్యదర్శి, కోణాల భీమారావు డిమాండ్..



ఉండి, డిసెంబర్22 ప్రభాతవార్త. ఉండి గ్రామంలో భావానిపేటలో గల యానాదుల కాలనీలో జనావాసాల మధ్య ఉన్న శంకర్ సాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గొ డౌన్ ను తొలగించి వేరే చోటకు మార్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వ అధికారుల ను డిమాండ్ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ధర్నాలో భీమారావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ము పు వాటిల్లి ప్రాణాంతకంగా మారిన గ్యాస్ గోడౌన్ తొలగింపునకు అధికారు లు ముందుకు రాకక పోగా అసలు పట్టించుకోవడం లేదన్నారు .ఆ ప్రాంతంలో ఉన్న యానాదులు, ఎస్టీలకు, వారి పిల్లలకు ఇది చాలా ప్రాణాంతకంగా మారిందని దీనిపై గతంలో అనేక రకాలు స్థానిక అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఆయన అన్నారు.

## ఆడుదాం ఆంధ్రకు అన్ని చర్యలు తీసుకోవాలి

### సంభంధిత అధికారులతో జె సి రామ్ సుందరెడ్డి



భీమవరం డిసెంబరు 22 ప్రభాతవార్త :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శుక్రవారం ఆడుదాం ఆంధ్ర, రీ సర్వే, అసైన్డ్ ఫ్రీ హోల్డ్ భూములు, ప్రొక్యూర్మెంట్ తదితర అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయడానికి సంబందిత అధికారయంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. పలు గ్రామాలలో ఇంకా వివిధ క్రీడలకు సంబంధించి ఆట బృందాలను ఏర్పాటు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కచ్చితంగా ఆడదాం ఆంధ్ర లో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో ఆటలు ప్రారంభించాలని ఆయన అన్నారు. క్రీడల పై ఆసక్తితో రిజిస్టర్ అయిన క్రీడాకారులను ఏ ఒక్కరిని వదలకుండా బృందాలుగా ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వల్ల పరిధిలో ఉన్న సచివాలయాలు, క్రీడలకు ఆధారంగా షెడ్యూల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి శివరామ ప్రసాదు, డియస్ వో యన్ సరోజ, జిల్లా సర్వే అధికారి కె జాషువా, డియల్డివో ఏ వి అప్పారావు, జిల్లా స్పోర్ట్స్ అధికారి డా.యం దుర్గా రావు, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పారావు, జిల్లా కలెక్టరేటు ల్యాండు సూపర్డెంటు సిహెచ్ రవికుమార్, ఏయస్ వో యం రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఎలకు న్యాయం చేయాలి



పోడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త: ప్రభుత్వం విఆర్ఎ లకు న్యాయం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం విఆర్ఎ సమస్యల పై పోడూరు తహశీల్దార్ ఆర్. వి కృష్ణరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పే-స్కెలు విధంగా పెంచాలని అయన అన్నారు . అలాగే విఆర్ఎ లకు ప్రమోషన్ కల్పించాలని కోరారు. 2018 సంవత్సరం నుండి రావలసిన డీఏ లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు మరియు గ్రామ రెవిన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### హాకీటీమ్ లోఎంపికైన కె జి ఆర్ ఎల్ విద్యార్థిని పార్థసాయి



భీమవరం డిసెంబర్ 22ప్రభాతవార్త : నన్నయ యూనివర్సిటీ పరిధిలో జరిగిన హాకీ టీమ్ సెలక్షన్స్ లో కే.జీ.ఆర్.ఎల్ విద్యార్థి కె . పార్థసాయి ఎంపికైన్ది. భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, ,కార్యదర్శి మెంటే రామ్మోహనరావు, కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెంటే హరనాథ్ బాబు విద్యార్థిని పార్థసాయి ని అభినందించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఇంటి.శ్రీరామ చంద్రమూర్తి , పి.జి డైరెక్టర్ డాక్టర్.తోట రామ్మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ షేక్ రహీమ్, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ విద్యార్థి ఈనెల 24 నుండి 30 వరకు చెన్నై లోని తిరుచిరాపల్లి భారతీదాసన్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీలలో పాల్గొంటున్నారని పిడి షేక్ రహీమ్ తెలిపారు.

## పోడూరులో అంగన్వాడీల రాస్తారోకో



పోడూరు, డిసెంబర్ 22, ప్రభాత వార్త : ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గత 10రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై అంగన్వాడీలు సమ్మెను ఉధృతం చేశారు. శుక్రవారం పోడూరు సమ్మె శిబిరం నుండి ర్యాలీ నిర్వహించి మానవహారం చేసారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, మండలం సీఐటీయూ కార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 2019లోనే జీతాలు పెంచేసేమని అబద్ధపు ప్రచారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రాస్తారోకో కార్యక్రమంలో తమ సమస్యలను వివరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఉమాదేవి, కుమారి, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాచార్యులు కి అభినందనలు



గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 22: ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు తాడేపల్లిగూడెంలో డిసెంబర్ 16, 17 తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ కళా ఉత్సవాలలో అయిదు వరల్డ్ రికార్డ్స్ లో పేరు సాధించిన గణపవరం గ్రామానికి చెందిన అన్నపూర్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యండపల్లి పాండురంగాచార్యులు ను పలువురు అభినందించారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్థవరం రాము), జడ్పిటిసి సభ్యులు దేవవరం సోమలక్ష్మి, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, వర్తక సంఘం అధ్యక్షులు రుద్రరాజు వెంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వివిఎస్ రాజు), అన్నపూర్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ సిహెచ్ శ్రీనివాస్, తెన్నేటి మాస్టారు, తదితరులు ఆయనను అభినందించారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి వేడుక



చింతలపూడి ప్రభాకర్ డిసెంబర్ 22: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. పి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికే రాజు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవనిగడ్డ భౌతిక శాస్త్ర అధిపతి డా. పి శ్రీ బేబి సాంధ్య శ్రీ మాట్లాడుతూ జి. హార్డీ కారు నెంబర్ 1729 ని (12) క్యూబ్ం(1) క్యూబ్ మరియు (10) క్యూబ్ం(9)క్యూబ్ గా చెప్పి దాంట్లో ఉన్న ఫ్యాన్సీ నెంబర్ గురించి శ్రీనివాస రామానుజన్ చెప్పిన విధానాన్ని, అతని గొప్పతనాన్ని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఎన్. జే .కే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గణిత శాస్త్ర విశిష్టతను తెలియజేశారు. గణిత శాస్త్ర శాఖధిపతి డా. డి దేవానందం మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి గణితం అనే నినాదంగా తీసుకున్నారని తెలియజేశారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.సయ్యద్ మీర్ హాశిం మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డా.ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బాల్యం, జీవితం, ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సబ్ జైలును సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి సి. మధు.



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్22...... సబ్ జైలు. జడ్జి మధు బాబు ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి వారు సబ్ జైలు ను శుక్రవారంసందర్శించి ముద్దాయిల కేసు వివరాలు అడిగి తెలుసుకుని ఎవరైనా న్యాయ వాదిని పెట్టుకునే స్తోమత లేకపోతే అలాంటి వారికి ఉచిత న్యాయవాదిని వారి తరపున ఏర్పాటు చేస్తారని తెలుపుతూ ముద్దాయిలకు అందుచున్న ఆహార, వసతి, వైద్య లను గురించి అడిగి తెలుసుకుని, చెడు పనులు చేసి జైలుకు రావద్దని, కష్టపడి పని చేసుకుని బ్రతకాలని తెలియ చేశారు, ఇందులో జైలు సూపరింటెండెంట్ గోలి వెంకటేశ్వర రావు, ప్యానల్ న్యాయవాది భుల్ల ఏసు పాదం, పార లీగల్ వాలంటీర్ అక్బర్ అలీ పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చాలి

### బిజెపి నాయకురాలు వెంకటలక్ష్మి





జీలుగుమిల్లి-ప్రభాతవార్త : అంగన్వాడీల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో జరుగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అంగన్వాడీలకు ఇస్తున్న గ్యాస్ ను ప్రభుత్వమే భరించాలని, అంగన్వాడీలకు రావలసిన రావలసిన అన్ని బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల చేపట్టే సమ్మెకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని వెంకటలక్ష్మి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, రేపాక గోపాలం, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొండపాడు దత్తాశ్రమం నుండి ఏలూరు ఆలయాలకు

### శ్రీరామపూజా అక్షతల పవిత్ర కలశాలు



ప్రభాతవార్త-ఏలూరు : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏలూరు దొండపాడు శ్రీ దత్తాశ్రమంలో భక్తిశ్రద్ధలతో పవిత్ర శ్రీరామ జయ మహామంత్ర జపనామా స్వరణ మధ్య అయోధ్య నుండి వచ్చిన శ్రీరామపూజా అక్షతల పవిత్ర కలశ స్పర్శ కార్యక్రమం మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఏలూరులోని వివిధ ఆలయాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆలయ కమిటీ సభ్యులతోపాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతులు అక్షతల పవిత్ర కలశల స్పర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏలూరు టౌన్ పరిధిలోని వివిధ ఆలయాల నుండి వచ్చిన ఆలయ కమిటీలకు శ్రీరాముని వారికి అభిషేకించిన అక్షతలతో ఉన్న పవిత్ర కలశలను అందజేయటం జరిగిందని, పవిత్ర అక్షతల కలశలను ఆయా ఆలయాల్లో భద్రపరిచి జనవరి ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి కుటుంబానికి పవిత్ర అక్షంతలు, శ్రీరామ మందిర నిర్మాణ నమూనా, విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను కూడా అందించడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.చక్రధర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మైలవరపు వెంకట లక్ష్మీ నరసింహం, వివిధ ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీని నిక్షిప్తం చేసేందుకు కళాశాల స్థాయిలో బిగ్ సర్వర్స్ ఏర్పాటు కావాలి



భీమవరం డిసెంబర్ 22 ప్రభాతవార్త ప్రపంచంలో ఎంతో విలువైన సమాచారం అందుబాటులోకి వస్తుందని దాన్ని భవిష్యత్తు పరిశోధనలకు ఉపయోగించుకునేందుకు బిగ్ సర్వర్స్ ద్వారా సమాచారాన్ని నిక్షిప్తం చేయాలని ఐఐటీ ఖర్గపూర్ సి ఎస్ ఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ బట్టాచార్య సూచించారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అల్గరిథమ్స్ ఇన్ అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ( ఐ సి ఏ ఏ ఏ ఐ-2023) పేరిట మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. తాడేపల్లిగూడెం ఏపీ నిట్ సి ఎస్ ఈ హెడ్ డాక్టర్ కె హిమబిందు జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బట్టచార్య మాట్లాడుతూ అందుబాటులోకి వస్తున్న సమాచారం భవిష్యత్తులో దానికి పెరుగుతున్న డిమాండ్ కారణంగా ధర నిర్ణయిస్తే పరిశోధకులకు చాలా ఇబ్బంది ఎదురవుతుందన్నారు. అందువల్లే కళాశాల స్థాయిలో బిగ్ సర్వర్స్ ద్వారా సమాచారాన్నిక్షిప్తం చేస్తే పరిశోధకులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని ఆయన సూచన చేశారు. ఏపీ నిట్ తాడేపల్లిగూడెం సి ఎస్ ఈ హెడ్ డాక్టర్ కే హిమబిందు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో భాష తర్జుమాకు సంబంధించి స్పష్టమైన సమాచారం అందించే స్థాయిలో పరిశోధనలు జరపాలని ఆమె విద్యార్థులకు సూచించారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో రష్యన్ భాషను ఇంగ్లీషులోకి తర్జుమా చేసుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. ఇతర దేశాలకు చెందిన నిపుణులు ఏ భాషలో మాట్లాడుతున్నప్పటికీ మాతృభాషలో దానిని వినే విధంగా పరిశోధనలు రావాలని ఆమె సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ భవిష్యత్తులో కోరు గ్రూపులు ,కంప్యూటర్స్ ఐటి రంగాల మిళితంతోనే పరిశోధనలు బయటకు రానున్నాయని అందుకు తగిన విధంగా విద్యార్థులు ఇప్పటి నుంచే మల్టీ డిస్ప్లేనరీ కోర్సెస్ పై అధ్యయనం చేయాలని సూచించారు.

# స్వర్గలోక ప్రాప్తిని ప్రసాదించే వైకుంఠ ఏకాదశి



**మనకు ఏడాది సమయం దేవతలకు ఒక్క రోజుతో సమానం. మనకు 6 నెలలు దేవతలకు పగలు, మరో ఆరు నెలలు రాత్రి, అంటే దక్షిణాయనం అంతా దేవతలకు ఉత్తరాయణం అంతా పగలుగా చెబుతుంటారు. ఈ విధంగా వైకుంఠ ఏకాదశి రోజున దేవతలకు రాత్రి సమయం ముగుస్తుంది.** మహావిష్ణువు నిద్ర నుంచి లేచి వైకుంఠ ద్వారం, స్వర్గ ద్వారాలు కూడా తెరుచుకున్న రోజు కూడా ఇదే. అలాగే ఇలాంటి ఏకాదశిలు సంవత్సరానికి 24 వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే సుద్ద ఏకాదశిని వైకుంఠ ఏకాదశి కోటి ఏకాదశి మోక్ష ఏకాదశి, స్వర్గ ఏకాదశి, ఉత్తరద్వార దర్శన ఏకాదశి అని అనేక పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సులోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ఈ ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనం మీద మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చింది. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల కూడా దీనిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజున శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు భగవద్గీతను అర్జునుడికి ఇదే రోజున ఉపదేశించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున ప్రతి దేవాలయంలో ఉత్తరం వైపున ఉన్న ద్వారం నుంచి ప్రవేశం కల్పిస్తారు. కాబట్టి ' ఉత్తర దర్శన ఏకాదశి' అని కూడా పిలుస్తారు. ఇంకా ఇలా దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదని మోక్షదాయకమే అని వేదహక్కు. అందుకే దీనికి 'మోక్షద ఏకాదశి' అని కూడా పేరు వచ్చింది. అలాగే ఈ రోజున భక్తి ప్రపత్తులతో స్వామిని దర్శించుకున్న వారికి నేరుగా స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది. కాబట్టి దీనిని స్వర్గఏకాదశి అని కూడా పిలుస్తారు.

పురాణాల ప్రకారం పూర్వకాలం 'ముర' అనే రాక్షసుడు ఉండేవాడు. శ్రీ మహావిష్ణువు నుంచి రూపాన్ని సంతరించుకున్న ఈ రాక్షసుడు దేవతలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుండేవాడు. ఈ రాక్షసుడు దురాగతాలను భరించలేక దేవతలందరూ కలిసి శ్రీమహావిష్ణువు వద్దకు వెళ్లి 'స్వామి మేము ఆ రాక్షసుడి అకృత్యాలను భరించలేకపోతున్నాము. అలాగని మీరు ప్రసాదించిన రూపం సంతరించుకున్న వాడు కావడంతో మేము ఆ రాక్షసుడిని ఏమీ చేయలేకపోతున్నాం. అని తమ బాధని విష్ణువుకు విన్నవించుకున్నారు. ఇలా దేవతామూర్తులు పడుతున్న బాధలు విని కించిత్ బాధపడ్డాడు. విష్ణు భగవానుడు ఎలాగైనా మురుడిని సంహరించాలని అనుకుంటాడు. తాను మురుడికి ప్రసాదించిన శక్తులు కారణంగా మురిడిని సంహరించడం అంత తేలిక కాదు అని గ్రహించాడు. విష్ణువు ప్రత్యేక అస్త్రంతో అతని సంహరించాలని అనుకొని బదరిక శ్రమంలోని హైమావతి గుహలోకి వెడతాడు. ఆ గుహలో అస్త్రాన్ని పొందేందుకు తగిన పథకం సిద్ధం చేస్తుంటాడు. ఈ విషయం తెలుసుకున్న రాక్షసుడు విష్ణువును సంహరించాలని హైమావతి గుహలోకి ప్రవేశిస్తాడు. లోపలికి వచ్చి దాడి చేయబోయే సమయానికి శ్రీ మహావిష్ణువు శరీరం నుంచి ఒక స్త్రీ శక్తి ప్రత్యేక్షమై తన కంటి చూపుతోనే



మురుడిని సంహరిస్తుంది.

ఈ దృశ్యం మొత్తాన్ని తన అంతరంగంతో గమనించిన విష్ణువు నీకు ఏం వరం కావాలో కోరుకోమని స్త్రీని అడుగుతాడు. 'స్వామి నాకు ఏకాదశి అనే పేరుతో పాటు, సంవత్సరంలోని 24 ఏకాదశుల్లో ఈ రోజుని అత్యంత శక్తివంతమైన సుదినంగా చేసి అనుగ్రహించమని వేడుకుంటుంది ఆ స్త్రీ. ' నీ కోరిక నెరవేరే విధంగా ధనుర్మాస శుక్ల ఏకాదశి నాడు నేనే స్వయంగా వెళ్లి భక్తజన కోటిని సందర్శించి నియమ నిష్ఠలతో ఉపవాసం చేసి నన్ను పూజించిన వారికి వైకుంఠ ప్రాప్తి తప్పక కలుగుతుందని అభయమిస్తాను అంటాడు అందుకు ఎంతో సంతోషించి ఆ స్త్రీ శక్తి స్వామిలో ఐక్యమైపోతుంది. శనివారం మహా విష్ణువుకు ఎంతో ప్రీతికరమైన రోజు. ఈ సంవత్సరం ముక్కోటి ఏకాదశి ఈ రోజు అంటే శనివారం రోజున వచ్చింది. ఇలాంటి రోజున ముక్కోటి ఏకాదశి రావడం వల్ల సర్వ శుభాలను ఇస్తుంది. ఈ రోజున నియమనిష్ఠలతో పూజలు చేసే వారికి పుణ్యఫలాలతోపాటు కార్యసిద్ధి చేకూరుతుంది. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో 21 రోజుల పాటు జరుగుతాయి. దీనిలో మొదటి భాగాన్ని ఉదయం పూజ అంటే 'పాగల్‌పట్టు' అని, రెండవ భాగాన్ని రాత్రిపూజ అంటే 'ఇరపట్టు' అని పిలుస్తారు. విష్ణుమూర్తి అవతారమైన రంగనాథ స్వామిని ఈ రోజు వజ్రాలతో చేసిన వస్త్రాలతో అలంకరించి వెయ్యి స్తంభాల ప్రాంగణంలోని వైకుంఠ ద్వారం నుంచి తీసుకువచ్చి అక్కడ భక్తుల దర్శనార్థం ఉంచుతారు. ఆలయానికి అనుకొని ఉన్న వైకుంఠ ద్వారాన్ని తెరచి ఉంచుతారు. ఈ ద్వారం గుండా వెడితే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. అలాగే తిరుపతిలని వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కూడా వైకుంఠ ద్వార దర్శనం ఉంటుంది. ఏకాదశి ముందు రోజు అంటే దశమినాటి రాత్రి ఏకాంత సేవ అనంతరం బంగారు వాకిలి మూసివేస్తారు. ఏకాదశి తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుపెట్టి మరుసటి రోజు ద్వాదశి రాత్రి ఏకాంత సేవ వరకు శ్రీవారి గర్భాలయానికి ఆనుకుని వైకుంఠ ద్వారాన్ని తెరచి ఉంచుతారు. భక్తులు విశేషంగా వచ్చి ఈ ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ఫలాలు పొందుతారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసముండి నియమ నిష్ఠలతో వ్రతమాచరించిన వారికి సర్వ శుభాలు కలిగి వైకుంఠ ప్రాప్తి లభిస్తుంది. ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానమాచరించాలి. తెలుపు పట్టు వస్త్రాలు ధరించాలి. పూజా మందిరాన్ని ఇంటిని శుభ్రం చేసుకోవాలి. పూజా మందిరం దగ్గర రంగవల్లులతో అలంకరించాలి. పూజా మందిరంలో విష్ణుమూర్తిని, వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమలను ఉంచి అలంకరిస్తారు. పసుపు అక్షితలు, తులసి దళాలు, తామర పువ్వులు, నైవేద్యానికి పాయసం, రవ్వ లడ్డు, పండ్లు సిద్ధం చేసుకుంటారు. జాజిపూలతో పూజ చేస్తే చాలా మంచిది. గోవింద నామాలు చదువుతూ తులసి దళాలతో పూజించాలి. మట్టి ప్రవిదలో కానీ పిండి ప్రమిదలో కానీ దీపారాధన చేయాలి. ఈ రోజు ఉపవాసం ఉన్నవారు బియ్యంతో చేసిన పదార్థాలు తినకూడదు. ఈ ముక్కోటి లేదా వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం ఉంటే 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్లే. ఈ రోజు 'ముర' అనే రాక్షసుడు బియ్యంలో నివాసం ఉంటాడు. అందువల్ల బియ్యంతో చేసిన పదార్థాలు కాకుండా పళ్ళు, పాలు, గోధుమ రవ్వతో చేసిన పదార్థాలు తీసుకుంటే మంచిది. అలాగే దేవాలయానికి వెళ్లి వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే అన్నింట శుభపరిణామాలే ఉంటాయి. ఈ రోజు రాత్రికి జాగారణ చేస్తూ 'ఓం నమో నారాయణాయ' అని జపిస్తుంటే విష్ణుమూర్తి అనుగ్రహం తప్పక లభిస్తుంది. ఇలా ఏకాదశి రోజు వ్రతమాచరించి మరుసటి రోజు ఉదయం తలస్నానం చేసి పూజాధి కార్యక్రమాలు పూర్తిచేసి పిండి వంటలతో నివేదన చేయాలి. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుని వచ్చి ద్వాదశ తిథి వచ్చాక భోజన కార్యక్రమంతో వ్రత దీక్షని విరమించాలి. ఇలా ముక్కోటి ఏకాదశి రోజున పూజా, జపం ధ్యానం , ఉపవాసం మొదలైన సాధనల ద్వారా మనసు మాధవునిపై లగ్నం చేస్తూ వ్రతమాచరిస్తే ప్రతి ఒక్కరు జ్ఞానవంతులు అవుతారు. ఫ్రెండ్స్ అందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# 7వ పాశురం

## తిరుప్పావై



కీశుకీశెన్ఱెంగుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్‌ప్పెణ్ణే !
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప కైపేర్తు,
వాశనఱుంగుళల్ అయ్‌చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్! నారాయణన్ మూర్తి,
కేశవన్పైప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్

**భావం:** 'పేయ్‌ప్పెణ్ణే' అంటే పిచ్చి పిల్లా! అని అర్థం మిగిలిన భగవద్భక్తులతో కలువకుండా ఒంటరిగా భగవంతుని అనుభవించుటయే పిచ్చితనం. గోపిక అట్టి పరిస్థితిలో ఉన్నది. కనుక అది తగదు. అందరితో కలుపుమని పిలుస్తుంది ఆండాళ్. చాలామందిని చూస్తుంటాం. భగవంతుని అనుగ్రహమంతా తమపైనే పడిపోవాలని తమకొక్కరికే బోలెడంత భక్తి ఉన్నట్లు, పక్కనున్న వారందరినీ తోసేస్తుంటారు. అది తప్పు. ఇంకా కొందరు ఆచార్యుల వద్ద అందరి గురించి ఏదో ఒక విధంగా చెడు మాటలు చెప్పి వారు మనకొక్కరికే సొంతం అయిపోవాలనీ ఆలోచిస్తుంటారు. ఇలా చేసే వాళ్లంతా పిచ్చివాళ్లే. ఇంకా పైగా బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే అండాళ్‌కు బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే ఆండాళ్‌కు ఇష్టముంటుందా!

**ఫలం:** జ్ఞానంతో కూడిన భక్తి ❑

## చెలి చిట్కా



నోటిపూతతో బాధపడుతున్నప్పుడు.. దానిమ్మ గింజలకు కాస్త చక్కెర కలుపుకొని తింటూ, నోట్లో చప్పరిస్తూ ఉంటే ఆ సమస్య తగ్గుతుంది. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో రికెట్స్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల్లో రికెట్స్ దీన్నే దొడ్డి కాళ్ల వ్యాధి, రాచైటిస్, ఇంగ్లీష్ డిసీజ్ అని అంటారు. రికెట్స్ రికెన్ అనే ఆంగ్ల పదం నుండి, రాచైటిస్ రాచిటస్ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దీన్ని ఒకటవ శతాబ్దంలో సోరనియస్ ఆఫ్ ఎఫెసస్ అనే గ్రీకు ఫిజిషియన్ మొదట గుర్తించడమైంది. 1857లో జాన్ స్నో ఈ వ్యాధికి రికెట్స్ అని పేరు పెట్టడమైంది.

ఇది పిల్లల్లో వచ్చే ఎముకలు, కీళ్ళ వ్యాధి, ముఖ్యంగా 6-36 నెలల పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. ఇది ఆసియా ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా, అభివృద్ధి చెందిన యూరోప్ దేశాల్లో తక్కువగా కనిపిస్తుంది. ఇండియాలో ప్రతి సంవత్సరం 5వేల కేసుల్ని గుర్తించడమైంది. ఇది విటమిన్ డి లోపం వల్ల, ఎముకల ఎదుగుదలకు అవసరమైన కాల్షియం., ఫాస్పరస్ మినరల్స్ లోపం వల్ల వస్తుంది. ఇది పిల్లల్లో పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధిగా పరిగణిస్తారు.

**కారణాలు :** పిల్లల చర్మానికి సూర్యకాంతి సరిగా అందకపోవడం, ఊబకాయం, పగలు ఇంట్లో ఎక్కువగా ఉండేవారు, తల్లిపాలు ఎక్కువ రోజులు త్రాగే పిల్లలు పాలలో విటమిన్ డి ఉండదు. కిడ్నీ, కాలేయం, ఫిట్స్ హెచ్‌ఐవికి వాడే మందుల వల్ల నెలలు నిండకుండా పుట్టేవారిలో, పొగమంచు, శీతల ప్రాంతాల్లో నివశించే పిల్లల్లో విటమిన్ డి లోపం వల్ల రికెట్స్ వస్తుంది. ఆహారంలో కాల్షియం, ఫాస్పరస్ లేకపోవడం ముఖ్యంగా శాఖాహారుల్లో, సీలియాక్ డిసీజ్, ఐబిఎస్ సిస్టిక్ ఫ్రైబ్రోసిస్, కిడ్నీ ప్రాబ్లమ్స్, లాక్టోజ్ ఇంటాలరెన్స్ అల్సరేటివ్ కలైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులున్నప్పుడు మెటబాలిజమ్ లోపం, అరుగుదల లోపం ఉన్నప్పుడు ఈ వ్యాధి రావడాన్ని అక్వైర్డ్ లేదా న్యూట్రిషనల్ రికెట్స్ (89%) అంటారు. కాల్షియం లోపం వల్ల వచ్చే ఈ వ్యాధిని కాల్సిఫినిక్ రికెట్స్ అంటారు. ఫాస్పరస్ లోపం వల్ల వచ్చే ఈ వ్యాధిని ఫాస్ఫోపెనిక్ రికెట్స్ అని అంటారు. అరుదుగా జెనిటిక్ కారణాల వల్ల , వంశపారం పర్యంగా తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు కాల్షియం లోపం వున్నప్పుడు పుట్టుకతో రికెట్స్ రావడాన్ని ఇన్‌హెరిటెడ్ లేదా కంజెనిటల్ రికెట్స్ అని అంటారు.



**వ్యాధి లక్షణాలు :** పిల్లలు ఎదుగుదల తక్కువగా ఉండడం వల్ల పొట్టిగా ఉంటారు. దంతాలు, నడక రావడం అలస్యంగా ఉంటుంది. దంతాలు వచ్చిన ఎనామిల్ లేకపోవడం, పుచ్చిపోవడం ఉంటుంది. కాళ్ళు వంగిపోయి ఉండడం వల్ల నడకలో తేడా ఉంటుంది. కాళ్ళు వంగిపోయి ఉండడం వల్ల నడకలో తేడా ఉంటుంది. వెన్నెముక, పెల్విస్, కాళ్లల్లో నొప్పులు, ముట్టుకరన్న బాధగా ఉండి తిమ్మిర్లు ఉంటాయి. మోటార్ నర్వ్ స్కిల్స్ తక్కువగా ఉంటాయి. కండరాలు బలహీనత వల్ల పటుత్వం లేక పడిపోతుంటారు. దొడ్డి కాళ్ళు, మడిమలు, మణికట్టు పెద్దగా మందంగా ఉంటాయి. ఛాతీ ముందుకు పొడుచుకొని రావడం వల్ల దీన్ని పిజియన్ చెస్ట్ అంటారు. ప్రక్క టెముకల్లో వాపు, నొప్పి, ఉంటుంది . నిద్రా సమస్యలు అజీర్తి, విరేచనాలు లేదా మలబద్దకంతో కాలేయ సమస్యలు, పొట్ట ఉబ్బరం, తలనొప్పి, నరాల సమస్యలు వంటి వ్యాధి లక్షనాలుంటాయి.

**రిస్క్ :** నల్లజాతి పిల్లలు, గర్భిణీ స్త్రీల, శాఖాహారులు, మంచు ప్రాంతాలవారు, తల్లిపాలు ఎక్కువ రోజులు త్రాగే వారు దీర్ఘకాలిక వ్యాధులకి మందులు వాడేవారు, పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** పెరుగుదల లోపించి, తూని, వెన్నెముక వంపు వంటి వెన్నెముకలోపాలు, ఎముకలు పెళుసుగా, మెత్తగా ఉండి విరగడం, బోలు వారడం వంటి ఎముక సమ్యలు దంతాలు సకాలంలో రాకపోవడం, పుచ్చిపోవడం వంటి దంత సమస్యలు, ఫిట్స్, కండరాల స్పాజిమ్స్, పెల్విక్ డిఫార్మిటిస్ బట్టతల, హైడ్రోసెఫలిస్, ఇంట్రా క్రేనియల్ హైపర్ టెన్షన్, న్యూమోనియా వంటి శ్వాసకోశ ఇబ్బందులు కిడ్నీ స్టోన్స్, గుండె డామేజ్ కావడం, మరణం వంటి అనేక కింపికేషన్స్ ఏర్పడతాయి. ❑







# అందమైన జిలేబీ నగ !

ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉన్న లింక్ చైన్ల నగలు ఇప్పుడు సరికొత్త సొగసులద్దుకొని మార్కెట్‌లోకి వస్తున్నాయి. కుందన్లు, కెంపులు, పచ్చలు వంటి వాగితో ఇప్పటి తరం మెచ్చేట్టుగా మరింత ఆకర్షణీయంగా సిద్ధం చేస్తున్నారు తయారీదారులు. గుండ్రంగా చుట్టినట్టుగా ఉండి మగువల మనసు దోచేస్తున్న ఈ జిలేబి నగ ఒక్కటి పెట్టుకుంటే చాలు ప్రత్యేక సందర్భాలు, శుభకార్యాల్లో నిండుగా కనిపిస్తారు.











# ఆవాలతో నొప్పలు మాయం!



ఆవాలను, ఆవ పిండిని రకరకాల వంటకాల్లో వేసుకుని తినడం అందరికీ తెలిసిందే. అయితే ఇవి శరీర లోపలి ఆరోగ్యానికి ఎంత మంచివో, శరీరం పైభాగంలో తలెత్తే రకరకాల నొప్పులు, అలసిన కండరాలకు మంచి మందులా పని చేస్తాయంటున్నారు భారత సంప్రదాయ వైద్య నిపుణులు. స్నానం చేసే ముందు నీళ్లల్లో రెండు టేబుల్‌స్పూన్ల ఆవ పొడితో పాటు కొద్దిగా ఎప్సమ్ సాల్ట్‌ను నీళ్లలో వేసి ఆ నీళ్లతో స్నానం చేస్తే నొప్పులు పోతాయి. ఆవాల్లో ఉండే సల్ఫర్ శరీరంపై చర్మ ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. నొప్పి, వాపును తగ్గిస్తుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరిగేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల అలసట నుంచి సాంత్వన పొందుతారు. ❑

# ముత్యాల ముగ్గు



15 చుక్కలు
8 వచ్చే వరకు
మధ్య చుక్కలు



కాసర సింధు
జంగారెడ్డి గూడెం, తూ. గో



15 చుక్కలు
3 వరుసలు
3 వచ్చేవరకు సరి




యర్ర పద్మావతి
బుచ్చిరెడ్డి పాళెం , నెల్లూరు

# బనానాతో బర్ఫీ..

**తయారీకి కావల్సినవి :**
అరటిపండ్లు-2 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)
కొబ్బరికోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,
మిల్క్ పౌడర్-1 కప్పు, బెల్లం తురుము (జాంరగీ)-ముప్పావు కప్పు,
ఏలకుల పొడి- అరటీస్పూన్ (అభిరుచిని బట్టి), చిక్కటిపాలు - పావు కప్పు (కాచినవి),
జీడిపప్పు, బాదం ముక్కలు-గార్నిష్‌కి సరిపడా

**తయారీ విధానమిలా :** ఒక పాత్రలో కొబ్బరికోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిస్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టు కోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# ఆసీస్‌పై పట్టుబిగించిన ఉమన్ ఇండియా



## 157 పరుగులు వెనుకబడిన ఆసీస్ ఉమన్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా మహిళలక్రికెట్ జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు పట్టుకొనసాగిస్తోంది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ మహిళలను భారత బౌలర్లు 219 పరుగులకే ఆలౌట్‌చేసారు. తర్వాత బ్యాటింగ్‌చేసిన భారత మహిళలు మంచి ఆటతీరునుప్రదర్శించారు. తొలిరోజు ఓవర్‌నైట్ స్కోరు 98/1తో బ్యాటింగ్ కొనసాగించిన భారత్ రెండోరోజు ఆటముగిసేసరికి ఏడు వికెట్ల నష్టానికి 376 పరుగులుచేసింది. ఆధిక్యాన్ని 157 పరుగులకు పెంచుకుంది. భారత బ్యాటర్లలో నలుగురు అర్ధసెంచరీలు సాధించారు. తొలిరోజు ఆట చివరిలో షెఫాలీ వర్మ 40 పరుగులకే ఔట్ అయింది.

అయితే రెండోరోజు స్నేహ్‌రాణాతొమ్మిది రూపంలో రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత ఓపె నర్ స్మృతి మంధాన 74 పరుగులతో రనౌట్ రూపంలో క్రీజును వదిలింది. దీనితో 147 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో రిచాఘోష్ 52, జెమీమా రోడ్రిగ్స్ 73 పరుగులతో జట్టును ఆదుకున్నారు. 113 పరుగు లకుపైగా భాగస్వామ్యం నమోదుచేసారు. అయితే జట్టుస్కోరు 260 వదనద రిచాఘోష్; 271 వద్ద షెఫాలి వర్మ ఔట్ అయానయరు. తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్, యస్తికా భాటియాలుకూడా ఎక్కువసేపు నిలవ లేదు. 274 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోవడంతో భారత్ స్వల్ప ఆధిక్యతకే పరిమితం అవుతుందనిపించింది. ఈ తరుణంలో దీప్తిశర్మ 70, పూజా వస్త్రాకర్ 33 పరుగులతో నిలిచారు. ఆసీస్ బౌలర్లను ఎదుర్కొంటూ అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసారు. దీనితో రెండోరోజుఆటను భారత్ 376/7తో ముగించింది. ప్రస్తుతం భారత్ 157 పరుగు లాధిక్యంలోఉంది. ఆసీస్‌బౌలర్లలో గార్డ్‌నర్ నాలుగు వికెట్లు తీయగా జెస్ జోనాసెన్ కిమ్‌గెర్‌నత చెరోవికెట్ తీసారు. ఇటీవలే టీమిండియా మహిళల క్రికెట్ జట్టు టెస్టుక్రికెట్‌లో సత్తా చాటుతోంది.

ఆసీస్‌తో టెస్టుకు ముందు ఇంగ్లండ్‌తోజరిగిన ఏకైక టెస్టుతో సత్తాచాటి 347 పరుగులతేడాతో గెలిచింది. ఇపుడు ఆసీస్‌పైనా గెలిస్తేవరుసగా రెండో టెస్టు సిరీస్ గెలిచినట్లవుతుంది. ఇప్పటికే భారత్ 157 పరుగుల ఆధిక్యంలో ఉంది. మరో వంద పరుగులుచేస్తే మరో సారి బ్యాటింగ్‌చేసే అవకాశం లేకుండానే ఇన్నింగ్స్ తేడాతో గెలిచే అవకాశం ఉంది.



## టెస్టుబౌలర్‌కు అంత ధర అవసరమా?

### ప్యాట్‌కమిన్స్ కొనుగోలుపై విమర్శలు

**ముంబయి:** ఐపిఎల్ 2024 మినీ వేలంలో ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ భారీ ధర పలకడంపై ఆజట్టు మాజీక్రికెటర్ జాసన్ గిల్లెస్పీ విస్తుపోయాడు. ఓ టెస్టు బౌలర్‌ను అంతధరపెట్టికొనడం అంతుబట్టడం లేదన్నాడు. దుబాయి వేదికగాజరిగిన మెగా వేలంలో కమిన్స్‌కోసం ఫ్రాంచైజీలు ఎగబడానడయి. దానితో ఆతనిధర అమాంతం పెరిగింది. చివరకు సన్‌రైజర్స్ 20.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. ప్యాట్‌కమిన్స్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలనే ఉద్దేశ్యంతోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఆతనికోసం భారీ ధరను వెచ్చించినట్లు తెలుస్తోంది. వరల్డ్‌క్లాస్ బౌలర్ అయినా మంచి కెప్టెన్‌కూడా కానీ టి20లకు ఆతడు ఏమాత్రం సరిపోడని జాసన్ గిల్లెస్పీ అన్నాడు. సన్‌రైజర్స్ ఆతనికోసం భారీ ధర వెచ్చించి పెద్ద తప్పు చేసిందని అన్నాడు. ఐపిఎల్‌లో కమిన్స్ ఇప్పటివరకూ 42 మ్యాచ్‌లు ఆడి 45 వికెట్లుతీసాడు. ఐపిఎల్ 2020 వేలంలో కెకెఆర్ కమిన్స్‌ను రూ.15.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. అంతర్జాతీయ షెడ్యూలు నేపథ్యంలో కమిన్స్ ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌తో పాటు వన్డేప్రపంచకప్‌కోసం ఈ నిర్ణయం ప్రకటించాడు. ప్రపంచకప్‌లో ఆసీస్‌ను విజేతగా నిలబెట్టడంతో ఆతనికోసంఫ్రాంచైజీలు ఎగబడ్డాయి. ఆసీస్‌కు చెందిన మిచెల్‌స్టార్క్ కూడా 24.75 కోట్లుభారీ ధర పలికాడు. ఆతనికి కెకెఆర్ రికార్డుధర పెట్టికొనుగోలుచేసింది.

## సంజూ కెరీర్ మార్చి వేస్తున్న సెంచరీ

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** నిర్ణయాత్మక మూడో వన్డేలో 78 పరుగుల తేడాతో భారత్ దక్షిణాఫ్రికాను చిత్తుచేసిన సంగతి తెలిసిందే. చివరి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా ఎనిమిది వికెట్లు నష్టానికి 296 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో సంజుశాంసన్ 114 బంతుల్లో 108 పరుగులుచేసి ఆటకు హైలైట్‌గా నిలిచాడు. తక్కువఛాన్స్‌లు, ఎక్కువ అంచనాలతో వస్తున్న సంజు ఈసారి సెంచరీతో చెలరేగాడు. తన కెరీర్‌లో సంజుశాంసన్ తొలిసెంచరీ సాధించాడు. ఈసెంచరీతో సంజూ కెరీర్ మారిపోతుందని దిగ్గజ క్రికెటర్‌సునీల్ గవాస్కర్ అన్నాడు. ఈ సెంచరీ సంజు కెరీర్‌ను మార్చేస్తుంది. ఆతడికి ఎంతోప్రతిభ ఉంది. ఇప్పటివరకూ తన సత్తా నిరూపించుకునే అవకాశం రాలేదు. ఈ ఇన్నింగ్స్‌తో ఆతడికిమరిన్ని అవకాశాలు వస్తాయనే భావిస్తున్నట్లు గవాస్కర్ అన్నాడు.

## వాళ్లిద్దరికీ అంత రేట్ అవసరంలేదు: ఎబి డివిలియర్స్



**ముంబయి:** ఐపిఎల్ వేలంలో ఆఈసీస్ స్టార్ ఆల్ రౌండర్స్ ప్యాట్‌కమిన్స్, మిచెల్‌స్టార్క్ భారీ ధరపలకడంపై దక్షిణాఫ్రికా దిగ్గజం ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఎబి డివిలియర్స్ విస్మయం వ్యక్తం చేసాడు. మంచి ఆటగాళ్లే అయినా అంత ధరపెట్టి కొనాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. దుబాయ్‌లో జరిగిన మినీవేలంలో ఆసీస్ పేస్ ఆల్‌రౌండర్లపై ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. మిచెల్‌స్టార్క్‌ను రూ.24.75 కోట్ల రికార్డుధరకు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కొనుగోలుచేయగా ప్యాట్‌కమిన్స్‌ను రూ.20.50 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలుచేసింది. 17 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ఇంతభారీ ధర పలికిన ఆటగాళ్లు లేరు.

ఈ వేలం తీరుపై స్పందించిన ఏబీడీ ఐపిఎల్2024 వేలంలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోపాటు మరికొన్ని చాలా తెలివిగా ఉన్నాయని, ఎలాంటి ఆవేశాలకు పోకుండా తమకు కావాల్సిన వాళ్లను మాత్రమే కొనుగోలుచేసాయన్నారు. కమిన్స్, స్టార్క్‌మంచి ఆటగాళ్లే అయితే అంత ధర లభించడం ఆశ్చర్యం కలిగించిందని అన్నాడు. వేలంలో ఫాస్ట్ బౌలర్లకు మంచి డిమాండ్ ఉన్నట్లు కనిపించిందన్నాడు. ఈవేలంలో ముంబయి ఇండియన్స్ పనితీరు బాగుందని, నువాన్‌తుషారా, దిల్షన్‌మధుశంక, గెరాల్డ్ కోయిట్జీ వంటిపేసర్లను తక్కువధరకే కొనుగోలుచేసింద.ఇ స్పిన్ విభాగంలో మహ్మద్ నబీ, శ్రేయస్ గోపాల్‌లను సొంతంచేసుకుంది. బుమ్రాకు తోడుగా బౌలర్లపై ముంబయి ఫోకస్‌పెట్టింది. ఏడేళ్లకిందటే కోయిట్జీ బౌలింగ్‌తాను ఆడానని, అప్పుడు ఆతడికి 19 ఏళ్లేననిఅయితే మంచి బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడన్నాడు. అలాంటి బౌలర్‌ను ముంబయి ఐదు కోట్లకే కొనుగోలుచేయగలిగిందని ఎబిడి అన్నాడు.



## సైన్యంలో ఎక్కువ సమయం గడుపుతా..

### కెప్టెన్‌కూల్ ఎంఎస్ ధోనీ

**రాంచి:** ఆటనుంచి గుడ్‌బై చెప్పిన క్రికెటర్లను మీ తర్వాత ప్లానింగ్ ఏంటనిఅడిగితే కామెంట్రీ చేస్తాం అని తక్కున చెపుతారు. అయితే టీమిండియా కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధీని మాత్రం తనకు ఆర్మీలో ఎక్కువ సమయం గడపాలనిఉందని, గత కొన్నేళ్లుగా నేను ఎక్కువ సమయం వెచ్చించలేదు. ఆ లోటును పూరించాల్సిన బాధ్యత నాపైఉంది. భారతక్రికెట్‌కు అందించిన సేవలకుగాను ఎంఎస్‌ధోనీకి 2011లో భారత సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందించారు. 2015లో ట్రైనింగ్ క్యాంప్‌లోఊ పాల్గొన్నాడు. 2019లో జమ్ముకాశ్మీర్‌లో విధులు కూడా నిర్వహించాడు. చిన్నప్పటినుంచి తనకు సైనికుడు కావాలని ఉండేదని పలు సందర్భాల్లో కూడా ధోనీ చెప్పాడు.

## సతీమణికి చాహల్ హ్యాపీ వెడ్డింగ్‌డే విషెస్!



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ యుజ్వేంద్ర చాహల్ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటాడు. తనదైన శైలిలో పోస్టులుచేస్తూ అందరినీ అలరిస్తుంటాడు. అంతేకాదు తోటి ఆటగాళ్లతోను చాహల్ సరదాగా ఉంటాడు. వారిని టీజ్‌చేస్తూ వారితో డ్యాన్స్ చేస్తూ రీల్స్‌చేస్తూ సరదగా ఉంటాడు. తన భార్య ధనశ్రీతో రీల్స్‌చేస్తూ వాటినిసోషల్‌మీడియా వేదికగా పంచుకుంటుం టాడు. మూడేళ్లక్రితం చాహల్ ధనశ్రీని వివాహమాడాడు. డ్యాన్స్ క్లాసుల సందర్భంగా వీరిమధ్య ఉన్న స్నేహం చివరకు పెళ్లివరకూ వెళ్లింది. ఐపిఎల్ 2020 సీజన్‌కు ముందు ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట 22 డిసెంబరు 2020న ఒక్కటయింది. నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయినందున చాహల్ తన సోషల్‌మీడియాలో ధనశ్రీకి శుభాకాంక్షలు తెలిపాడు. మనం కలిసిన మొదటిరోజునుంచి ఈ క్షణం వరకూ ఈ ప్రయాణంలో ప్రతిసెకను నా హృదయానికి దగ్గరగా ఉంది. స్వర్గంలో వివాహాలు నిశ్చయింపబడతాయని అంటారు. కానీ మన బంధాన్ని ఎవరు రాసారో కానీ వారు కచ్చితంగా నా తరపున ఉన్నారని అనుకుంటున్నానని అన్నారు. నువ్వునన్ను ప్రతిరోజు మంచి మనిషిగా మార్చావు. నాజీవితపు ప్రేమ నీకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అంటూ తన ప్రేమనువ్యక్తంచేసాడు. ధనశ్రీకూడా తనభర్తకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయంగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌కు మంచి గిరాకీ ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మార్కెట్ 60శాతం వృద్ధితో రూ.14వేల కోట్లకు చేరుకుంటుందని అప్‌ఫ్లెక్స్ ఇండియా సంస్థ తెలిపింది. అప్‌ఫ్లెక్స్ కూడా ఈ రంగంలోనే సేవలు అందిస్తుంటుంది. ఆపరేటర్లు ఒక్కో డెస్క్‌కు వసూలు చేసే ఛార్జీ పెరగడం, పోర్ట్‌ఫోలియో విస్తరణ మార్కెట్ పరిమాణం పెరిగేందుకు కారణమవుతాయని అప్‌ఫ్లెక్స్ నివేదిక వివరించింది. ఈ నివేదికను వీవర్క్ ఇండియా సిఇఒ కరన్ విర్వాణి వెల్లడించారు. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వార్షిక అద్దె ఆదాయం 2022-23లో రూ.8,903 కోట్లుగా ఉంటే, అది 2023-24లో రూ.14,227 కోట్లకు పెరుగుతుందని ఈ నివేదిక తెలిపింది. అలాగే ఈ విభాగంలో సేవలు అందించే ఆపరేటర్ల సంఖ్య గత ఆర్థిక సంవత్సరం చివరి 10.4 లక్షలుగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి 12.66 లక్షలకు పెరగనున్నట్లు అంచనా వేసింది.



ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 47 లక్షల చదరపు అడుగుల పరిమాణం నుంచి 57 లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తుందని పేర్కొంది. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లో ఒక్కో డెస్క్ నెలవారీ సగటు అద్దె 9,200 నుంచి 10,400కు, అలాగే అక్యుపెన్సీ రేటు 75శాతంనుంచి 90 శాతానికి మెరుగుపడినట్లు వెల్లడించింది. 'దేశ వాణిజ్య రియల్ ఎస్టేట్ గడచిన కొన్ని సంవత్సరాల్లో గుణాత్మకమైన మార్పును చూసింది. ఇందులో ఫ్లెక్స్ స్పేస్ తన వంతు పాత్ర పోషించింది. హైబ్రిడ్ పని విధానాల అమలు నేపథ్యంలో సౌకర్యవంతమైన పని ప్రదేశాలకు డిమాండ్ పెరుగుతోంది' అని విర్వాణీ తెలిపారు. కరోనా ముందు 55 పట్టణాల పరిధిలో 1500కుపైగా ప్రదేశాల్లో 400కుపైగా ఆపరేటర్లు పని చేసేవారు. ఇప్పుడు 90 పట్టణాల పరిధిలోని 2,320 ప్రాంతాల్లో 965కుపైగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. దేశంలో ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ దిశగా వస్తున్న మార్పు ఆశాజనకంగా ఉంది' అని అప్‌ఫ్లెక్స్ ఇండియా సిఇఒ ప్రత్యూష్ పాండే వివరించారు. పెద్ద కార్పొరేట్లు, సంస్థల నుంచి హైబ్రిడ్ పని విధానాలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ఇక మీదట ఈ మార్కెట్ ఇంకా విస్తరిస్తుందని చెప్పారు.


## తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు గుడ్ న్యూస్ అందించాయి. వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల వినియోగదారులు ఇప్పుడు ఒక్కో సిలిండర్‌పై దాదాపు 40 రూపాయల వరకు తగ్గించారు. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు అంటే ఓఎంసిలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.39.50 తగ్గించాయి. వాణిజ్య సిలిండర్ల కొత్తధరలు డిసెంబరు 22 నుంచి అమల్లోకి వస్తాయని చమురు మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయి. అంటే దేశంలో అన్ని ప్రధాన నగరాల్లో శుక్రవారం నుంచి 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర తగ్గింది. ధరలలో మార్పు తర్వాత ముంబైలో తక్కువ ఎల్‌పిజి సిలిండర్ అందుబాటులో ఉంది. చెన్నై వినియోగదారులకు అత్యధిక ధర ఉంది. ఎల్‌పిజి ధరలు ముంబైలో అత్యల్పంగా, చెన్నైలో అత్యధికంగా ఉన్నాయి. ముంబైలో వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధర శుక్రవారం నుంచి రూ.1,710గా ఉండగా, చెన్నైలో ధర రూ.1,929గా ఉంది. అదేవిధంగా ఇప్పుడు ఢిల్లీలో రూ.1,757గా, కోల్‌కతాలో రూ. 1,868.50కి చేరింది. అంతకుముందు వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత 3 నెలల్లో వాటి ధరలు మూడుసార్లు పెరగ్గా, ఆ సమయంలో మొత్తం రూ.320కిపైగా పెరిగాయి. క్రితంసారి ఈ నెల ఒకటో తేదీన 19కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.21చొప్పున పెంచారు. అంతకుముందు వాటి ధరలను నవంబర్‌లో రూ.101, అక్టోబర్‌లో రూ.209 పెంచారు.



## జనరేటివ్ ఏఐపై పోటాపోటీ!

**ముంబై, డిసెంబరు 22:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రపంచవ్యాప్తంగా కంపెనీల ప్రాధాన్యాలు మారిపోయాయి. అత్యంత ప్రాచుర్యం పొందుతున్న జనరేటివ్ ఏఐపై టెక్నాలజీ కంపెనీలు ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీపై భారతీయ సిఇఒల దృక్పథం ఏంటన్నదానిపై తాజాగా ఓ సర్వే వెల్లడైంది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కంపెనీల మధ్య పోటీ బాగా పెరిగింది. అనేక కంపెనీలు ఈ టెక్నాలజీపైనే అత్యధికంగా పెట్టుబడి పెడుతున్నాయి. భారత్‌కు చెందిన 50 మంది సిఇఒలపై నిర్వహించిన ఈవై సిఇఒ అవుట్‌లుక్ పల్స్ 2023 సర్వేలో ఇదే విషయం వెల్లడైంది. ఐదింట నాలుగొంతుల మంది సిఇఒలు ఈ జనరేటివ్ ఏఐపై అత్యధికంగా పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కోసం కొత్త పెట్టుబడులు పెట్టడమో లేదా ఇప్పటికే ఉన్న తమ బడ్జెట్ నుంచి కేటాయింపులు మళ్లించడమో చేస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సిఇఒల్లో 84 శాతం మంది తెలిపారు. జనరేటివ్ ఏఐ వేగవంతమైన పురోగతి, నియంత్రణ వాతావరణం దీనికి సంబంధించిన మూలధన కేటాయింపులను ప్రభావితం చేస్తున్నట్లు 62 శాతం మంది సిఇఒలు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దీని వల్ల ఉద్యోగులపై పడే ప్రభావంపైనా ఆందోళన వ్యక్తం చేశారు.



# ఎల్‌ఐసి షేర్ల ర్యాలీ

## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 22:** దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు పాజిటివ్ వార్త వచ్చింది. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 25శాతం వరకు తీసుకురావడానికి ఎల్‌ఐసికి 10 సంవత్సరాల సమయం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎల్‌ఐసి ఇప్పుడు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 2032 నాటికి 75శాతానికి తగ్గించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఎల్‌ఐసిలో పబ్లిక్ షేర్ హోల్డింగ్ 2.55 శాతం మాత్రమే ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో ఎల్‌ఐసి తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ 25శాతం పబ్లిక్ షేర్ హోల్డింగ్ పెంచుకోవడానికి వన్-టైమ్ షేర్ జారీచేసినట్లు తెలిపింది. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను ఎక్స్ఛేంజ్‌లో లిస్టైన తేదీ నుంచి మే 2023 వరకు 10 సంవత్సరాలు వరకు 25శాతానికి పెంచుకోవాలి. నిబంధనల ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టయిన అన్ని కంపెనీలు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను కనీసం 25శాతం ఉంచాలి. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 25శాతం వరకు తీసుకురావడానికి స్టాక్ ఎక్స్ఛేంజ్ పెద్ద కంపెనీలకు 5 సంవత్సరాల వరకు సమయం ఇస్తుంది. కానీ ప్రభుత్వం ఎల్‌ఐసికి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. 10 సంవత్సరా వరకు సమయం ఇచ్చింది. ఎల్‌ఐసి మే 17, 2022 స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయింది. ఇంతకుముందు



ఎల్‌ఐసి 2027 నాటికి కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 25 శాతానికి తీసుకురావాలి. కానీ ఇప్పుడు ప్రభుత్వం 10 సంవత్సరాల వరకు సమయం ఇచ్చింది. ఎల్‌ఐసి షేర్‌హోల్డింగ్ ప్యాట్రన్‌ను పరిశీలిస్తే, ఎల్‌ఐసిలో ప్రభుత్వం 96.5 శాతం వాటాను కలిగి ఉంది. పబ్లిక్ వాటాదారులు 2.55 శాతం, విదేశీ పెట్టుబడిదారులు 0.1 శాతం, దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు 0.84శాతం కలిగి ఉన్నారు. రానున్నపదేళ్లలో ఎల్‌ఐసి షేర్‌హోల్డిం గ్‌ను 96.5 శాతం నుంచి 75శాతా నికి తగినగంచుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం రాబోయే 10 సంవత్సరాలలో ఆఫర్‌ఫర్ సేల్, ఎఫ్‌పిఒ ద్వారా ఎల్‌ఐసి షేర్లను విక్రయించవచ్చు. డిసెంబరు 21, గురువారం ట్రేడింగ్ సెషన్‌లో, ఎల్‌ఐసి స్టాక్ 0.43శాతం పెరుగుదలతో రూ.764.50 వద్ద ముగిసింది. అయితే ఈ స్టాక్ ఇప్పటికీ దాని ఐపిఒ ధర రూ.949 కంటే దిగువన ట్రేడవుతోంది. శుక్రవారం ఎల్‌ఐసి షేర్లు పెరిగాయి.

## స్థిరాస్థి రంగంలో తగ్గిన ప్రైవేట్ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్థిరాస్తి రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు దాదాపు సగానికి పడిపోయాయని కన్సల్టెన్సీ సంస్థ నైట్‌ఫ్రాంక్ తెలిపింది. ఈ యేడాది డిసెంబర్ రెండో వారం నాటికి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు 44శాతం క్షీణించాయి. అంతర్జాతీయ ఇన్వెస్టర్లు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇప్పటివరకు 3.02 బిలియన్ డాలర్లు అంటే రూ.25వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గతేడాది ఇదే సమయంలో 5.3బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.45వేల కోట్ల విలువైన పెట్టుబడులువచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితి, అమెరికా సహా వివిధ సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్ల విషయంలో అనుసరిస్తున్న ధోరణి పెట్టుబడుల కార్యకలాపాలపై ప్రభావం చూపాయని, అందుకే ప్రధాని స్థిరాస్తిరంగంలో పెట్టుబడులు నెమ్మదించాయని నైట్‌ఫ్రాంక్ వివరించింది. డేటా ప్రకారం సమీక్షించిన కాలంలో సింగపూర్ నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయి. ఈ దేశం నుంచి భారత స్థిరాస్తి రంగంలోకి పెట్టుబడులు 50శాతం పెరిగాయి. ఇక ఎక్కువ భాగం పెట్టుబడులు కార్యాలయాల్లోకి రాగా, ఆ తర్వాత వేర్‌హౌసింగ్ 23శాతం, గృహాలు 19శాతం వచ్చాయి. ఈ యేడాది రిటైల్ రంగంలో ఎటువంటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు రాకపోవడం విశేషం.

## మైక్రోసాఫ్ట్ నిర్ణయంతో 24 కోట్ల కంప్యూటర్లపై ప్రభావం!

**ముంబై, డిసెంబరు 22:** విండోస్ 10కు సపోర్టు నిలిపివేసేందుకు సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ నిర్ణయించడంతో 24 కోట్ల కంప్యూటర్లు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని కెనాలిస్ రీసెర్చ్ అనే సంస్థ తాజాగా పేర్కొంది. దీంతో 48 కోట్ల కిలోల ఈ-వ్యర్థాలు పేరుకుపోవచ్చని హెచ్చరించారు. విండోస్ 10కు సపోర్టు నిలిచిపోయిన కంప్యూటర్లను మరికొన్నేళ్ల పాటు వాడే అవకాశం ఉన్నప్పటికీ సెక్యూరిటీ అప్‌డేట్స్ లేని పక్షంలో వీటికి డిమాండ్ ఉండదని పేర్కొంది. 2025కల్లా విండోస్ 10కు సపోర్టు నిలిపి వేయాలని మైక్రోసాఫ్ట్ లక్ష్యంగా పెట్టుకుంది.



అయితే అక్టోబర్ 2028 వరకూ విండోస్ 10 ఓఎస్‌కు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందించాలని నిర్ణయించింది. వీటి వార్షిక ఫీజు ఎంత ఉండొచ్చనేది మాత్రం నిర్ణయించలేదు. గత అనుభవాల దృష్ట్యా సెక్యూరిటీ అప్‌డేట్స్‌కు వార్షిక ఫీజు చెల్లించడం కంటే కొత్తవాటి కొనుగోలువైపు ప్రజలు మొగ్గుచూపే అవకాశం ఉందని కెనాలిస్ అంచనా వేస్తోంది. దీంతో పాత పిసిలు అనేకం ఈ-వ్యర్థాలుగా ల్యాండ్ ఫిల్స్‌లో పోగుబడొచ్చని హెచ్చరించింది. అయితే కెనాలిస్ నివేదికపై మైక్రోసాఫ్ట్ ఇంకా స్పందించాల్సి ఉంది. కాగా ఏఐ సాంకేతికతను కొత్తతరం ఓఎస్‌లో ప్రవేశపెట్టేందుకు మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. దీంతో పిసి అమ్మకాలు మరోసారి ఊపందుకుంటాయని భావిస్తోంది.

## మరోసారి ఉద్యోగులను తొలగించిన ఇంటెల్

**వాషింగ్టన్, డిసెంబరు 22:** కొత్త యేడాది సమీపిస్తున్న తరుణంలో సాధారణంగా పలు కంపెనీలు ఉద్యోగులకు బహుమతులు, ప్రమోషన్లు ఇస్తుంటాయి. కానీ ఈ అమెరికన్ దిగ్గజ సంస్థ మాత్రం బ్యాడ్‌న్యూస్‌తో 2023ని ముగించాలని భావించింది. ప్రముఖ సెమీకండక్టర్ తయారీదారు ఇంటెల్ తన ఉద్యోగులకు ఐదోసారి షాక్ ఇచ్చింది. అమెరికాలోని ఫోల్సమ్‌లో ఉన్న పరిశోధన మరియు అభివృద్ధి సదుపాయం నుంచి 235 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ యేడాదికి సంబంధించి ఇంటెల్ ఐదవ రౌండ్ ఉద్యోగ కోతలు డిసెంబరు 31న ప్రారంభమవుతాయని తెలుస్తోంది. ఇవి రెండు వారాల పాటు కొనసాగుతాయని కంపెనీ పేర్కొంది. 'సంస్థవ్యాప్తంగా ఉన్న బిజినెస్ మరియు ఫంక్షన్ బేస్డ్ సిబ్బందిలో కొందరిని తొలగించాలని నిర్ణయించాం. తద్వారా ఖర్చులను తగ్గించుకుంటూ వృద్ధిని వేగవంతం చేయాలని భావిస్తున్నాం' అని ఇంటెల్ ఓ ప్రకటనలో తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.